
ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక



4 అణాలు
7-7-'54

HRA PATRIKA ILLUSTRATED WEEKL



పంచతంత్రం:
లబ్ధనాశము
చిత్రరచన, నిర్వహణ: విశ్వాత్ముల నరసింహమూర్తి
వెనుకటికో పెద్ద బావిలోన గంగదత్తుడనే కప్పల రాజొకడుండెను. రాజుగారి యింటిలోన కలహాలకు కొరతలేదు!
ఒకనాడా కొట్లాటలు - మితిమించగ రాజుగారు - తలదాచుకొనేటందుకు - తెరగెరుగక తిరిగి తిరిగి - బావినుండి పైకిపోవు - బొక్కెనలో కెక్కి నక్కి - ఒద్దుగొచ్చి పడ్డాడు.
ఒడ్డున బడినట్టి రాజు తననను తిప్పలెట్టినట్టి బంధువు లందరినీ చంపేందుకు మార్గంబేదని యోచిస్తూ కూర్చుండెను.
అట్లా లోచిస్తుండగ ప్రియదర్శనుడను సర్పము పుట్టలోంచి పైకొస్తూ వాని కంటికగుపించెను.
"దిగిరమ్ము! దిగిరమ్ము! దివ్య సుందర నాగ!"
"ఎవ్వరెవ్వరది?"
"నేను గంగదత్తుడనే కప్ప జాతి రాజునయ్యా! నీ స్నేహం కోరివస్తి."
"మీజాతికి మా జాతిక - బద్ధ వైరముంది గదా? - మన యిద్దరి స్నేహమెట్లు - కొనసాగును పిచ్చివాడ?"
"అది కాదో ప్రియమిత్రమ! గృహకలహము లోర్వలేక ఇంటిలోన నిలువలేక నీ స్నేహం చేద్దామని గంపెడాసతో వస్తిని!"
"నా స్నేహం నీకెట్టులు లాభకారియగు నయ్యా!"
అదే అదే చెబుతున్నా! ఓపికగా వినండి మరి; నా చుట్టాలున్నారే, లుచ్ఛా కొడ్కనుకోండి! వారిని తమరెట్టులునా భోంచేయగ కోరుచుంటి."
"ఇదేమిటయ్యా! ఈ కూపంలో - కెలా పోగలనయ్యా నేను? - బావిలోని నీ బంధువులందరి - చంపుటమన్నది ఎటులగు?"
"రావయ్యా ప్రియదర్శన! చక్కనైన మార్గం నే నొక్కటి చూపిస్తాను!"
ఆ బొక్కెనలోన కెక్కి నెమ్మదిగా కూర్చొనుము. లోపల వరలందు పెద్ద కలుగున్నది చూశావా? అందులో కాపురముండి దరికి వచ్చు నా బంధులందరినీ చప్పరించు!
ఆ పద్ధతినే సర్పము - చేరెను పదిలంగ బావి. - కప్పకూడ ఒక మూలను - నీటిలో తేలుచు నించోని - దరికివచ్చు తన బంధువు - లందర చూపించింది - కప్పచూపు ప్రతి ప్రాణిని - పాము మ్రింగివేసింది.
కొద్ది క్షణాలలో అందరు బంధువులయి పోయారూ ఏమి చేయుటకు తోపక మిత్రులలో ఒకొక్కరిని పాముకు చూపించింది. అందరినీ మెదలకుండ పాము చప్పరించిందో!
"ఏమోయ్, కప్పరాజ! - ఇంకెవరిని చంపవలెను!
"అంతే! చంపాల్సిన వా - రెవరూ లేరిక ఇప్పుటు. - నీవొనరించిన మేలును - మరువజాల జన్మాంతం! - కాన మీరు మీ త్రోవను - మళ్లివెళ్లి పోవచ్చును."

సంవత్సర చందా
రు. 12-0-0
విడిప్రతిక 4 అ.

సంపుటము 47
సంచిక 43
7-7-54

సచిత్రవారపత్రిక

Founder : K. NAGESWARA RAO

జయ ఆషాఢ శుద్ధ సప్తమి బుధవారం



ఆంధ్రహైకోర్టు ప్రథమ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావుగారు.

న్యూస్ రీల్

బుధవారం, జూన్ 23:

—చీనా ప్రధాని చౌ ఎన్ లై, ఫ్రెంచి ప్రధాని మెండెస్ ఫ్రాన్స్ బెర్న్ నగరంలో కలుసుకొంటున్నప్పుడు ఇండో-చీనా సమస్యను గురించి చర్చించారు. ఈ చర్చల ఫలితంగా ఆసియా సమాజం శాంతి సాధించవచ్చునని, నమ్ముతున్నట్లు ఫ్రెంచి ప్రధాని ప్రకటించారు.

—ఆగ్నేయాసియా రక్షణ కార్యక్రమానికి కొలంబో సమావేశ రాజ్యాల (ఇండియా, పాకిస్తాన్, బర్మా, సింహళం, ఇండోనీషియా) ఆమోదం అవసరమని, ఇండో-చీనా యుద్ధంలో పాశ్చాత్య రాజ్యాలు జోక్యం చేసుకోరాదని, ఆసియాలో శాంతిసాధన కోసం లోకార్నో ప్యాక్టువంటి ఒకటి సాధించడం మంచిదని బ్రిటిష్ పార్లమెంటులో విదేశాంగమంత్రి ఈడెన్ తన విధానాన్ని వివరించారు.

—చీనా ప్రధాని ఢిల్లీ సందర్శనం గురించి, ఆసియా సమాజం గురించి భారత ప్రధాని నెహ్రూ, బర్మా, ఇండోనీషియా, సింహళ ప్రధానులకు తెలియజేశారని ఢిల్లీ వార్త.

—జపాన్ దేశాన్ని కమ్యూనిస్టుల పాలబడకుండా రక్షించడమే అమెరికా ప్రధాన లక్ష్యమని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ప్రకటించారు.

—గ్వాటిమాలా విప్లవవాదులకు నికరాగువా, హొండూరాస్ ప్రభుత్వాలు సద్దు [illegible] వారించవలసిందని గ్వాటిమాలా ప్రభుత్వం భద్రతామండలికి విజ్ఞప్తి చేసింది.

—గ్వాటిమాలాకు ఆయుధ సామగ్రి పోకుండా నివారించడానికిగాను ఫ్రెంచి ఓడలను తనిఖీ చేయనివ్వాలని అమెరికా చేసిన సూచనను ఫ్రెంచిప్రభుత్వం నిరాకరించింది.

—[illegible] జిల్లా [illegible] ఉన్న [illegible] మంత్రి కళా వెంకటరావు గారు విజయవాడలో ప్రకటించారు.

గురువారం, జూన్ 24:

—ఇండో-చీనాలో యుద్ధవిరమణ సాధించడానికిగాను చీనాప్రధానితో ఒప్పందంకు వచ్చినట్లు ఫ్రెంచి ప్రధాని ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో ప్రకటించారు. ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ మెండెస్ ఫ్రాన్స్ మంత్రివర్గాన్ని ఆమోదించింది.

—లావోస్, వియత్నాం, ఫ్రెంచి సైనికాధికారులు జెనీవాలో మొట్టమొదటిసారిగా సంప్రదింపులు జరిపారు.

—ఎవరివో తెలియని కొన్ని విమానాలు హొండూరాస్ నగరాలపై బాంబులు వేసినట్లు స్థానిక అధికారులు ప్రకటించారు.

—అగ్రరాజ్యాలు ఆయుధాల తగ్గింపు కోసం జరిపిన లండన్ సమావేశం ఎలా విఫలమైందో లండన్‌లో వివరాలు ప్రకటించబడినాయి.

—యూరప్ రక్షణ వ్యవస్థ ఒప్పందం వెంటనే ఆమోదించబడని పక్షంలో పశ్చిమ జర్మనీకి స్వతంత్ర ప్రతిపత్తినిచ్చే విషయం వెంటనే చర్చించవలసి వస్తుందని అమెరికన్ విదేశాంగ మంత్రి డల్లెస్ అన్నారు.

—ఒక వరుస ఓడలోనుంచి రహస్యంగా ఫ్రెంచి అధికారులు ఆయుధ సామగ్రి దిగుమతి చేసినట్లు పాండిచ్చేరి వార్త.

—భారతీయులపట్ల సింహళ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపట్ల ఆందోళన తెల్పుతూ భారతప్రభుత్వం సింహళ ప్రభుత్వానికి ఒక లేఖ పంపింది.

నాగార్జునకొండప్రాంతంలో [illegible] నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి పూర్వం ప్రదేశ రక్షణకోసం భారత ప్రభుత్వం 6 లక్షలు మంజూరు చేసిందని పురావస్తు శాఖ జాయింట్ డైరెక్టర్ విజయవాడలో ప్రకటించారు.

—ప్రభుత్వం అధీనంలో ఉన్న బంజరు భూములను స్వయంగా కృషి చేయగల పేదవారికి (దేశీయ పారిశ్రామికులు, [illegible] వారు, వెనుకబడిన జాతులవారు) మాత్రమే పంచాలని ఆంధ్రప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

శుక్రవారం, జూన్ 25:

—చీనాప్రధాని చౌ ఎన్-లై భారత ప్రధానితో చర్చలనిమిత్తం ఢిల్లీ వచ్చారు. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ గార్లతో చీనాప్రధాని సంప్రదింపులు జరిపారు. ఇండియా చీనాదేశాలమధ్య స్నేహభావం పెంపొంది ఆసియాలోనూ ప్రపంచంలోనూ శాంతి నెలకొనగలదని ఆశిస్తున్నట్లు చౌ ప్రకటించారు.

—అంతర్జాతీయ సమస్యల గురించి వాషింగ్టన్‌లో బ్రిటిష్ ప్రధాని చర్చిల్, అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ చర్చలు ప్రారంభించారు.

—చీనాప్రధానికి రాష్ట్రపతి విందు ఇచ్చినప్పుడు పంపబడిన ఆహ్వానాలను అమెరికా, జపాన్ రాయబారులు నిరాకరించారు.

—చీనా, భారతదేశాలమధ్య వాణిజ్యాభివృద్ధికోసం ఢిల్లీలో చర్చలు ప్రారంభమైనాయి.

—ఇండో-చీనా యుద్ధవిరమణానికై తక్షణ ఏర్పాటును గురించి ఉద్యోగుల [illegible] నియమించాలని ఫ్రాన్స్ చేసిన సూచనను రష్యా, చీనాలు ఆమోదించాయి.


—యూరప్ రక్షణవ్యవస్థను గురించి

విషయానుక్రమణిక

ముఖచిత్రం:

"వెలుగు జిలుగుల
జిలుగు వెలుగుల
వాంగన్ముల
వెలుగు చిందులు."

—ఫోటో: డి. వి. యస్. సోమయాజులు, కాకినాడ.



జూలై 5-వ తేదిని ఈభవనంలో ఆంధ్రహైకోర్టు ప్రారంభోత్సవం జరుగుతుంది.

☆

కొత్తగా నిర్మిస్తున్న హైకోర్టు భవనం



★ న్యూస్ రీల్ ★

మిగిలిన రాజ్యాలతో చర్చించడానికి బల్జియం పంపిన ఆహ్వానాన్ని ఫ్రాన్సు తిరస్కరించింది.

—భద్రతామండలి గ్వాటిమాలా విజ్ఞప్తిని నిరాకరించి సమస్యను అమెరికన్ రాజ్యకూటమి పరిశీలనకు ఒప్పగించింది.

—ప్రకాశం, విశ్వనాథం, తిమ్మారెడ్డి గార్లు దేశక్షేమం దృష్ట్యా కాంగ్రెస్‌లో చేరాలని విజయవాడ ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సర్వసభ్యసమావేశంలో అధ్యక్షులు గోపాలరెడ్డిగారు విజ్ఞప్తిచేశారు.

—ఆంధ్రకాంగ్రెస్ ఆదేశిస్తే ఒక్క క్షణం మంత్రివర్గంలో ఉండబోరనీ, నూరింట 90 మంది శాసనసభలో కాంగ్రెస్ వారున్నప్పుడు చేయలేని పనులను నూరింట 80 మంది మాత్రమే ఉన్న ప్రస్తుత స్థితిలో చేయలేకపోయినారని కాంగ్రెస్ మంత్రులను నిందించడం భావ్యంకాదనీ సంజీవరెడ్డిగారు ఆంధ్రకాంగ్రెస్ సమావేశంలో అన్నారు.

—ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రదేశంలో అభివృద్ధి కార్యక్రమాలకు రు 50 కోట్లు ప్రత్యేకించబడవచ్చుననీ, తుంగభద్ర హైలెవల్ కాలువ ఆ ప్రణాళికలో ఉంటుందనీ భారత ఆర్థికమంత్రి దేశముఖ్ గారు విజయవాడలో కాంగ్రెస్ వాదుల సన్మానసభలో చెప్పారు.

—నందికొండ ప్రాజెక్టు నిర్మాణం మూడు ఘట్టాలలో జరుగుతుందనీ, మొదటి ఘట్టం మొదటి పంచవర్ష ప్రణాళికలో చేర్చబడిందనీ కేంద్ర ఆర్థికమంత్రి దేశముఖ్ గారు గుంటూరులో చెప్పారు.

శనివారం, జూన్ 26 :

—యూరప్ రక్షణ విషయమై త్వరలోనే ఫ్రాన్సు ఒక నిర్ణయానికి రాగలదని ఫ్రెంచి అధ్యక్షుడు రనీ కోటీ అమెరికన్ అధ్యక్షుడు ఐసెన్ హోవర్‌కి హామీ యిచ్చారు.

—యూరప్ రక్షణ గురించి పశ్చిమ జర్మనీ ప్రభుత్వంతో చర్చించడానికి ప్రత్యేక రాయబారిని పంపుతున్నట్లు ఫ్రెంచి ప్రధాని ప్రకటించారు.

—గ్వాటిమాలానగరంపైన విప్లవకారుల విమానాలు బాంబులు వేశాయి.

—పర్షియా పెట్రోలియమ్ పరిశ్రమ భవిష్యత్తును గురించి పాశ్చాత్య రాయబార వర్గంతో పర్షియన్ అధికారుల ఒప్పందం కుదిరిందని టెహరన్ అధికారులు ప్రకటించారు.

—సింధు నదీ జలాల వినియోగం గురించి ఇండియా, పాకిస్తాన్ల మధ్య ప్రపంచ బాంక్ నడిపిన రాయబారాలు విఫలమైనట్లు ఢిల్లీలో ప్రకటించ బడింది.

—హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్ర నిర్మించబడాలని పూర్వ తీర్మానాన్ని పునరుద్ఘాటిస్తూ ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ తీర్మానం చేసింది. నందికొండ, వంశధార, తుంగభద్ర హైలెవల్ కాలువ మొదటి పంచవర్ష ప్రణాళికలో చేరాలని ఒక తీర్మానం చెయ్యబడింది.

ఆదివారం, జూన్ 27 :

—ఢిల్లీలో నెహ్రూ - చౌ సమాలోచనలు ముగిశాయి. ఈ సమాలోచనలు ప్రపంచ శాంతిస్థాపనకు తప్పక తోడ్పడగలవని పత్రికా సమావేశంలో అన్నారు. రంగూన్‌లో బర్మా ప్రధానితో కూడా సంప్రదింపులు జరపడానికి నెహ్రూ ఏర్పాటు చేసినట్లు ఢిల్లీ వార్త. తమ ఆసియా సమస్యల గురించి సంప్రదింపుల ఏర్పాటు విషయమై భారత, చీనా ప్రధానులు అంగీకారానికి వచ్చారనికూడా వార్త.

—ఆసియాలో దురాక్రమణ ఒప్పందం చేసుకోవాలని బ్రిటన్ చేస్తున్న వాదనను తిరస్కరించవలసిందిగా 30 మంది అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు అధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు.

—అణుశక్తి వినియోగం గురించి బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాధికారులు వాషింగ్టన్‌లో రహస్య సంప్రదింపు లారంభించారు.

—గ్వాటిమాలాలో కమ్యూనిస్టుల ప్రమాదం గురించి చర్చించడానికి అమెరికన్ రాజ్యాల కౌన్సిల్‌ను జూలై 7వ తేదీని సమావేశపరచాలని అమెరికన్ ప్రభుత్వం నిర్ణయించింది.

—టర్కీ-పాకిస్తాన్ పాక్టులో చేరబోరని లెబనాన్ ప్రభుత్వం ఈజిప్టుకు తెలియపరిచినట్లు కైరో వార్త.

—సింహళంలోని భారతీయుల గురించి జరిగిన ఢిల్లీపాక్టు అమలు జరిగేలా చూసే బాధ్యత భారతప్రభుత్వంపై ఉన్నదని కొలంబోలోని భారత హైకమిషనర్ అన్నారు.

సోమవారం, జూన్ 28 :

—భారతప్రధానితో తన సమాలోచనలు సఫలమైనవనీ, వీనివల్ల ఉభయ దేశాల మధ్య స్నేహభావమూ ప్రపంచశాంతి బలపడగలవనీ చీనాప్రధాని చౌ భారత ప్రజానీకానికి సందేశంలో చెప్పారు.

—టిబెట్ గురించి భారత చీనాలు చేసుకున్న ఒడంబడికలోని అయిదంశాల ప్రాతిపదికపైనే ఇండో చీనాలో శాంతి నెలకొల్పి, ఇండో చీనా దేశాల్లో ప్రజాస్వామిక ప్రభుత్వస్థాపనకు దోహదమివ్వాలని భారత-చీనా ప్రధానులు సంయుక్త ప్రకటన చేశారు.

—ఆగ్నేయాసియాలో రక్షణవ్యవస్థ స్థాపించడానికి కృషి చేయగలరని వాషి

(౫౫-వ పేజీ చూడండి)

ఆసియా నవయుగం

భారత చీనా దేశాలు పాశ్చాత్య సామ్రాజ్యాల అధికార ప్రాభవంలోనుండి విడివడినప్పుడే ఆసియా నవ యుగం ప్రారంభమైంది. అయితే ఈ నూతన యుగ పరిణామం ప్రపంచ రాజకీయాలలో ఇంటవే గణనకురా లేదు.

ఈనాటికి ఆపరిస్థితి మారింది. పాశ్చాత్య రాజ్యాలు ఇంకెంత శేరించినా, ఆసియా రాజ్యాల ప్రాబల్యాన్ని పరిగణించక తప్పని రోజు వచ్చింది. ఈ నూతన యుగానికి నాంది పలికినది చరిత్రాత్మకమైన భారత చీనా ప్రధానుల ఢిల్లీ సమావేశం.

ప్రపంచ యుద్ధాలకు, సామ్రాజ్య విస్తరణకు, దేశాల ఆర్థిక వ్యవస్థల విచ్ఛిన్నానికి హేతుభూతమైన పాశ్చాత్య రాజనీతి విధానం క్రమక్రమంగా వీగిపోతున్నది. వలస, ఆర్థిక, వ్యాపార విషయాలే ప్రధాన రాజకీయ సంవిధాన లక్ష్యాలుగా దాదాపు నూరేళ్లుగా ప్రపంచాన్ని ఏలిన పాశ్చాత్య సంస్కృతి క్రమక్రమంగా బలహీనాలు కోలుపోతున్నది. బలవంతుల మధ్య భేదోపాయాలు పన్నిన బ్రిటిష్ రాజ్యతంత్రమూ, లీగ్ ఆఫ్ నేషన్సూ ఈ రెండూ పాశ్చాత్య రాజకీయ సంవిధాన పరిణామాలకు ముఖ్య నిదర్శనాలు. వీని పరిణామమే, ఈ ఆర్థిక కల్లోలం ఫలితంగా పూర్తి ప్రయోజనం పొందిన అమెరికా సంయుక్త రాష్ట్రాల చరిత్రలో ప్రతిఫలిస్తున్నది.

పాశ్చాత్య రాజనీతికి పునాది స్వేచ్ఛా వ్యాపారపరమైన ఆర్థికవ్యవస్థ. సమాజనీతికీ మానవధర్మానికీ మతం ఎంత బలవత్తరమైన సాధనగా మారడానికి ప్రయత్నించినప్పటికీ, చివరికి ఆర్థికలాభమే పరమలక్ష్యంగా పాశ్చాత్య సమాజ జీవనం రూపొందింది. ఇటువంటి వ్యవస్థలో ద్రవ్యలాభం ముందు సమాజనీతి, మానవ మూలధర్మం నిలువలేక పోయినాయి.

ఇదే దుర్నీతి ప్రపంచ రాజకీయాలలో ప్రచండరూపం ధరించి ఘోరపరిణామాలకు ప్రపంచ సంక్షోభానికి హేతువయింది. ఈ పాశ్చాత్యసంస్కృతే ఆసియా అంతటా వ్యాపించింది. ప్రాచ్య సంస్కృతి క్షీణదశలో పాశ్చాత్యసామ్రాజ్యాధికారం విస్తరించింది. పాశ్చాత్యదేశాలకూ ప్రాచ్యదేశాలకూ మధ్య యజమాని భృత్య బాంధవ్యం నెలకొల్పబడింది. అయితే పాశ్చాత్య ఆర్థిక సంవిధానంలో గల ఈ ప్రధాన దోషమే దానిపాలిటి శత్రువయింది. ఎప్పటికప్పుడు ప్రపంచసంక్షోభం ప్రజ్వరిల్లడంతో పాశ్చాత్యరాజనీతి నిర్వీర్యమై నూతన యుగపరిణామానికి దారియిస్తూ వచ్చింది. పాశ్చాత్య సామ్రాజ్యతత్వానికి

(54-వ పేజీ చూడండి)



రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌తో చీనా ప్రధాని చౌ.

కాలక్షేపం

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం
లోకాస్సమస్తా స్సుఖినో భవంతు.

తా॥ ప్రజలందరకూ మేలు కలుగుగాక! భూపతులు భూమిని న్యాయంగా పరిపాలింతురుగాక! గోవులకు బ్రాహ్మణులకు నిత్యము శుభము కలుగుగాక! సమస్త లోకములు సుఖించుగాక!

సినిమా ప్రదర్శనం అంతా అయిపోయిన తర్వాత తెరమీద "The End" (సమాప్తము) అని పెద్దక్షరాలతో చూపించి సభాసదులనందరినీ యింటికి పంపివేయడం కలదు. అదికూడా లేకుండానే కథ ముగిసినదని కథంతా తెలిసినవాళ్ళు కథాంతం గ్రహించి, గడియారం పరికించి, కర్ర చేతపట్టుకొని, లేదా ప్రియురాలి చేయి పట్టుకొని, ఏడుపులు వేసి, ఆ సప్తపదిలో సర్వం సమాప్తమైనదన్నట్లుగా స్వగృహ ప్రవేశానికి ప్రయాణమవుతారు. పూర్వము అనగా టాకీ ఫిల్ములు (శబ్దములగల చిత్రాలు) రాకపూర్వము సైలెంటు ఫిల్ములు (నిశ్శబ్దములగు చిత్రాలు) ఉండేవి. ఫిల్ము చూపించడం పూర్తికాగానే "Good Night" (గుడ్ నైట్ —శుభరాత్రి స్వస్తి మీకు) అనే అర్థం గల ఇంగ్లీషుమాట తెరమీద కన్పించేది. అంతటితో ఆట పూర్తియైనదని హాలులోనుంచి అవతలకు నిష్క్రమించేవారు. కాని, యీ ఫిల్ముకు పగటివేళ ఉదయంగాని, మధ్యాహ్నంగాని చూపించినట్లయితే "శుభరాత్రికి స్వస్తి" అనేమాటలు అయుక్తంగా ఉంటాయి. పగటివేళ అనటానికి [illegible]గా ఉంటాయి. కాని, ప్రజల విజ్ఞాన వికాసము కొరకూ, వినోదానందము కొరకూ, ఆత్మప్రబోధం కొరకూ, మనలో ఉన్న కళ కళనేకాగి వివిధవిషయ నవరస కథాయమై మనకు రక్తశుద్ధిచేసి రసశక్తి కలిగింపజేయుటకొరకూ ఫిల్ములు ప్రదర్శింపబడుతూ ఉన్నాయి. అవునంటారా? కాదంటారా? ఆమాట ఫిల్ములకే వట్టి వటన కానియెడల, అటువంటి సర్వజన ప్రయోజనకరములైన ఫిల్ములను చూపింపడం, భజన కాలక్షేపంకాని పురాణ కాలక్షేపంకాని హరికథా కాలక్షేపంకాని నిక్షేపసంక్షేప కాలక్షేపం అని అంగీకరించాలి గాని ఆక్షేపించడానికి అధిక్షేపించడానికి, అవకాశం లవలేశం లేదని వాదిస్తాం. కనుక, అటువంటి సత్కాలక్షేపంవల్ల ప్రజలకందరికీ మేలు కలుగుగాక! అటువంటి ఫిల్ములవల్ల ప్రభువులు న్యాయాన్యాయములు గ్రహించి ప్రజలను పరిపాలింతురుగాక! గోవులకూ బ్రాహ్మణులకూ శుభము కలుగుగాక! సమస్త లోకములకు శుభముకలుగుగాక! అనే ఈ శ్లోకంతో కాలక్షేపం ముగిస్తే మంచిది కాదా అని ఎంచి చూచినవాళ్ళు కనుపించలేదు. శ్లోకం సంస్కృతభాషలో ఉన్నదనే ఆక్షేపణ అనవసరం. ఎందుచేతనంటారా? హిందీలో ఫిల్ములు చూపిస్తే చూచి ఆనందిస్తున్నారు. ఇంగ్లీషులో ఫిల్ములు చూపిస్తే చూచి, విని ఆనందిస్తున్నారు. సినిమా హాలులో భాష ఏదైనా సరేస

జానమద్ది హనుమచ్ఛాస్త్రి

అంటారు. హృద్యమైన పద్యం, పాఠంగల శ్లోకం ఉంటే — ప్రేక్షకలోకం ఆనందిస్తుంది. భక్తపోతన్న ఫిల్ము ప్రారంభించడం దక్కని శ్లోక పఠనంతో శ్లాఘింపదగిన రీతిలో అమోఘంగా ఉంది. కథారంభం కల్యాణంగా ఉంది. కనుక, చెప్పవచ్చిన విషయం ఏమిటంటే సంస్కృతభాషలో ఉన్నదనే కారణంచేత "స్వస్తి ప్రజాభ్యః" అనే శ్లోకానికి మనము స్వస్తి చెప్పవలసిన ఆగత్యం లేదు.

ఇదిగాక యింకో విషయం కొందరికి చేదువిషంగా ఉండి రుచించక పోవచ్చు. గోవులకూ బ్రాహ్మణులకూ నిత్యము శుభముకలుగుగాక! అనే వాక్యంలో గోవులకు ప్రత్యేకంగా శుభంకలుగవలెనంటే, గేదెలకూ మేకలకూ గొర్రెలకూ గుర్రాలకూ పక్షులకూ శుభం కలుగవద్దా లేదా? అని ప్రశ్నించేవారు లేకపోయినా, బ్రాహ్మణులకు మాత్రము ప్రత్యేకంగా నిత్యము శుభము కలుగవలెనని కోరుకొనడం కులపక్షపాతమునకున్నూ కుల విభేదాలకున్నూ వైషమ్యాలకున్నూ కారణభూతం కాగలదనే ధోరణిలో యీ శ్లోకాన్ని శ్లాఘించనివాళ్లు కొందరున్నారు. కాని, "బ్రాహ్మణ" శబ్దమునకు అర్థం "బ్రహ్మజ్ఞాని" అని చెప్పవలసిందేగాని, బ్రాహ్మణ సమాజంలోనివాళ్లనిగాని, విశ్వబ్రాహ్మలనిగాని, లింగబ్రాహ్మలనిగాని, "అహం బ్రహ్మ" యని చాటించుకొని తిరిగే అహంకారులనిగాని అన్వయించడం కేవలం మాట పట్టింపుగా ఉంటుంది. చేదు బీరకాయలో చేదు ఉన్నదనిన్నీ, బంగారు పిచ్చుకలో బంగారం ఉన్నదనిన్నీ, వాదించినట్లవుతుంది. పెదకోమటి వేమారెడ్డి అనే రెడ్డి ప్రభువు క్రీ॥ శ॥ 1402 మొదలు 1420 వరకు కొండవీటి రాజ్యమునకు అధిపతియై పరిపాలించాడు. అతని పేరు పెదకోమటి వేమారెడ్డి అన్నంత మాత్రము చేత అతడు కోమటి కాడు. బహుశః యీ రెడ్డిరాజుల పూర్వులు మతాభిమానులై ఉండి జైనులకు పూజ్యులైన గోమటేశ్వరుని ఆరాధిస్తూ ఉండవచ్చు. గోమటేశ్వరభక్తులు ఆ కాలములో "గోమఠులు" అనియూ, "గోమటులు" అనియూ పిలువబడుతూ ఉండేవారు. ఆ కారణంచేత యీనాటి కోమటులనందరినీ జైనమతస్థులని మనము చెప్పితే లోకం ఒప్పుకోదు. అదేవిధంగా ఈనాడు "బ్రాహ్మణులు" అనబడేవారందరూ "బ్రహ్మజ్ఞానులే" అని నిరూపించడం "తిరకు బ్రహ్మజ్ఞుడైన?" "బ్రహ్మ"ను తెలిసికొనవలెనని ప్రయత్నించి, బ్రహ్మమాత్ర భావ్యములన్నీ తిరచి తీరింప గోరవచ్చు. కాబట్టి బ్రహ్మజ్ఞానము పొందగోరేటటువంటి ప్రతివారున్నూ, "బ్రహ్మజ్ఞానము పొందినటువంటి మహాత్ములకు నిత్యము శుభముకలుగుగాక!" అని చెప్పడం అవసరం. "ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః" అనేమాట లోకానికి ఎంత అవసరమో అంత అవసరం. "ఎందరో మహానుభావులు అందరికీ వందనము" అనే మాట అనరాని వినరాని మాటకాదు. కృత్యాది పద్యాన్ని శ్రీకారంతో ప్రారంభించినట్లుగా శ్రీరాగంలో ఉపక్రమించిన త్యాగరాజ కృతి ఎవరికీ త్యాజ్యంకాదు. ఫిల్ము తీసేవారు ఫిల్ము అంతా అయినతర్వాత కంచితెర మీద కనీసం "ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః" అనే వాక్యం పెద్ద అక్షరాలతో ప్రదర్శించడం ప్రశస్తమేగాని, అప్రశస్తం కాదు. అది సత్సంప్రదాయం. భారతదేశం

అనేక శతాబ్దాలనుంచీ గడించిన జ్ఞానా దాయం అది.

"శాంతి" అనేది ఏవిధంగా లోకానికి లభిస్తుందో గ్రహింపగల్గినది భారతదేశమే గాని, మరో దేశం కాదు. "శాంతి" అంటే ఏమిటో సాంతంగా సాకల్యంగా కూలంకషంగా, అన్వయించి, అనుష్ఠించి, కల్ల కపటం లేకుండా ఎల్లదేశాలకు వెల్లడించ గల్గినది భారతదేశమే. "శమము" వల్ల లభించేది శాంతి. "దమము" వల్ల లభించేది దాంతి. బుద్ధిని నిగ్రహించడమే శమము. దేహమును నిగ్రహించడమే దమము. ఈ రెంటినీ నిగ్రహించిన మహాయోగులకూ, త్యాగులకూ, విరాగులకూ జన్మభూమి అయిన భారతభూమియందు మహాభారతయుద్ధం జరుగలేదా? అవును జరిగింది. కాని, సమరమంతా అయిన తర్వాత చివరకు మిగిలిందేమిటి? భగవద్గీత మిగిలింది. యోగీశ్వరులకే "కృష్ణార్పణం" అన్నాడు యీ దేశాన్ని శ్రీ కృష్ణుడు—ఈ దేశంలో రాజులను తరాసులలో పెట్టి తూచగల్గినవాళ్లు యతిరాజులే అని శాసించాడు. ఎక్కడ యోగీశ్వరులు ఉంటారో అక్కడ నేనూ ఉంటాను అని అభయహస్తమిచ్చాడు.

ప్రభువులకు పైన ప్రభువులు ప్రజలు అనేవాదం ఒకటి ప్రజాస్వామ్యవాదంగా మహాప్రసాదంగా మనకిప్పుడు లభించింది. కాని, యీవాదంలో, యీ నినాదంలో, ఓటి మోత ఉంది. ప్రజాస్వామ్యవాదంలో "వోటు" మోత లేదని ఎవ్వరూ అనలేరు. మహాత్ముడనేవాడు ఒకడు ఉంటేనే జనులందరూ మహాజనులవుతారు మహాశయులవుతారు. "మహాశయాలనేవి మహోపన్యాసాలనుహిమవల్లనే మనలో మహాప్రవాహంగా ఆవహిస్తాయి మహిలో సుమతీ" అంటే అది మాయమాట అనిన్నీ మసిపూసి మారేడుకాయను నేరేడుకాయ చేయడమే అనిన్నీ యీ రేడుజగంబులందుగల పుడమిరేడులందరూ నిండుసభలో నీళ్లు నమలకుండా నిరూపించగలరు. వోట్ల బలంతో ఏర్పడేవి శాసనసభలు. వోట్లబలంతో తీర్పు చెప్పేవి శాసనసభలు. వోటు అనేది ప్రజాసామాన్యం చేతులలో ఉంది. సామాన్య చేతులలో చిక్కిన వోటు నదున్నా, సామాన్య చేతిలో చిక్కిన వీటునదున్నా వ్యత్యాసం విశేషం లేదు. స్వకీయ అనేది తన ధర్మపత్ని పరకీయ అనేది పరుని భార్య సామాన్య అనేది వారాంగన

ధర్మపత్నికి అధినుడైన ప్రభువు కావాలి సామాన్యకు అధినుడైన ప్రభువు కేవలం విటుడు. ధర్మం అనే పత్నికి కట్టుబడి ఉంటానని చెప్పగల్గినవాడే పరమయోగి. అట్టివారిదే యీ దేశంలోని ధర్మపీఠం. అటువంటి పీఠాధిపతులకే యీ దేశంలోని ప్రజలు గజగజలాడినారు. పీఠాధిపతులు గ్రామాలకు వచ్చి ఆంక్షలువిధిస్తే, హైకోర్టులో "రిట్" పిటీషను దాఖలు చేసినా ప్రయోజనం లేదు. అందుకనే "మీ మతం జోలికి మేము రాము" అని విక్టోరియా రాణి అభయహస్త మివ్వవలసి వచ్చింది. అందుకనే "మతప్రసక్తిని మేము కల్పించుకోము" అని నెహ్రూ ప్రభుత్వంకూడా దూరంగా తొలగి ఉండవలసి వచ్చింది. విక్టోరియా రాణి యీ దేశంలో ప్రారంభించిన "సెక్యులర్ స్టేట్" "మత మమత రహిత రాజ్యం" మన స్వరాజ్యంలో కూడా వేషం మార్చకుండా ప్రవేశించింది

గాంధిమహాత్ముడు అవతరించిన తర్వాత "రాజకీయాలను ఆధ్యాత్మిక ధోరణిలో నడిపించుటకై వచ్చాను" అని వెల్లడించాడు. మత మమత లేనివాడు కాడు మహాత్ముడు. అన్ని మతాల ఉన్నత శ్రుతి వాక్యములను ఆలాపించి, సర్వమత శ్రుతివాద్య సమ్మేళనం చేసిన బ్రహ్మజ్ఞానికి అటువంటి సర్వమత బృందగానము బ్రహ్మానందదాయకం అని ఋజువు చేశాడు.

అటువంటి మహాత్ములు "రఘుపతి రాఘవ రాజారాం" అనేసరికి దేశమంతా ఆయనతో కలిసి ఒక్క శ్రుతిలో ఆలాపన చేసింది ఈ దేశం ఆయన ఆదేశంతో ఆగమంటే ఆగింది. "దండి" ఉప్పుకోటారుల పైకి దండెత్తినప్పుడు, దేశమంతా సముద్రం పొంగినట్లు ఉప్పు సత్యాగ్రహంతో ఉప్పెన వచ్చినట్లుగా ఉప్పొంగినది.

శాసనోల్లంఘనం నేర్పిన మహాత్ముడే ప్రజలను శాసించాడు. తన శాసనానికి బద్ధులను చేశాడు. కాని ఆయన శాసనం గెజెట్టులో ప్రకటింపబడినది కాదు. ఒక్కొక్కప్పుడు ఆయనకు ఆత్మారాముడు ఎంత చెప్పితే అంతే. *"Inner urge"* (అంతరంగ ప్రబోధం) లేకపోతే, హైకమాండు చెప్పినా చెవికెక్కదు. హైకోర్టు ఆజ్ఞాపించినా అది నాకు సుగ్రీవాజ్ఞ కాదంటాడు.

హైకోర్టుకు ఉన్న ఉన్నతాధికారం ఎంతవరకు? ఉరి తీయటంవరకే — ఉరి తీస్తామని గిరిగీసి ప్రజలను, బంధించుటకు వీలు లేదు. ప్రజారోగ్యాభివృద్ధికి మందులు, వైద్యులు, ఆస్పత్రులు అవసరమే. కాని, మందులయొక్క అవసరం వైద్యులయొక్క అవసరం ఆస్పత్రులయొక్క అవసరం ప్రజలకు ఎంత అనవసరం అయితే అంత మేరకు ప్రజారోగ్యం వృద్ధియైనదని అర్థం. ఆస్పత్రులు వృద్ధియైనందుకు సంతోషించడం కంటె ఆస్పత్రుల అవసరం తగ్గినందుకు ఆంధ్రపుత్రులు ఆనందించాలి. అదేవిధంగా న్యాయపరిపాలనకు సబ్ కోర్టులూ హైకోర్టులూ సుప్రీమ్ కోర్టులూ అవసరమే. కాని, కోర్టులు వృద్ధియైనకొలదీ కోర్టుల కెక్కవలెనను కోరిక వృద్ధి అవుతోంది. కోర్టు కెక్కవలెనని కోరుట అంతకంత కెక్కువగుట మన పురోభివృద్ధి లక్ష్యమును చేరుట కాదు. కోర్టులు ప్రజాహృదయాన్ని శాసించవు. ప్రజాహృదయాన్ని శాసించగలవాడు తన్ను తాను శాసించుకోగల్గిన శమదమాది గుణసంపన్నుడైన మహాయోగి తప్ప తదితరులు కారు. ఇటువంటి బ్రహ్మజ్ఞానుల శక్తి బ్రహ్మాండమైనది. అటువంటి బ్రహ్మజ్ఞానులకు జై! అనడం అనర్థం కాదు. పుట్టన్ బుట్టిన వాల్మీకిమహర్షి శ్రీరామభక్తి పుట్ట పొట్టె శ్రీరామయోగి సత్యనిరతిలో పుట్టి సత్యనిరతికై గిట్టిన దిట్ట. మహాత్ముని సత్యదీక్ష జేబటిన బ్రహ్మమనోరథమునకు ఆంధ్రలోకము బ్రహ్మరథము పట్టినట్లుగా పొగబండ్ల రాకపోకల కూడ బిగబట్టి ఆయనకు పునరావృత్తి రహిత శాశ్వత బ్రహ్మలోకావాప్తిరస్తన్నది. అట్టి బ్రహ్మతేజాలు మన కామధేనువులు. గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం అనగల్గినది భారతదేశం ఒక్కటే. అలా అనలేని జాతి మనలేదు.

★

పెన్న ఒడ్డున....

[పూజాసమయపు గంటలు - ఆరాధన - ఈ ధ్వనులలోనుంచి ఒక స్వాములవారు - హరిః ఓం హరిం అంటూ ఉన్నట్లు.]

శేషమ్మ: స్వామీ - కటాక్షించండి. మా కేలు మరచిపోకండి.

స్వామి: హరిః ఓం హరిః ఓం...!

శే: ఎంత వెర్రిమొగమూ. నీకెక్కడ ఆరాధన చేస్తావుండడం ఎంది! మధ్యంతా వంటింట్లో ఎంతో దక్కవెట్టా ఉండడం కాగాలా.

రమణమ్మ: వచ్చేస్తే. ఒరే సుబ్బులూ - ఆ గిన్నెలు - శుభ్రం చేసి, ఆ మూర తీసుకు పోవే.

సుబ్బులు: అట్టాగేనండమ్మా, మళ్లీ నేను రావాలా.

ర: అక్కర్లా. మా చంద్రిగాడు వచ్చిన తర్వాత యిచ్చి పంపించు. అయ్యగారు ఏదో పని చెప్పారంట.

శే: అప్పుడే పనిలే. అలా లేదు మానా లేదు. రాకుండా పోతుంటాం అట!

ర: అయితే ఆ పాత్రలు శుభ్రం చేసి ఇక్కడ పెట్టిపోవే సుబ్బులూ.

సు: అట్టాగేనమ్మా.

శే: నిన్న తెమల్చుకోని రమ్మని నీకు కాద చెప్పింది!

ర: ఇదిగో వస్తుందా!

శే: పాదపూజచేసి కళ్లకద్దుకో.

స్వా: హరిః ఓం...

శే: మా కష్టాలు గట్టెక్కే ఒకమనకే ఉపాయం చెప్పి అయ్యి - స్వామీ.

ర: మా బాధలు ఎన్నటికీ మరచిపోము స్వామీ.

స్వా: జయ్ శంకర—

ర: ఈ పాలు పండ్లు తీసుకోండి.

శే: ఈ ఫలహారం తింటేగాని మాకు తృప్తిగా లేదండి. మీ రాకవల్ల మా యిల్లు పావనమయింది.

ర: మనకేదో కలిసివచ్చేటట్టున్నది కనుక యిలాంటి మహానుభావుడు అడుగు పెట్టాడు.

శే: కష్టాల సముద్రంలో ఉన్నట్టున్నాం.

స్వా: ఈ లోకపు ఐశ్వర్యములు - జీవితములు బుద్బుదములు. ఈ సంసారం మహా సముద్రం.

శే: ఇది దాటే తరుణోపాయం మాకు తరుచే మేము మరిమరి వేడుకొంటున్నాం.

స్వా: జరయు మృతియు లేని జనునట్లు ప్రాజ్ఞుండు ధనము విద్య గూర్చవలయు.

శే: విద్య యిలాగూ రాదుగనక ఆ రెండోదయిన ధనం కోసమే తాపత్రయ పడుతున్నాము స్వామీ.

ర: ఎన్ని చేస్తే ఏమి! అంటే అంటడం లేదు. ముట్టేది ముట్టడం లేదు.

'శ్రీవాత్సవ'

స్వా: శుభం చిత్రం, శుభం విత్తం. కలియుగం లేదిఅయిన శ్రీమహాలక్ష్మి కరుణా కటాక్షం శుభ చందలం.

ర: మా అదృష్టం అంతా అలాగే నాశనమయింది. చేయి కేసినా చేరం చేరాదు. భరలు పడిపోతుంటాయి.

శే: అయినకాడికి మా కర్మానవ్వాన్ని అడిగినవాడు లేడు. సామ్యంతా పోయింది. పరువు విడుదల లేదు. మీరేదో దారిచూపించండి స్వామీ.

స్వా: ఓటలు బంగ్లు, బంగ్లు ఓటలు. కొంతకాలం చీకటి. కొంతకాలం వెన్నెల.

ర: మా చెప్పవైనా వెన్నెల వుంటాయూ బ్రతుకులకి.

శే: తిరిగి సౌఖ్యం వచ్చే ఉపాయం ఉంటే సెలవియ్యండి.

స్వా: ఓం కాంతి క్రాంతిః - మహాలక్ష్మి మీమీద కరుణించింది.

ర: చెప్పండి స్వామీ......ఆమె ఏమైతే గౌరవం చేయించి ఊరేగింపు చేయిస్తాం.

శే: బంగారంతో పాదపూజ చేయించుకొంటాను.

స్వా: భక్తుని పరీక్ష చేస్తున్నది అమ్మవారు - కాలి యందెల ఘలఘలల్తో నాట్యం చేస్తూఉంది. కన్ను గానక పోతున్నారు, పామరులు.

శే: పామరులం, క్షమించండి.

స్వా: ఆ తల్లిని ప్రార్థన చేసుకోండి.

ర: మీరు చెప్పండి - ఏమిచేయమంటే అది చేస్తాం.

స్వా: ఇది పరమ రహస్యం. రెండో కంటివాడికి తెలియకూడదు.

శే: మరి మరొకడికి తెలియనీను.

ర: రహస్యం మరొకరికి తెలిస్తే మాకేముంది!

స్వా: హరిః ఓం హరిః ఓం.

శే: సెలవియ్యండి. సెలవియ్యండి మహానుభావా.

స్వా: సాధు సాధు - అవధారు...

శే: చెప్పండి - తలుపులు వేసెయ్యనే.

ర: ఇక్కడ ఎవరున్నారులే. అయినా వేసేస్తా. సుబ్బులు దొడ్లో ఉందో పోయిందో.

స్వా: ధనలక్ష్మి మీయింట అడుగుపెట్ట డానికి ఉవ్విళ్లూరుతూ ఉన్నది.

ర: ఆ మైకా గని బయటపడి...

శే: అందులో ఏముందే వెర్రిమొగమా. ఇప్పుడు పెద్ద పెట్టుబడి కావద్దూ, అదెక్కడి నించి తెస్తాం.

ర: మన ప్రయత్నం లేకుండా అంతమ్మ వచ్చిందా!

స్వా: నేరి వచ్చేటప్పుడు చెప్పకుండానే వస్తుంది. హరిః ఓం...

ర: అయితే తిరుపతి వెంకటరమణ మూర్తికి నిలువు దోపిడు చేస్తాను.

శే: చెప్పండి స్వామీ!

స్వా: ఈ యింటికి ఉత్తరపు దిక్కున

ర: జామిచెట్టు ఉంది.

స్వా: ఆమడదూరంలో

శే: పెన్న ఉంది.

స్వా: నదీ - ప్రవాహం - ఆ నదిఒడ్డున - ఒక యొత్తైన ప్రదేశం—

శే: మాలకొండది దిబ్బ.

స్వా: దానిలోపల అమ్మ పలుకుతోంది. ఎవరు పిలిస్తే వారివెంట వస్తుంది. హరిః ఓం.

ర: స్వామివారికి యెంత అనుగ్రహం.

శే: కాదు మరి - ఈ శుభంలోనే ప్రయత్నం ప్రారంభం చేయించాలి.

స్వా: ఇది అతిగోప్యంగా వుంచాలి. పరమ రహస్యం.

శే: ఎంతమాట. మా ప్రాణం మీద తెలియనిస్తామా!

స్వా: మేము తిరుమంజనం చేయబోతున్నాం.

ర: ఇపుడే అన్నీ సిద్ధం చేస్తాను స్వామీ.

శే: అట్లా రాండి అక్కడ బావికాడ తిరుమంజనం చేయిస్తాను.

ర: మీరు పోండి - నేను వస్తాను.

సు: రమణమ్మగారూ - గిన్నెలుతోమి గుమ్మంకాడ ఎట్టేనండి. లోపలికి పట్టించుకెళ్లండమ్మా - నే పోతానమ్మా.

ర: ఒసే సుబ్బా, మీ చంద్రన్న యెపుడొస్తాడే.

సు: పొద్దున్ననగా పోయాడండి. కట్టెలుకొట్టాలని. యాడకిపోయినా చీకటికి ఇంటికి చేరుకుంటాడండి. దేనికమ్మా, ఏదైనా పనిఉందా?

ర: ఉందేమరి. ఇది రహస్యంగా ఉండాలి. ఎవరికీ తెలియనీయకు సుమా!

సు: నాకు దేనికమ్మా, ఆ రహస్యం.

ర: నీవూ మాయింట్లో మనిషివి కనక చెబుతున్నాను. రహస్యం సుమా. చెప్పితే కళ్లుపోతాయి.

సు: అలాగయితే నాకు చెప్పకండి.

ర: నీ మగవాడు చేయవలసిన పనియిది.

సు: ఎలాంటి పని అయినా చేత్తాడండి. అయనకి ఆ ఓపిక ఉందండి.

ర: అందుకే నీతో చెప్పేది. వాడిని యీ రాత్రికి రాత్రి పంపాలి.

సు: వాడొత్తే చాలునా అండి.

ర: దేనికయినా మంచిది, నువ్వూరా.

సు: అసలు సంగతి యేంటమ్మా.

ర: వచ్చేటప్పుడు వాడిని గడ్డపార తెమ్మను.

సు: ఏడయినా పాతు తగిలిందేంటి?

ర: ఏడయినా అయితే మన దేనికే?

సు: అయితే మన యింటిలోనే తగిలిందా?

ర: లేదులే, మనకు తెలిసిన ఒకచోట—

సు: ఏటిఒడ్డున్న —

ర: నీకెలాగు తెలుసునే సుబ్బీ.

సు: ఊరంతా చెప్పుకుంటా ఉన్నా. మొగోడు ఒకరాత్రి అక్కడికెల్తే గజ్జెలు కట్టుకొని ఒక ఆడమనిషి గంతులేత్తా వున్నట్లు యినపడ్డాదంట.

ర: వినిపించిందా? కనిపించిందా?

సు: ఇనిపించిందంట. కనిపిత్తే-అక్కడే రక్తం కక్కుకొని చత్తారంట.

ర: అందుకే తవ్వకూడా కళ్లకు గంతలు కట్టుకొని చెయ్యాలి.

సు: అట్లాగే చెయ్యొచ్చునండి.

ర: ఇది యెవరికీ చెప్పకు సుమా. అతి రహస్యం.

సు: నాకు తెలీదమ్మా.

ర: చంద్రన్న ఎవరితో అనడుకదా. ఆయేటొడ్డున్న పిడకల దిబ్బ లేదూ.

సు: మా గొంతుకోసినా ఇంకో మనిషి చెవిని పడనిస్తామా.

ర: అయితే పోయి, బిన్నే పంపించు.

సు: ఇపుడు రాడండీ. యెంతసేపు.

* * *

చంద్రన్న: ఏందే యింత అలీసం చేసుకొచ్చావు.

సు: రమణమ్మగారు ఆపేశారు.

చం: ఏవన్నా తెచ్చావా సుబ్బులూ.

సు: ఓ పిడికెడు మెతుకులూ యింత కూరా పెట్టారు.

చం: ఏమే యియ్యాళ ఇంత దయ?

సు: అమ్మగారొక రహస్యం చెప్పారు. మళ్ళా ఎవరితో సెప్పకేం.

చం: ఏంటే అది?

సు: ఎవరితోనూ చెప్పనంటే చెప్తాను. చెపితే కళ్లుపోతాయంట.

చం: అయితే అలాంటి రగస్యం మన కెందుకులే.

సు: అది కాదు మావా. నీవు పోయి - ఆ పెన్న ఒడ్డున మాలకొండ దిబ్బ - అదే పిడకలదిబ్బ అంటారు - అది తవ్వాలంతే.

చం: తవ్వితే?

సు: అందులో పెద్ద కాగుందంట. ఆ కాగునిండా బంగారం, ధనరాసులు.

చం: అది నావల్ల అవుద్దా?

సు: నేనూ వస్తావుండా కాదా?

చం: ముందు అన్నం తిని.

సు: ఇదిగో ఇది తిను.

చం: తెల్లారితే ఎంకటరెడ్డిగారి పెంటతోలే పనిలోకి వస్తానన్నాను. అక్కడికి పోవాలే.

సు: అట్లాగే పోదువుగాని ఇది పూర్తి చేసి. పైగా యీ తవ్విన మట్టి రెడ్డిగారికి పెంట తోలించొచ్చు.

చం: అదీ మంచి మాటే - రావే - ఈ రాత్రి తవ్వుతాను - పొద్దున్న పెంట తోలిపెట్తాను.

సు: పని లేకపోతే ఎక్కడా పనే ఉండదు. ఉంటే యిల్లాగా ఒకదానిమీద ఒకటి అన్నీ ఒక్కసారే వస్తాయి.

* * *

వెంకటరెడ్డి: ఏందిరా చంద్రన్నా - అలాగ తూలిపోయి ఉండావూ!

చంద్రన్న: రాత్రి నిద్దర లేదు అయ్యా.

వెం: పొద్దున్న పనిఉన్నదని తెలుసు కదా? రాత్రి నిద్రలేకుండా ఏం చేశావ్?

చం: తెల్లవార్లూ పనిచేశానండి.

వెం: తెల్లవార్లూ పనిచేసి నిద్రముఖంతో మా పనిలోకి వస్తావెట్టా? ఏందిరా అది.

చం: ఈపని అర్థంతరంగా వచ్చిపడిందండి. యెంకటశేషయ్యగారిదండి - మా సుబ్బి ఆరింట్లో పనిచేస్తాఉంది కాదండి.

వెం: సాహుకారు సగంరాత్రి యేంపని చెత్తావున్నా రేమిటి?

చం: ఎవరితోటీ చెప్పొద్దు అన్నారండి. చెప్పితే తల బద్దలు అయిపోతాదంటండి.

వెం: మేం మాత్రం పరాయివాళ్ళమా ఏందిరా......

చం: పెన్న ఒడ్డున పెద్ద దిబ్బ లేదండీ... అక్కడ తవ్వపని చెయ్యమన్నారండి.

వెం: సగం రాత్రికాడ తవ్వకోవాలా? పగలు చేయకూడదట్టా?

చం: అందులో ధనప్పాతు ఉందంటండి.

వెం: నీకేమన్నా కనిపించిందా?

★ పెన్న ఒడ్డున.... ★

చం: లేదండి యినిపించింది. గడ్డపార తగిలితే - ఖంగుఖంగు మంటావుందండి...

వెం: నిజమేనన్రటా...

చం: నిజమేనంటండి. ఆ రింటికి అయ్యోర్లు ఎవురో దిగారు కాదండి.

వెం: అయ్యోర్లెవరురా?

చం: స్వాములవారు.

వెం: స్వాములవారే చెప్పారా? అయితే నిజమే అయివుంటుంది. సరేగాని మావని మాట ఏం చేశావు.

చం: ఆ దిబ్బమీదమట్టి మీకు ఎరువుగా తోలేస్తానండి.

వెం: పది బళ్లు అయినా పడేనా?

చం: పడతాయండి...

వెం: సరేలే...నువ్వు పోయిరా.

చం: మంచిది.

* * *

వెం: ఇన్నావంటే - పెన్న ఒడ్డున పెద్ద దిబ్బ ఉందిలే! వెంకటశేషయ్య తవ్విస్తా ఉన్నాడంట.

కనకం: అదేమిటి? తవ్వించుకోనీయండి. మనసొమ్ము ఏం పోయింది?

వెం: మొత్తుకున్నట్టుంది తెలివితేటలు. ఆ దిబ్బలో ధనలక్ష్మి ఉందట....

కన: అలాంటివి మనకెందుకు - ఈ ధనలక్ష్మి నరబలి కోరతాదంటే.

వెం: నువ్వెప్పుడూ ఇంతే - నేనూపోయి తవ్వుతున్నాననుగాదే!

కన: శేషయ్య తవ్వి - బంగారం పడనీయండి.

వెం: ఆడికొస్తే మనకేటుంది?

క: అతడు తవ్వకు నేది మనకెట్టా వస్తాది. ఆ దిబ్బ మనం కొనుక్కోలేదు.

అక్కడికి వెంకటశేషయ్య కొనిచచ్చినాడేందిలే. వాడొక ముదనష్టం పీనుగ. ఊరుమ్మడి దిబ్బ...

క: దరఖాస్తు పెట్టుకొని తీసుకొన్నాడో యేమిటో—

వెం: ఏటిగట్టున పుట్టితవ్వడానికి ఏలం గవపాటేజేం వాడి సంగతేందో నేనుకని పెట్టాలే?

క: మనకిలేంది యెల్లాగా లేదు - ఒకడికి వస్తావుంటే మనం అడ్డుతగలడం దేనికి?

వెం: అడ్డుతగలడం ఏందే? అదృష్టం బాగా ఉంటే ఆ పాతు మనకే తగిలితే నీ ఒళ్ళంతా బంగారుముద్ద చేయించను?

క: అలాంటి పాతులు, కొంగులు మనకి వద్దండి. మనల్ని యిలాగ బ్రతకనీయ్యండి. ఆ ధనలక్ష్మి బలికోరతుందంట.

వెం: మరేమీ భయంలేదు. బలికావలిస్తే ...ఆ చంద్రిగాడినో ఆ శేషయ్యనో బలిస్తే పోలా.

క: అయ్యో...ఈ పాపిష్టిధనం మనకు దేనికి?

వెం: లే, నీకు తెలవదులే.

క: ఏమో...నాకు ధైర్యం లేదు.

వెం: శుభం పలుకవే సుబ్బక్క అంటే. పోలీసు స్తంభాలు తెచ్చి పొయ్యిలో పెట్టమందిట—

క: శుభం...కానీ...నాకెందుకు?

వెం: ఇది రహస్యం - ఏదయినా అంటే తల బ్రద్దలవుతుందంతే.

క: తల పగిలినా సరే - తగిలినా సరే - నాకెందుకు?

[రాత్రివేళ - జీబురు మంటూ ఉంటుంది. తవ్వుతున్న చప్పుడు... వెంకటశేషయ్య - చంద్రన్న...]

శే: ఒరేయ్ ..చంద్రన్నా...ఏమన్నా అనుదొరికిందిరా...

చం: రెక్కలు ముక్కలవుతున్నాయి కాని ఏమీ అంతు చిక్కలేదండి బాబు.

శే: స్వాములారు మరీ మరీ చెప్పారు దురా...

చం: ఏమో...బాబు...దిబ్బఅంతా తీసిపోయింది కాని పాతు అను చిక్కలేదు.

శే: ఎక్కడో ఉంటుందిరా...రెండు గడల లోతు అయినా సరే తవ్వి దీని అంతు కనుక్కోవాలి.

చం: ఏమోనండి...ఆయ నేదో మీదగ్గర పాచిక యేశాడేమోనండి.

శే: అలాగనకు- కళ్లుపోతాయి - ఆయన గొప్ప స్వాములవారు. పాదపూజ లందుకొన్నాడు. మాయింట్లో భిక్షచేశాడు - మాట తిరుగు ఉండదు.

చం: అదంతా నాటకం బాబు.

శే: అంతేనంటావా?

చం: అంతే బాబు.

శే: అనవసరంగా దీనిమీద పెట్టుబడి ఒకటి పెట్టాం కదా?

సు: పెట్టుబడి మాటకేం లెండి. ఇలాంటి యవారాల్లో పేణాలకి మోసం వస్తాదంటండి.

శే: దానికి తగిన శాంతులూ పూజలూ అన్నీ చేశాం.

సు: ఎవరో వస్తా ఉండారు.

శే: వెంకటరెడ్డి లాగున్నాడే- గుండెలు దీసిన బంటు - ఎవరా మనిషి?

వెం: ఏంది శేషయ్యమామా అర్ధరేత్రి కాడ పనిచేయిస్తావుండావు?

శే: (ఎపుడేం పని చేయిస్తే వీడి కెందుకు?) మరే రెడ్డి- యెండాకాలం - చీకటిపాటున మెరక తీయిస్తే బాగా ఉంటాదని...మెరక పంటలకి ఎరువుగా కూడా పనికివస్తాదని.

వెం: (నాదగ్గరదాస్తాడు, తొత్తుకు దగ్గులు నేర్పినట్టు) మెరక తీస్తా నంటావు యీ పెన్న ఒడ్డున-రాయి.సున్నం-దేనికి పనికి వస్తాదంటావూ?

శే: ఏందో.

వెం: ఈ దిబ్బలో-మట్టి తప్ప యింకేం లేదంటావా ఏందీ?

శే: కావలిస్తే చూడు - వారం రోజుల నించి పనిచేయిస్తున్నా.

వెం: ఇది ఉమ్మడిదిబ్బకదా - ఇలాగ తవ్విపోసేస్తే ఎవరూ అడిగేవారు లేరంటావా?

శే: అదేమిటి మామోయ్...యేలంపాట పాడిన ఆసామీకి అయిదొందలు యిచ్చాను.

వెం: పాటిమట్టికోసం అయిదొందలిచ్చిన వెట్టివాడిని నిన్నే చూశాను.

శే: (వీడికి రహస్యం తెలిసిందా ఏమిటి చెప్మా) లేదులే - పాటిమట్టి బంగారం అవుతుంది! దాన్ని బాగు చేసుకుంటే.

వెం: మట్టిలో బంగారం తీస్తావా? నాకు తెలియ దనుకొన్నావేమో. ఈ దిబ్బలో పాతుకోసం తవ్వుతున్నావు.

శే: రామ రామ. అదేం లేదు వెంకట రెడ్డి మామా.

వెం: శేషయ్యా - నాకన్నీ తెలుసు - స్వాములారు ఈ దిబ్బలో పాతున్నదన్నాడు. నువ్వు తవ్వుతున్నావు.

శే: అవును. తవ్వుతాను నీకేం?

వెం: నాకేమా? ఏందో పోలీసులు వచ్చి నపుడే చెప్పుదువుగానిలే.

శే: పోలీసులెందుకు?

వెం: పబ్లికు పొరంబోకు స్థలాల్లో పాతులు దొరికితే గవర్నమెంటు కివ్వవలసిందే - లేకపోతే సర్కారోళ్లు సంకెళ్లేస్తారు.

శే: అంతదాకా యెందుకు? మామా? మనం మనం పరాయివాళ్లమా?

వెం: (అట్లాగ దారికిరా?) దల్లకువచ్చి ముంత దాచడం యెందుకు. పాతు బయట పడితే చెరిసగం.

శే: సగమే...

వెం: ఆఁ. సగమే - లేకపోతే అంతా పోలీసుల పాలు.

శే: అయితే లాభనష్టాలు సమానం.

వెం: నష్టంతో నాకు పనిలే. తెలిసిందా? ఒప్పుకున్నట్టైనా - లేకపోతే పోలీసువారు తీర్చకపోతే నేనే తీరుస్తాను తగువు ఈ పాతు నరబలి కోరతావుందట... ముందు...

శే: ఆఁ...వద్దు మామోయ్...నీయిష్టం వచ్చింది తీసుకో.

వెం: ఏరా చంద్రిగా - సుబ్బులూ విన్నారా? పాతు దొరికితే చెరిసగం యివ్వడానికి శేషయ్య ఒప్పుకొన్నాడు.

చం: అసలు అదేదో బయటపడనీయండి.

వెం: బయట పడితేనే...

శే: సరే బాబు......

* * *

స్వా: హరిః ఓం...

రమణ: సాయంకాలం అయిపోయింది - శ్రమ అయింది - పైగా ఆ రెడ్డి యమధర్మరాజులాగ కని పెట్టుకొని ఉన్నాడు.

స్వా: కర్మణ్యేవాధి కారస్య ... మా ఫలేషుక దాచన...

రమ: అంటే అర్థం చెప్పండి.

శే: ఏమి స్వామీ ఇంత మాయచేశారు.

స్వా: జగత్ మిథ్య - సంసారం మాయ-

శే: ఈ పాతు మాట చెప్పండి.

స్వా: కృషితో నాస్తి దుర్భిక్షం-మహాలక్ష్మి మందహాసంతో వస్తూనే ఉంది.

శే: వెయ్యిరూపాయిలు తగులబెట్టాను.

స్వా: ఈ జీవితంలో ఏం జరిగినా కారణం లేకుండా జరగదు.

శే: అయితే నా తరుణోపాయం...

స్వా: ప్రయత్నించు - శ్రద్ధతో పరిశ్రమించు.

ర: ఇంకేం శ్రమ - అక్కడ నీళ్లుమట్టి తప్ప యేంలేదు.

శే: మన్ను - జల వచ్చాయి.

స్వా: భగవత్ ప్రసాదం - శిరసా వహించు. అదే అపరలక్ష్మి-జలం - మన్ను-భూదేవి లక్ష్మీదేవి ఉభయులూ అనుగ్రహిస్తారు.

ర: వ్యవసాయం చేయమంటారా?

స్వా: భగవదాజ్ఞ.

శే: చేస్తే - మంచిదే.

సు: అవును - పెన్న ఒడ్డున ఊటపడింది కనక ఆ మెట్టమీద వ్యవసాయం చేస్తే కూరగాయలన్నా పండుతాయండి.

చం: మాలాంటివాళ్లకు యేడాల్ల పొడుగూతా పనిదొరుకుతాదండి.

శే: శనిదేవత.

స్వా: తన్నింది కనక నే నీకు నాకు లొట్టె నేతిలో పడింది.

ర: చాలు చాలులే - మంచి స్వాములవారు! పద పద!

స్వా: నాపని అయింది - నే వెళ్తాను.

శే: ఎవరిది? సువ్వ్రటా సుబ్బరాముడూ-ఈ వేషం వెయ్యవలసిన కర్మం ఏం కాలింది.

స్వా: ఆదిబ్బ తీయించి-ఊటఉందం టే-నామాట వింటావూ - పో నీ వెయ్యి రూపాయలు అప్పు ఇమ్మన్నా ఇవ్వవు.

శే: ఎంత నాటకం ఆడావు?

ర: ముదనష్టం - వాళ్లు—

సు: అలాగనకండి - ఒక్క నాలుగు నెలలు ఓపికపట్టండి - ధనలక్ష్మి మీయింటికి రాకపోతే...

చం: మీయింటికి వస్తావస్తా మా యందరి యిళ్లల్లోను అడుగు పెడతాది.

శే: నీ కిల్లాగు చేయడంలో లాభం? - సుబ్బరాముడు.

సు. రా: నేను వేలం పాడి తీసుకున్నాగా—

శే: మాలకొండయ్య...

సు. రా: నా భాగస్థుడు - అతనుదగ్గిర నువ్వు తీసుకున్నావు.

శే: ఊటఉన్నదని ఎలాగ తెలుసు నీకు.


సు. రా: పెన్న ఒడ్డున దిబ్బ - అందులో ఊటఉందని మా ఊరునించి ఒక జలగుండె స్వామి కనుక్కున్నాడు.' అదిచూసే నేనీ యెత్తు వేశాను?

శే: బలే యెత్తు వేశావులే.

ర: ఏమి తెలివి తేటలు.

సు. రా: పెన్న ఒడ్డు భూసారం అది.

[ఆలిండియా రేడియో ప్రసారితం.]



మంచీ చెడూ

సీరియల్ — "శారద"

33

పద్మ రైల్లో ముసలమ్మపక్కన కూర్చుంది. ఉదయం చలిగాలి చెవుల్లోగుండా దూసుకుపోతోంది. ప్లాట్ ఫారం అంతా జనం సందడిగా ఉన్నారు. బండి బైలుదేరటాని కింకా పదినిమిషా లుంది. పద్మ కిప్పటికి కొంచెం ఆయాసం, ఆదుర్దా తగ్గాయి. ముసలమ్మకి పొద్దుపోవటంలేదు కాబోలు, కొత్తగా తనపక్కనే వచ్చి కూర్చున్న పద్మని పలకరించింది—"ఏవూరు వెళ్తున్నావమ్మాయి" అని. పద్మవులిక్కి పడింది—కంగారులోనుంచి, ఆలోచనలలోనించి ఒక్కసారి మేలుకుంది. "నేనా...నేనా" అన్నది రెండుసార్లు. అప్పటికిగాని ముసలమ్మ ప్రశ్న ఆమెకి అవగతమైంది కాదు; "నేను, గుడివాడ వెళ్తున్నానండి" అంది.

తూర్పున బాగా వెలుగొచ్చేసింది. బండిలో వున్నవాళ్ళ మొహాలు బాగా కనపడుతున్నాయి. పిల్లలు కిటికీలగుండా బైటికి చూస్తూ కేరింతలు కొడ్తున్నారు. బైట టీ - కాఫీ, కిళ్ళీ సిగరెట్లు, పాటల పుస్తకాలూ అమ్ముతున్నారు.

ముసలమ్మ నిదానించి పద్మ మొహంలోకి చూసింది. ఆపాద మస్తకం పరీక్షగా చూసింది. చేతిలో రెండోచీరతప్ప ఇంకేమీ లేదు ఈ అమ్మాయికి. ఏదో బెదురుచూపు చూస్తోందేమిటి! అనుకుంది ముసలమ్మ.

"అక్కడ మట్టా లెవరన్నా వున్నారా!" అని అడిగింది వాత్సల్యంతో.

"చుట్టా లెవరూ లేరమ్మా." అనేసి నాలిక కొరుక్కుంది పద్మ. అబద్ధాలాడ్డానికి అలవాటూ వుండాలి, నేర్పరితనమూ కావాలి. లేకపోతే నిజం తన ఇష్టాయిష్టాలతో నిమిత్తంలేకుండా బైటపడిపోతూ వుంటుంది.

"అయితే తెలిసినవా రెవరైనా వున్నారా?" అంది ముసలమ్మ.

ఏంచెప్పాలో తెలియక తికమకపడుతోంది అమాయకురాలు. కాని, నిజానికి తాను గుడివాడలో దిగి ఏంచేసేట్టు? ఎక్కడికి వెళ్ళేట్టు? ఈ ముసలమ్మకి చెప్పుకుంటే ఏమైనా దోవ చూపుతుందేమో! కొస్త దయగల ప్రకృతిలాగే కనపడుతుంది—అనుకుంది పద్మ.

ముసలమ్మ సూర్యుని వెలుగులో పద్మమొహంలో మార్పుల్ని పరిశీలిస్తోంది. గార్డు ఈలవేశాడు. బందరుబండి ఒకసారి వికృతంగా కూసి బైలుదేరింది. బయల్దేరేవరకు ధైర్యంగావున్న పద్మకి బండి బయల్దేరగానే ధైర్యం సడలిపోయింది. గట్టిగా ఏడవాలనిపించింది ఆమెకి. పైకి ఏడవడానికి వీల్లేదు. కన్నీళ్ళ ప్రవాహం ఆగలేదు. దూరంగా మొగల్రాజపురం కొండలు కనిపించాయి. దానివెంబడే తనఇల్లూ, తన జీవితం—వరసగా జ్ఞాపకం వచ్చాయి. కష్టాలూ, సుఖాలూ తనకీ స్వల్పవయస్సులోనే దారుణంగా అనుభవంలోకి వచ్చేయి. నిజం ఆలోచిస్తే తను ఎప్పుడూ పరిపూర్ణసుఖం అనుభవించ వేలేదు. పరిసరాలనీ పరిగత్తే రైలునీ మరిచిపోయి పద్మ ఆలోచిస్తోంది. యాదాలాభంగా కళ్ళనీళ్ళు చీర చెరుగుతో తుడుచుకుంది.

ముసలమ్మ ఈ వైఖరి అంతా కనిపెడ్తూనే వుంది. అయితే పలకరించనుమట్టుకు పలకరించలేదు. ఆ యువతి ఆవేదనతగ్గితనంతటతను మాట్లాడేవరకూ, పలకరించటం భావ్యం కాదని వుద్దేశపడింది.

పద్మ పదినిమిషాలకల్లా మళ్ళి పరిగత్తేరైలులో, ఆదర్శం లేకండా సాగిపోతున్న బాహ్యస్థితికి వచ్చేసింది. మనసు కరుడు కడ్తున్నది. సున్నితమైన మనస్సు మొరటుదేలుతోంది.—ఒక్కసారిగాకాదు; క్రమేణా. ముసలమ్మ కేదైనా జవాబు చెప్పాద్దా! అనుకుందామె.

"తెలిసినవా రెవరూ లేరమ్మా. ఏదో వెళ్తున్నా...ఎక్కడైనా వంటచేసుకునైనా బతుకుదామని" అంది, కొంచెం హీన స్వరంలో.. ఆ స్వరంలో 'అనాధని - నిరాధారమైన బతుకు నాది' అనే అర్థం ధ్వనిస్తోంది. ఏపాటి మానవత్వం మిగిలివున్నా ఎవరి హృదయమైనా ద్రవిస్తుంది.

"అలాగటమ్మా! పాపం! ఈ ఈడులో వొంటరిగా, ఎట్లా వెళ్తావమ్మా! నీకు ఎవరూ లేరా?" అంది ముసలమ్మ ఆసక్తితో.

"ఎవరూ లేరమ్మా, వుంటే ఇట్లా బయల్దేరట మెందుకు చెప్పండి." అంది పద్మ. అందరూ వుండికూడా, ఎవరూ పనికి

రాని ఈ దుస్థితిలో, ఎవరో వున్నారని చెప్పటం అనవసరం అనుకుంది.

“అయ్యో పాపం!” జాలిపడింది ముసలమ్మ. పద్మకేసి ఇంకో సారి చూసింది. చక్కగా వుంది. బక్కపల్చగా, అందంగా, వొయ్యారంగా వుంది. అన్నీ వుండి లాభం ఏమిటి? దిక్కులేక పొట్టతిప్పలకి బయలుదేరింది! ముసలమ్మ పద్మని వోదార్చింది. “భయపడకమ్మా, నాతోరా. ఎవరింటోన్నా వంటకి మనిషి కావాలేమో అడిగి పని కుదిర్చిపెడ్తాను. అందాకా నా యింట్లో వుందువు కాని.”

పద్మకి వోదార్పు వినేసరికల్లా, శోకం కట్టలుతెగి పొంగి వచ్చింది. భోరుమని ఏడుస్తూ ముసలమ్మ భుజానికానుకుంది. ముసలమ్మ—“ఏడవకమ్మా! కష్టాల్లో ధైర్యంగా వుండాలి. లేకపోతే బతకగలమా” అంటూ పద్మ వీపు నిమిరింది. పద్మ ఐదు నిమిషాలకి తేరుకుంది. ఆమె కళ్లల్లో కృతజ్ఞతావేశం నిండివుంది. కళ్లూ బుగ్గలూ ఎర్రబారినాయి. రైల్లో ఇతరులు వాళ్ళిద్దరూ బంధువులేమో అనుకున్నారు. కాకపోయినా అది రైలు, ఎవరికెవరు?

రైలు ఓ చిన్న స్టేషన్‌లో ఆగింది. ఈలోగా కొంత అబద్ధం కొంత నిజం కలిపి పద్మ చెప్పిన కథ విని ముసలమ్మ మరింత జాలిపడింది. ఆమె వుద్దేశం మరింత స్థిరపడింది. పద్మ తను అమాయకురాలనీ, ఒక యువకుడు తనను మోసంచేసి పారిపొయ్యాడనీ, తాను గర్భవతి అయిందనీ, తల్లీ తండ్రీలేని కారణంచేత పిన్నమ్మగారింట్లో వుంటోందనీ, వాళ్ళకి తెలిస్తే ప్రాణం తీసేస్తారని భయపడి పారిపోయి వచ్చిందనీ చెప్పింది. తన ప్రియుడు ఎప్పటికైనా కనపడతాడని గట్టిగా నమ్ముతున్నట్లు చెప్పింది.

మొగవాళ్ళ దౌర్భాగ్యపు వేషాలనూ, మోసాన్ని ముసలమ్మ సవ్యాఖ్యానంగా వివరించింది. “అమ్మాయీ, నువ్వు ఇంకా వాడొస్తాడనే అనుకుంటున్నావా! ఇటువంటి వెధవలకి జ్ఞాపకాలు తక్కువమ్మా. వాళ్లేంజేస్తున్నారో వాళ్ళకే తెలీదు. ఇంక వాడు నీకు కనపడ్డం కలలోమాట. నీవు ఇంకేదో దారి చూసుకోవాల్సిందే. ఇక్కడెందుకులేగాని, ఇంటికెళ్ళాక చెబుతాలే” అన్నది.

రైలు రెండుగంటలకిపైగా ప్రయాణంచేసి గుడివాడ చేరుకుంది. అప్పటికి తొమ్మిదిగంట లవుతోంది. పద్మా ముసలమ్మా స్టేషన్‌లో దిగి నడవసాగారు. పద్మ కిప్పుడు ఓ తోడు దొరికింది కనుక ధైర్యంతో వెళ్తోంది. ఆమె ఎవరైతేం? దయ, జాలీ గలది; పెద్ద నాగరికతగల వ్యక్తిలాగా కనపడ్డం లేదుగాని, శుభ్రంగా వుంది. కొంచెం యాసగా మాట్లాడుతోంది. తల సగం నెరిసింది. చేతులకి వెండిగాజులున్నాయి. మొహం ముడతలుపడింది. కళ్లలో విచిత్రమైన కాంతి మెరుస్తోంది. వత్తి బొమికెల శరీరం; మీద చవకబారు చీరె.

చలికాలం కావటంవల్ల కాబోలు ఎండ హితవుగావుంది. పద్మ కింకా భయం వొదల్లేదు. ఇంకా ముసుగు తియ్యలేదు. స్టేషన్నించి దాదాపు అరమైలు దూరం నడిచి, సందులూ గొందులూ దాటి, పొలాల కానుకున్న ఒక వీధిలో పూరింటికి దారి తీసింది ముసలమ్మ. ఆ యింటికి రెండువేపులా అరుగులున్నాయి. చక్కగా అలికి ముగ్గులుపెట్టి శుభ్రంగా వున్నాయి. రెల్లు కప్పు. రెండు నిట్రాళ్ళ ఇల్లు. లోపల మూడుగదులు చేశారు, తడికలు అడ్డంపెట్టి. దొడ్లో బావి. బావిచుట్టూ ఇటుక మొరుం పోశారు. మొత్తంమీద ఇల్లు చూడ్డానికి పరిశుభ్రంగా వుంది. నేలంతా అద్దంలా అలికి ముగ్గులుపెట్టారు.

పద్మ ఆయింటో ప్రవేశిస్తూ, ఇంకెవరున్నారా అని చుట్టూ చూసింది. ముసలమ్మ ఒక మంచం పడేసి, “కూచో అమ్మా.” అంది. పద్మ కూచుంది. ఆమె కంతా అయోమయంగావుంది. ఆమె ఎవరు? తను ఎవరు? ఏమిటీ సంబంధం? అని ఆశ్చర్యపడుతోంది. ఏమైతేం, ఒక ఆశ్రయమంటూ దొరికిందిగదా; అని తన్ను తాను ఊరడించుకుంటూ వుంది ఆమె.

అరగంట పోయినాక ముసలమ్మ వచ్చింది “ఏమమ్మా, కొత్త కాఫీ, టిఫినూ తెప్పిస్తాను పుచ్చుకో” అంది. పద్మ “మీకెందుకండీ శ్రమ” అందా మనుకుంది మర్యాదకైనా. కాని, ఏదో తినాలనిపిస్తోంది. ఆకలివేస్తోంది. తల ఆడించింది. ముసలమ్మ, “వెంకులూ” అని కేకేసింది. ఈ పిలుపులో ముసలమ్మ గొంతులో మార్దవం మాయమై, మొరటుతనం ధ్వనిస్తోంది. పద్మ ఈమార్పుకి కొంచెం చికాకుపడింది. ‘వెంకులు’ అన్నది స్త్రీయా పురుషుడా అన్నదొక సమస్య.

ఇంతలోనే ఆ ‘వెంకులు’ లోపలికి వచ్చింది. సుమారు పద్దెనిమిదేళ్లుంటాయి. ఆమె నడకలో, చీరె కట్టడంలో, రవికె తొడగడంలో, జడవేసుకోడంలో, అన్నిట్లోనూ, ఒక నిర్లక్ష్యభావం గోచరిస్తోంది. అయితేం, మొత్తంమీద అందంగా, వొయ్యారంగా కనపడుతుంది. చామనచాయ. “ఏమిటమ్మా, పిలిచావు?” అంది ఆమె, మంచంమీద కూర్చున్న పద్మకేసి విచిత్రంగా చూస్తూ. పద్మకి ఆమెనిచూస్తే ఆశ్చర్యం కలిగింది. ఆమె ఈడు కుండవల్సిన చలాకీతనం ఆమెలో లేదు. లేని చలాకీతనం బలవంతాన తెచ్చిపెట్టుకోడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది.

ఇంతలో ముసలమ్మ చిల్లరడబ్బులు వెంకులు కిస్తూ, “రెండు ఇడ్డెన్లూ, పెసరట్టూ, కాఫీ పట్టుకురా. తొందరగా రావాలి” అని పురమాయించింది. ఈ పురమాయింపు ఆజ్ఞాపురస్సరంగా వుంది. అందులో ఎక్కడా దయ కనపడదు. ముసలమ్మ దయ, జాలిపట్ల పద్మకి ఏదో చిన్న అనుమానం ప్రారంభమైంది. కొంతసేపుంటే తేలిపోదా, అనుకుంది; పది, పదిహేను నిమిషాలకల్లా, కాఫీ టిఫిన్లు వచ్చాయి. పద్మ పక్కనే కూర్చుని ముసలమ్మ వుపచారం చేసి తినిపిస్తోంది. “ఆ అమ్మాయికో” అంది పద్మ.

“దానికేం? పొద్దున్నే తినేసివుంటుందిలే. ఏమే—? తినలేదూ?” అన్నది వెంకులు వైపుతిరిగి.

“తిన్నాను. కాని చాలలేదు. ఆకలవుతోంది” అంది వెంకులు నిర్మొగమాటంగా.


పద్మకి ఆకలి అన్నమాట చెవినిపడితే గుండె జలదరిస్తోంది. ఆమె వెంటనే, తన దగ్గరవున్న డబ్బులోంచి, ఓ పావలా ఆ అమ్మాయికిచ్చి, “టిఫినూ, కాఫీ తెచ్చుకో” అంది దయతో.

ముసలమ్మ ఏమీ మాట్లాడలేదు.

వెంకులు ఆ డబ్బులు తీసుకుంటూ, “నువ్వా గ్లాసు ఖాళీ చేసియ్యి. ఆ హోటలు వాడికిచ్చి, నేను అక్కడే కాఫీ తాగి వస్తాను” అంది, తొలిగానే ఏకవచన ప్రయోగం చేస్తూ.

ఆ అమ్మాయి వెళ్లాక, ముసలమ్మ, పద్మని, ఎడంవేపు గదిలో పెద్ద మంచంమీద కాసేపు విశ్రాంతి తీసుకోమంది. పద్మకి నిద్ర వస్తోంది; ఆమె గదిలోకివెళ్ళి మంచంమీద కూర్చుని గది అంతా కలయజూసింది. తడికలగదైనా, ఎక్కడా తడిక కనపడకుండా, సినిమా పోస్టర్లు అంటించబడివున్నాయి. గదిలో వాసన అదోక రకంగా వుంది; బహుశా, నిమ్మనూనె వాసనో, లావెండర్ వాసనో అయివుంటుంది. మంచంమీద పక్క నలిగిపోయివుంది. అది ఇద్దరు పడుకునే పెద్ద మంచం. మంచం పక్కతడిక, కొంతమేర తమలపాకులు నమిలి ఉమిశారు కాబోలు, కావిరంగు పట్టిపోయివుంది. గది ఇంకోమూల, బీడీ పీకలూ, సిగరెట్టు పీకలూ పడివున్నాయి. పద్మ ఆలోచించింది. ఈఇంట్లో మగవాళ్ళున్నారన్న గుర్తుగా ఎక్కడా ఒక్క పంచెగానీ, చొక్కాగానీ కనపడదు. ఈ గదిలో బీడీ పీకలేమిటి? తమ్మ ఏమిటి?—ఆమె ఆలోచిస్తో, ఏదో మగతతో అలసిపోయి నిద్రపోయింది గాఢంగా.

భోజనాలవేళకు ఆమెని ముసలమ్మ లేపింది. పద్మాండు దొడ్లోకివెళ్ళి కాళ్ళుచేతులు కడుక్కొచ్చి కూర్చుంది. పళ్ళ
ాటింది. వంటింట్లో విస్తరి వేసింది. పక్కనే మరోకంచం. పద్మ కంచంముందు వెంకులు కూర్చుంది. ముసలమ్మ ఇద్దరికీ వడ్డించింది





దీప్తికాంతి [illegible]　　　　ఫొటో : వేముల ఆచార్య (విజయవాడ)

పద్మ పూజారుల ప్రకారం గరుణ ధ్యానం చేసింది. వెంకటులు ధ్యానంలో కూడా విచిత్రంగానే కనపడింది. కోడి కలికిపట్టు కెలుకుతూ, నిమిషంలో — అమ్మవారు, నిర్లక్ష్యంగా ధ్యానం చేసింది. [illegible]

ఆవేళ పగల్లా సూరులమ్మగానీ, వెంకటులుగానీ పద్మతో ఆ మాట మాట్లాడలేదు. అక్కడి వాతావరణాన్ని, విచిత్రంగా కనపడుతున్న వింతల్ని అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తోంది పద్మ. సాయంత్రం చీకట్లు అలరించగానే ఆ యింట్లో కొత్తమార్పులు కనిపించాయి. వసారాల్లో ఆముదం దీపం వెలుగుతోంది. ఎదురు పక్క గదిలో ఏకాంతంగా ఏర్పాట్లు జరిగాయి. వెంకటులు ఉదయం నించీ లేని పోని [illegible] చేస్తున్నాడు. [illegible] మీసకట్టు [illegible]. [illegible] పూలచెండు అద్భుతంగా [illegible]. [illegible] మందంగా [illegible] కొంగుని [illegible] గుంటుంది.

పద్మకింకా బతికేవాటానికి [illegible]. సూరులమ్మ ఆమెని [illegible] గదిలోకి పంపుతుంది. "ఎటూ పోకు. తెలిసిందా?" అని గట్టిగా చెప్పి వెళ్ళింది. [illegible], ఆమె స్వరం కొంచెం కరుకెక్కింది. పద్మకి అంతా అయోమయంగా వుంది. ఆదుర్దా ఎక్కువౌతోంది నిముష నిముషానికి. తనను ఏదో పని [illegible] సూరులమ్మ [illegible] ఇంకా తనతో ఆమె సరిగా మాట్లాడ

లేదు. [illegible] మాట్లాడుకుంటున్నా [illegible] అయింది. [illegible] చెప్పేది. [illegible] పద్మ [illegible] చూస్తోంది ఏమీ తోచక.

ఎవరెవరో వస్తున్నారు అయింటికి. సూరులమ్మతో [illegible] మాట్లాడుతున్నారు తిరిగి వెళ్ళిపోతున్నారు. పద్మ భయంతో [illegible] ర్యంతో బైటికి చూస్తోంది. వెంకటులతో కూడా సరిగా [illegible], అటూ ఇటూ చూస్తో, ఎవరో మొగాళ్ళు [illegible] ఆమె దగ్గరకి వచ్చి మాట్లాడిపోయారు రెండు నిముషాలు. పద్మకి [illegible] కొంచెం బోధపడుతోంది. చలికీ, భయానికీ — [illegible] స్తోంది. గుండెలు దడదడలాడుతున్నాయి. కాని ఆమెకింకా [illegible] రంగా తెలియలేదు.

రాత్రి నిశ్శబ్దంలో కొంపా కోళ్ళలో [illegible] పద్మ శ్రద్ధగా [illegible]. ఆమె మంచంమీద [illegible], మోచేతులు [illegible] కొనించి [illegible] చేతుల్లో [illegible], [illegible] గుండా బైటికి చూస్తోంది. ఆగదిలో చిన్న [illegible] సుతోంది.

ఆమె దృష్టంతా బైటే వుండడంవల్ల గదిపక్క [illegible] ఇక ఎవరూ వచ్చి ఆమె గమనించలేదు. సూరులమ్మ ఇంకో

★ మంచీ - చెడూ ★

> కొత్తగా పెళ్లయిన ఒక కాపరి భార్యని వెంట పెట్టుకొని బీచికి వెళ్లాడు. సముద్రాన్ని చూడగానే అతనికి కవిత్వం వచ్చింది.
>
> "ఓహో నీలినీలి తరంగములారా! ఎగసి ఎగసి రండు నాకోసం మీరు" అని ఆవేశంతో అన్నాడు.
>
> ఎప్పుడూ సముద్రం చూడని భార్య కేసి చూసి,
>
> "అరె, ఎంత గొప్పవారండీ మీరు! కెరటాలు మీరు చెప్పినట్టు చేస్తున్నాయి అలలు!" అని ఆశ్చర్యపడింది.

(దూ గదినాటిలో [illegible] చెయ్యకుండా కూర్చున్నారు. ఆ కొచ్చిన వారు కూటికూటికి గదిలోకి తొంగిచూస్తున్నారు. [illegible] లోనుంచి [illegible] కాయితం కాగితాల తెచ్చి ఇస్తూ ఉన్నారు.

[illegible] జాగ్రత్తగా [illegible] పక్కకి [illegible] ఆ అడుగుల చప్పుడుతో పద్మ [illegible] పక్కకి తిరిగింది. [illegible] దగ్గర మెల్లిగా మాట్లాడుకున్న సవ్వడి వచ్చింది. [illegible] భయంతో ఆమె గజగజలాడిపోయింది. [illegible] గది తలుపుదగ్గర ఆగింది అక్కడ మాట [illegible] చూపుడు వేలితో పద్మని చెడి [illegible] యాడు.

పద్మ పక్కమీదికి వచ్చేసింది. ఇంక నిద్ర పట్టడం లేదు. ఘోరనరకంలోకి వచ్చి పడినట్లు గ్రహించింది. ఇక్కడనుంచి సాధ్యమైనంత త్వరగా బైటపడాలి. ఎట్లా? ఎప్పుడు? ఈ అర్ధరాత్రి [illegible] కూడా వుండవు. తెల్లారి బండికి వెళ్ళాలి. ఈ మనిషి ఎంత ఆప్యాయంగా మాట్లాడింది! ఎంత మంచిగా నటించింది! చివరికి ఈమె చేసే వ్యాపారం ఇదా! నరకాంధకారంలో [illegible]! పద్మకి [illegible]. భయంతో ఆమె రాత్రల్లా మేల్కొంది. తెల్లవారకట్ల నాలుగు గంటలకు మెల్లిగా లేచి తలుపులు జాగ్రత్తగా ఒత్తిగించుకుని [illegible] పదిలంగా నడవసాగింది. ఈ అదుర్దాలో రెండో చీర మర్చిపోయింది.

34

వివాహమే జీవితపరమార్థం అన్నట్టుగా మాట్లాడుకొంటారు ఆడపిల్లలు కన్నెవాళ్లు, బ్రహ్మచారులు అయిన యువకులు ఇది నిజమే కాబోలునని నమ్ముతూ ఉన్నారు. కాని పెళ్ళయినవాళ్ళని అడిగితే చెబుతారు, ఆ పరమార్థం ఏమిటో, ఎంత లేదో, ఎటువంటి ఎగుడుదిగుడుబాటో. కాని వాళ్ళని ఎంతయినా చెప్పనీ, తిరిగి ఆ కూపంలోకి పడతూనేవుంటారు బ్రహ్మచారులు. సంవత్సరం తిరిగే సరికి సంసారం సాగరం దుఃఖం అని కొందరు వర్ణించడంలో [illegible] తప్పు అంత. [illegible] అనుభవం తరవాతనాడికి వస్తుంది; అయినా గనూ ఆ పరిచయ చేసినవారికి తెలియపోదే గాంధి లేదు.

భాస్కరరావుకి ఇదే సమస్య వచ్చింది పెళ్ళి చేసుకోవాలె నేం, అనుకున్నా డతను. సుందరంగారు "పెళ్ళి చేసుకోకపోవటం మంచిది నాయనా. సంసారంలో సుఖం—దుఃఖం, కలిసి వస్తాయి. భయపడి పారిపోతే ఎట్లా? సుఖాన్ని అనుభవించాలి; దుఃఖాన్ని భరించాలి" అన్నారు.

"ఎందుకండి, అంత బాధ? బలవంతంగా కొని తెచ్చుకోటం? ఇలా ఒంటరిగవ్వండి నన్ను" అన్నాడు భాస్కరరావు.

అప్పుడు, ఉదయం తొమ్మిది. సంక్రాంతి పండగ. సుందరంగారు అప్పుడే భాస్కరరావుగారూ మాసలమ్మగారూ తమ యింటికి భోజనానికి పిల్చారు. భోజనాలముందు సుందరంగారూ భాస్కరరావు పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు. [illegible] భాస్కరరావు పెళ్ళంటే వ్యతిరేకిస్తున్నాడు, లోలోపల తర్కించుకుంటూ, మంచి చెడ్డలు తీవ్రంగా ఆలోచించి అదే ఆఖరి మాట అన్నాడు సుందరంగారితో. సుందరంగారి అంతరంగిక తాత్పర్యం అతనికి దాదాపుగా ఎప్పుడో అర్థమైపోయింది.

"బాధంటూ ఏమిటి నాయనా! ఆ బాధలోనే వుంది లోకం అంతా. సంసారం అంటే సంఘంలో చిన్న యూనిట్ అన్న మాట. నీకులాగే ప్రతివాడూ పెళ్ళి అక్కర్లేదూ అంటే సమాజం ఏంకాను చెప్పు"

"ఏమిటో దక్కుం వుంది, భార్యని కావలసింది [illegible] గలవాడికి చెప్పండి ఆ వుపదేశం. [illegible] నా మాత్రం [illegible] ప్రళయంగా వుంది. నా మనసులో [illegible]" అన్నాడు భాస్కరరావు.

"నువ్వలా నిరాశపడిపోతే కాదు బాబు. ఎప్పటికీ మనిషి భవిష్యత్తుమీద నమ్మకం వుండాలి నా సంగతి ఆలోచించు. నాకు 15 రూపాయల జీతం అప్పుడు పెళ్ళయింది. జీతం [illegible] కాకముందే పెళ్ళాం కాపురానికి వచ్చింది. అప్పుడు [illegible] కాపురం చెయ్యలేదూ? పిల్లల్ని కనలేదూ? లేదు ఎదిరించి [illegible] నుకుందనే నమ్మకంతోటే ఇంతకాలం నెట్టుకొచ్చాను. [illegible] ఆ నమ్మకం అట్లాగే వుంది. అది లేకపోతే [illegible]"

ఆయన అంటున్న మాట యథార్థమే [illegible] భాస్కరరావు తను యావదాస్తి [illegible], [illegible] సర్వం కోల్పోయినప్పుడూ [illegible] చేశారూ! చిన్న సర్వస్వం కోల్పోయినా [illegible] అతి ఉండలేదా! ఎక్కడికో [illegible] కాని!

అటువంటివాని పెళ్ళిలో సుఖం, సంతోషం [illegible] లేకపోతే, లోకంలో ఇంత జనాభా ఎట్లా వుండేది [illegible] అనుకోవచ్చు గాని, సుఖానికి నిజంగా [illegible] అనుకున్నా డతను.

"మీరు చెప్పేది నిజమేనండి. ఆలోచించుకొని చెప్తా నివ్వండి, మీ దగ్గర్నుంచే పెళ్ళి చేసుకున్నానని" అన్నా డతను.

"అద్గదీ—సరైన మాట. నీకో [illegible] మా దూరపు బంధువు అమ్మాయి. నీకు ఇష్టం అయితే తెలపాలి" అన్నారు సుందరంగారు.

"అలాగే" అన్నాడు భాస్కరరావు.

"నీకు పెద్దవారెవరూ లేకపోవడంవల్ల నీతోనే మాట్లాడాల్సి వస్తోంది. ఏమీ అనుకోబోకు. మా మేనత్తతో, ఈ విషయం చెప్పాను. ఆమె బ్రహ్మానందపడి వప్పుకుంది. ఇక నీవు చెప్పాలి. పండగపూట విశ్రాంతిగా మాట్లాడుకోవచ్చని ఉపక్రమించాను. నిన్ను నేను ఈ ఆరు నెల్లనుంచీ చూస్తున్నాను. నాకు నచ్చావు. అమ్మాయికీ నచ్చావు. ఇంట్లో అందరికీన్నీ. నీకు అమ్మాయి నచ్చిందో లేదో చెప్పు. తేలిపోతుంది" అన్నాడు తండ్రి, కుండ బద్దలు కొట్టినట్టు.

భాస్కర్రావు వెంటనే ఏ సమాధానమూ ఇవ్వలేకపోయాడు. పదినిమిషాలు గోళ్ళు గిల్లుకుంటూ కూర్చున్నాడు. అతని మెదడులో అరుణ మెరిసింది. అందంగానే వుంటుంది. మురుకుగలది. పేదసంసారంలో పెరిగింది; తల్లికి చాలా సహకారంగా వుంటూ ఇంటి పనులన్నీ చక్కబెడుతుంది. చలాకీగా వుంటుంది; అణకువకూ లోటులేదు; ఇంకేంకావాలి? కాని, తాను పిల్లకు చిన్న మెత్తు బంగారం పెట్టేస్థితిలో లేడే!

"మా అమ్మాయి కేమండీ! బంగారంలాంటిది. కాని, మీరు అడుగుతున్నారు గనక ఒకమాట చెబుతాను." అన్నాడు, కొంచెం లాగుతూ.

"మనసులో ఏమీ వుంచుకోకు. చెప్పేసేయి." అన్నాడు సుందరంగారు, ఆదుర్దాగా.

"అమ్మాయికి లాంఛన ప్రాయంగా పెట్టటానికైనా, నాదగ్గిర చిన్నమెత్తు బంగారంకొనే తాహతులేదే అని ఆలోచిస్తున్నాను."

"ఓరి నీమనిషి బంగారంగానూ! ఆమాత్రం నాకు తెలియదటయ్యా! నిన్ను నేను ఈ ఆరునెల్లనుంచీ ఎరిగివున్నానుగా నటయ్యా! అటువంటి సందేహాలేమీ పెట్టుకోకు. నువ్వు అమ్మాయికి నగలు పెట్టవద్దు. దేవుడి దయవల్ల ఇప్పుడు దాని వంటిమీద రెండు వవర్ల ఎత్తు బంగారం ఏదో రూపేణా వుంది. అదిచాలు. నేనూ నీకు పెద్దకట్నాలిచ్చి లాంఛనాలు ఘనంగా చేసే స్థితిలో లేను. గంతకు తగ్గ బొంత అన్నారు. పెళ్ళిళ్ళకి ద్రవ్యం కాదు ముఖ్యం; గుణసంపత్తి. అనుకూల దాంపత్యం; నువ్వు అమ్మాయికింత కలో గంజో పస్తుండకుండా వేళకి పెట్టుకుంటావు. ఓ గుడ్డ ముక్క కొనిస్తావు. అదే పదివేలు. ఇంకా సంపాయించి నగలు చేయించి పెట్టుకోగలవూ, ఎవ రాక్షేపిస్తారూ? నీ పెళ్లాం సోకు నీకుగాక ఎవరికి? అంతేనంటావా? ఇక పెళ్ళంటావు? వొచ్చే వైశాఖమాసంలో ఏదో నాకు కలిగినట్టుగా చేస్తాను; నాదగ్గిర దాని పెళ్ళినిమిత్తం వెయ్యిరూపాయలున్నాయి. రక్తం ధారపోసి మిగిల్చాను. అంతే కాని, ఇంక సందేహాలేమీ పెట్టుకోకు"

"కట్నాలెవరిక్కావాలండి! నాకే అభ్యంతరమూ లేదు." అన్నాడు భాస్కర్రావు చిరునవ్వు నవ్వుతూ.

సుందరంగారి మొహం వికసించింది. ఇంతలో, అరుణ వచ్చి గడపదగ్గిర తలుపుచాటున నిలబడి, "విస్తళ్ళు వేశారు నాన్నా, భోజనానికి లేవండి" అంది. ఆమె గొంతు అదివరకల్లా పరిచయం వున్నా భాస్కర్రావుకి ఇప్పుడేమో చాలా సంగీతంలా వినిపిస్తున్నది. సుందరంగారు అతని మొహం చూసి కనిపెట్టాడు. "పద నాయనా, ఇంక నువ్వీ ఇంట్లో సర్వస్వతంత్రుడివి." అన్నారు కొంచెం నవ్వుతూ.

సంక్రాంతి కళ ఇల్లంతటా కనిపిస్తోంది. గచ్చునేలంతా కడిగి అందమైన పిండిముగ్గులు తీర్చారు. సున్నం కొట్టినగోడల నించి కొత్తవాసన వస్తోంది. పిండివంటల ఏలక్కాయ పచ్చ కర్పూరం వాసనలు నోరూరిస్తున్నాయి. అటు ఇటూ మెరుపు మెరిసినట్టు తిరుగుతూ, సిగ్గుపడుతూ కనిపిస్తున్న అరుణవంక ఏదో కొత్త దృక్పథంతో చూస్తున్నాడు భాస్కర్రావు. ఆకుపచ్చరంగు కొత్తపరికిణీ కట్టింది. వస్తుతః ఆమె పొడవరి. ఖద్దరుసిల్కు వల్లెవాటు వేసింది. జడ వొయ్యారంగా వూగుతోంది, పరిగెడుతోంటే. రోజూ, "మేస్టారూ, మేస్టారూ" అని సూటిగా తనలోకి చూసే ఆ నల్లనికళ్లు ఇవ్వాళ "పెళ్ళి" అనేమాట విని "భర్త" అనే బాంధవ్యపుటూహతో తనను తప్పించుకు తిరుగుతున్నాయి. అయితే ఏం? దొంగతనంగా ఏ తలుపుసందులోనుంచో, ఏ కిటకీలోంచో చూస్తూనే ఉన్నాయి.

భాస్కర్రావు, సుందరంగారూ, పెద్దబ్బాయి, చిన్నబ్బాయి వరసగా భోజనానికి కూర్చున్నారు.

భోజనాలదగిర "మా అమ్మాయి వంటకూడా చేస్తుందోయ్" అన్నాడు తండ్రి హాస్యం ధ్వనిస్తూ. "పో—నాన్నా—మరీనూ" అందిఅరుణ మంచినీళ్లు పోస్తూ. [ఇంకా వుంది.]

ఉరుములు, మెరుపులు,

ఏ. యస్. ఆర్. ఆంజనేయాచారి

"అలారం గణగణలాడి అప్పుడే అరగంటపై చిల్లరాయె. అయ్యగారు యింకా లేవరు కాబోలు."........

ఇత్తడి చెంబో, ఏదో పెద్దగా అరుస్తూ దొర్లుకుంటూ పోతూందనుకుంటాను. అందులో ఆ మాటలు కలిసిపోయాయి. అంత స్పష్టంగా వినిపించటంలేదు. అల్మారులోని పరివారమంతా ఒకరితో ఒకరు యుద్ధం చేస్తున్నారు! అంతా భీభత్సంగా ఉంది...అమ్మయ్యో! అప్పుడే మూడవ ప్రపంచ మహాసంగ్రామం అంకురార్పణ! చచ్చాం!!.........

ముసుగు బిగించాడు, భయమేసింది కాబోలు యుద్ధమని. వంటయింట్లో ఉరుములు ఉరుముతున్నయ్ యీసారి. వర్షం దబదబా బాదుతున్నా యింత పెద్ద ఉరుములు పడటం చూ...డ...లే..దే! సందేహం వొచ్చింది అతనికి! ఇప్పటికి అమ్మగారు ఎలా ఉంటారో చూడాలనిపించింది అతనికి. ఇంకేమైనా ఉందా!! యుద్ధంలోకి ఒంటరిగా వెళ్లడమే! అవతల పార్టీ వారు ఎంతమందిలేరు? చెంబులవారూ... గిన్నెలవారూ ... గ్లాసులవారూ ... అవి చాలు బాబో చాలు...అవి దొర్లుకుంటూ ధణ ధణ లాడినవంటే కర్ణాంతరాళాలు చిల్లులు పడ్డాయన్నమాటే! ఇంకా...యిం...కా...వద్దు.. వద్దు. మొహం అంతా ముసుగెట్టాడు. వెధవది చాలదేం దుప్పటి? మరి అదొక్కటే తన గుమాస్తా గిరికి శాశ్వతంగా ఎడబాయకుండా విశ్వాసంతో... అభిమానంతో తనవద్ద ఉంటూంది!

కొంతసేపటికి శాంతి ఏర్పడింది. ఉరుములు తగ్గాయి, తగ్గకేం జేస్తాయి. ఎంతసేపూ ఒక పక్షంవారే పోరాడుతుంటేను!

కొమ్మదిగా ముసుగుతీశాడు..ఎక్కడా అలికిడే లేదు. ఎదురుగా అలారం టైంపీస్ బెదురులేకుండా టక్ టక్ మని కొడుతూందేం! దానిక్కూడా ఎంత పొగరు!... అందరూ అటుపైనే జేరారన్నమాట. అయితే తాను సంధిపత్రం సమర్పణ చెయ్యాల్నా! ఎంతవరకు వచ్చింది! టేబిల్ మీద ఫ్లాస్కు నిలబడింది పొడుగ్గా... ఠీవిగా...కోటబురుజు ఎక్కిన కోతి తిను బండారాలకోసం వెదకుతున్నట్లు గండు చీమ ఒకటి అటూ ఇటూ తిరుగుతోంది ఫ్లాస్కు మూతమీద!

నిశ్శబ్దంగా మూతతిప్పి కాఫీ పోసి గొంతులో పోసుకున్నాడు... అబ్బ!... గొంతు చుఱ్ఱుమంది. "దానికీ కోపమేనా నామీద"...గొంతునుంచి దగ్గొస్తున్నా అనుకున్నాడు మానవుడు. వళ్లంతా బద్ధకంగా ఉంది. కళ్లు రెండూ గదినంతా వెతికేస్తున్నాయ్ - అమ్మగారు ఎక్కడవున్నారోనని...కనిపించందే...అన్వేషణ ప్రారంభించాడు అడుగులో అడుగు వేసుకొంటూ మెల్లగా పిల్లిలా...పరివారమంతా నిశ్శబ్దంగా ఉన్నయ్...ఊరుకున్నాయేం?... అమ్మగారి హుకుం కాబోలు!... అల్లంత దూరాన కనిపించారు శ్రీమతిగారు. వెనగ్గా వెళ్ళి చూద్దామని కాబోలు, నెమ్మదిగా దక్షిణద్వారంవద్ద నిలబడి చూచాడు అతడు.

ఝాన్సీరాణీలా...చెంగు నడుముకుచుట్టి పొయ్యిలో బొగ్గుముక్క తీసి గోడమీద ఒకనిలువు గీత గీస్తోంది. వంపులు తిరిగిన నల్లటి ముంగురులు ముందుకు పడుతుంటే యుద్ధంమాట మరచిపోయి, వళ్ళంతా కళ్లేటుకు చూస్తున్నాడు, 'అజంతా వయ్యారి'ని ఊహించుకొంటూ.

అమ్మగారు వ్రాయటం అయిపోయిందేమో బొగ్గుముక్క అక్కడ పడేసి యిటు తిరిగేసరికి అతడు కనపడ్డాడు......

ఉభయపార్టీల నాయకులు కదలకుండా మెదలకుండా గప్ చుప్ గా నిలబడేసరికి, నల్లగా మసిపూసుకున్న కాఫీ గిన్నెలు వెఱ్ఱిగా అదేపనిగా చూస్తున్నయ్.

పకపకా నవ్వేశాడు ఎందుకనో...ఆమె అరుణనేత్రాలు పెద్దవయ్యాయి. పెదాలు కోపంతో అదురుతున్నయ్. పూనకం పూనినట్లు రేగిన ముంగురులు రెపరెప లాడుతున్నయ్...నవ్వాగిపోయింది అతడికి. యీసారి అతని చేతివ్రేలు కదుల్తూంది ఆమె మొఖంవంక చూపిస్తూ. ఆమెకి ఏమీ అర్థం కానట్లుంది, చేత్తో ఒక్కసారి ముఖం తడుముకొంది. మళ్ళీ నవ్వుతున్నాడు పిచ్చిగా.

"మ...సి...సి..." లేగ నవ్వుతూన్న నోటినుండి ఊడిపడ్డాయి రెండక్షరాలు. అద్దందగ్గరకు పరిగెత్తింది శ్రీమతి. అతను యీసారి ధైర్యంగా వంటింట్లో జొరబడ్డాడు. నడుంవంచి చూపుడువ్రేలు త్రిప్పుతూ లెక్కపెడుతున్నాడు గీసిన గీతల్ని.

"ఒకటీ...రెండు...నాలుగు......"

గొంతాగిపోయింది అతనికి.

"ఏడు...తొమ్మిది. పందొమ్మిదీ...మీ కేం నాచేయి నొప్పెడుతూంది. రోజూ ఎన్నైనా పెరుగుతుంటాయి" దూసుకుపోయాయి శ్రీమతిమాటలు అతనిహృదయంలోంచి.

గొంతు మళ్ళీ తుప్పట్టింది. మళ్లీ ఒక్కసారి సరిచేసుకుంటూ.

"భాగ్యం..." అని పలుకరించాడు.

"ఓ భాగ్యాలూ!" నెమ్మదిగా రాగంతీసి పిలిచాడు.

....

"యుద్ధంలో అలసిపోయారు పాపం..." బుంగమూతి పెట్టి వెక్కిరించినట్లు పోజు పెట్టాడు.

....

"పలుకదేం?...మూగపిల్ల నిచ్చారా... భక్తులతో పరిహాసమా...నోరునిచ్చి కావవయ్య బ్రహ్మయ్య!" అంటూ పెదాలు ఆడిస్తున్నాడు కళ్ళు పైకి పెట్టి.

....

"ఏయ్ అలా గుడ్లెట్టి చూస్తారేం! మీ అమ్మగారిని కాస్త పల్కమనగూడదూ!" కోపంతో దబాయించాడు వంటింట్లో సామానులను

"ఊహు"నుదురు తుండు పెట్టుకుతుడుచుకున్నాడు – కొండను బద్దలు కొట్టేవాడు కష్టపడుతున్నట్లుగా...ఇంక లాభం లేదనుకున్నాడు పాపం.

"ఎందుకోయి! నామీద నీకింత అలుక?"

...సినిమాలోలోగా చదవటం మొదలుపెట్టాడు.

"చాల్లెండి"...

"ఏమిటో"......

....

"ఇదిగో భాగ్యం! అసలు సంగతి చెప్పవేం. ఏంచేశాను నేను. చెప్పవలసిన లేదనా?"......

....

"మరి...లేచి మొఖం కడుక్కో లేదనా"

....

....

"ఇంకేంటబ్బా! మొఖంకడుక్కొని కాఫీ త్రాగలేదనా"...అతను ఇందాక కాఫీ త్రాగినట్లు మరచిపోయాడేమో!

"అవును !!! కాఫీ త్రాగి తమరు ఆఫీసుకు పోలేదని. ఆఫీసునుండివచ్చి సినిమాకు దయ చేయలేదని"...ఒక్కసారి పొంగి పొర్లిపోయాయి శ్రీమతి మాటలు.

"అదా అసలు గొడవ! సినిమాకు వెడితేనా యింతకోపం! ఏదో అప్పుడెప్పుడో వెళ్లాను. అంతే!" రాత్రి వెళ్ళినసంగతి ఆమెకు తెలియదని బుకాయించాడు.

"ఈ పదిరోజుల్లో ఎనిమిదిసార్లు వెళ్లారు. ఇలాగైతే నే వేగలేనమ్మా యీ సంసారంతో. (పిల్లా జల్లా ఉన్నట్లు)...అబ్బబ్బ ఊ! అంటే సినిమా. ఆ! అంటే సినిమా! ఆ వెధవ స్నేహితులు లోకువ దొరికారు...

విసనకర్రలా పమిటచెంగుతో విసురుకొంటూ రుసరుసలాడుతోంది. అంతవరకూ నోరు తెరుచుకొని గుడ్లప్పగించి చూస్తున్నా అతని తలలో పేను కరిచింది గట్టిగా... బుఱగోక్కుంటూ ఏంచేయాలో తోచక బ్రష్ నోట్లో పెట్టుకొని పళ్లు తోముకుంటున్నాడు వసారాలో.

"గోడమీద గీతలు అపేసేం! నేను సినిమాకు వెళ్ళినప్పుడల్లా ఒక్కొక్క గీతే గీస్తుంది! అరె రాం! క్యాకర్నా సదా ముర్ఖు?" నోట్లో నీళ్లు ఒక్కసారి పుక్కిలించి, బుగ్గలు బిగబట్టి వదిలాడు నీళ్లు వంపులా...పాతపుస్తేలో కూలబడ్డాడు, రాత్రి సినిమాలో పాడినపాట పాడుకొంటూ. అతను బాగా పాడతాడు. ఆమెకి పాట అంటే యిష్టం. ఈసారి కొత్తపాట పాడితే కోపమంతా పోతుందనుకున్నాడు. కాని ఆ పప్పులు ఉడకలేదు.

"చాల్లెండి! మీ సంగీతం వింటుంటే చెవులు బ్రద్దలైపోతున్నాయ్" చెవులు మూసుకుంది భాగ్యం.

అతనికి ఉక్రోషమొచ్చింది. ఏదన్నా ఊరుకొంటాడు గాని తన పాట బాగులేదంటే మాత్రం గుండె ఆగిపోయినంత పనౌతుంది.

"మీరు సినిమాలకు వెళ్లడం మానేస్తారా మానరా?" నిలేసి అడిగేసింది భాగ్యం.

....

"మిమ్మల్నే!"

....

"అడిగినదానికి సమాధానం చెప్పకుండా అలా మూగనోము పట్టారేం?"

....

ఉరుములు, మెరుపులు,

"వినండి మరి. పెండ్లివాళ్ళతో ఎంత చెప్పినా యింతే."

....

"అయ్యో నా ఖర్మ కాలి! ఏనాడైనా 'ఇదిగో భాగ్యం! సినిమాకు వెళ్దాం' అని అడిగిన పాపాన...... పంపడం దాకా వే ఉంది.........నా మొఖానికి సినిమాలు కూడాను"

....

"వారైతే రోజూ ఆయుధ పాట్లు వెళ్తున్నా!"

....

"మనసు పుట్టి అడగలేక అడగలేక అడిగినా......ఒక్క చీర వస్తుందీ! మరీ బొత్తిగా విడవటానికి లేదండీ అంటే.... ఎక్కడిది! నా యిల్లు బంగారం గానూ! అంత బంగారం కూడానూ......"

....

"అవునమ్మా! మీ ఆయన పెళ్ళికి ముందు రూపాయలు తెస్తారు మీ కోసం అని చూస్తారు అమలక్కలు...అక్కా! అమాత్రం జాగ్రత్త లేకపోతే ఎలా? ఇవాళ బియ్యం ఉంటే రేపటికి ఉండవ్! పాలవాడికి, పెరుగువాడికి పెరిగిపోతున్నయ్ పేరయ్య పాట్లాగ! ఇంట్లో కష్టలేవ్..." ధడ ధడా వేదికమీద దంచేస్తున్న రాజకీయ నాయకునిలా ఆమె నిలబడి, కంటపాటూ నకు వెళ్ళ వేసిన గోడలకు ఎదురుగా, కరుణగా, ఒక్కొక్క మాట అభినయంతో సహా చెబుతూంటే అతను చెవులు గట్టిగా మూసుకొన్నాడు. ఎంతసేపుందో అలా!

"అవ్వనండి...నాకూ అంతే, చాలా! బాబూ. నేను మాట్లాడితేనే చెవులు చిల్లుపడతయ్, ఏ గోడకో స్తంభానికో చెప్పుకుంటున్నాను. నా బ్రతుకంతా యింతే. ఒక కోరకనూ మన్నానా!" వెనుకకి కదుపుతూంది, గంగా ప్రవంతిలా నీలికండ్లలో నుండి!

అతనికి యిదీ తమాషాగా ఉంది. ఆపేగా వింటూ కూర్చున్నాడు, పైకి వినటం లేనట్టు... ఇంకా ఉడికించాలని బుద్ధి పుట్టిందేమో, కొంటెగా వెక్కిరిస్తున్నట్టు యిటూ అటూ పచార్లు చేయటం మొదలు పెట్టాడు.

"నీకేమంటూ సినిమాకు వెళ్తే?" తలకొట్టు ఊపుతూ ప్రశ్నించాడు.

"వెళ్ళండి. మీ యిష్టం. ఆడపాట్లు వెళ్ళండి. నాకేం అక్కర్లేదు."

గట్టుదగ్గర తగాదా   ఫోటో: ఎస్. జి. కె. పర్వతాలు (ఉంగుటూరు)



"మరి ఎందుకలా అరుస్తావు?"

"బుద్ధి గడ్డితిన్నది. నేను కుక్కనీ నక్కనీ అరవటానికి. అవునండి. మీ యిష్టం వచ్చినట్లనండి." మాటలు శోకరసంలో మునిగి మునిగి వస్తున్నయ్.

"చీరెలు కావాలా పాపం నీకు. అమ్మ వాళ్ళ నడగరాదూ! శేళ్ళతో వచ్చేస్తాయి బెంగుళూరుసిల్కు చీరెలు!"

"ఇదిగో మీకే చెప్పేది. వాళ్ళ విషయం మీరు తేవద్దని ఎన్నిసార్లు చెప్పాలి!"

"ఏం శీకతీసేస్తావా?" గెడ్డం క్రింద చేయి పెట్టుకొని మరీ అడిగాడు, కొంటెగా గ్రుడ్లు మిటకరిస్తూ.

"శీకతీసే కాళికామ్మవారినే మరినేను. మీకు కాళికాదేవిలా కనుపిస్తున్నాను. యింకాసేపు ఆగితే యింకా పుడతాయి."

"పుట్టవేం మరి, గయ్యాళిగంపలా అరుస్తుంటే!"

"అవునండి. యింకా అనండి. మీనోటికి వచ్చినట్లల్లా అనండి. చీరెలు పెట్టక పోయినా, యిటువంటివన్నా పెట్టొద్దూ! ఏనాడో చేసుకున్న ఖర్మ." పెద్దగా విచారిస్తూంది పాపం భాగ్యం.

"నీకేం మహారాణిలా ముప్పూటలా తింటూ దుక్కలా బలుస్తున్నావు." బుగ్గలు ఉబ్బించి మరీ చూపించాడు, యిలా అని.

ఆమాటకు ఏమనాలో తోచలేదు మరి. దుఃఖంమాత్రం కట్టలు తెంచుకు పొంగిపోతూంది ఆమెకి.

"పల్లెటూరి గబ్బిలాయిని చేసుకొంటే యింతే మరి. సరసమూ, సారమూ ఏమన్నా" విరక్తి పుట్టినట్లు అన్నాడు.

"గబ్బిలాయినే. కుక్కని, నక్కను, గయ్యాళిని, శక్తిని మీపాలిట..." ఇంక రావటంలా మాటలు. కోపంచేత గొంతు బిగిసిపోయింది ఆమెకు. ఏడుస్తూ తలుపు గుమ్మందగ్గర అలాలా కూర్చుండిపోయింది ముక్కుముక్కు తగర్చుకొంటూ.

"ఆనాడు సీతామ్మవారు అనుభవించింది అశోకవనంలో. ఈనాడు నీవు అనుభవిస్తున్నావు. హరే రామ్! మనమిద్దరం అన్నదమ్ములం బాబూ" కళ్ళు పైకెత్తి, దేవునికొక దణ్ణం పారేసి కుర్చీలో చార్లపడ్డాడు. గడియారం 9 చూపిస్తూంది. పొయ్యిలో పిల్లి యింకా లేవలేదు. అతని కడుపులో ఎలుకలు గలాటా చేస్తున్నయ్. "ఆఫీసు మానేజరు పిలుస్తున్నాడు త్వరగా రమ్మని. ఇవ్వాళ పిండాకూడు ప్రాప్తిలేదేమో భగవాన్" అంటూ వీధినిబడి కాళ్ళకు బుద్ధి చెప్పాడు ఆఫీసుకు.

*   *   *

చకచకా నడిచిపోయే అతని కాళ్ళు ఆఫీసు గుమ్మందగ్గర ఠకీమని ఆగిపోయాయి. నుదురు గుమ్మాన్ని ముద్దెట్టుకుంది...... "అబ్బా!" అని పెద్దగా కేక పెట్టాడు. లోపల కుర్చీలో కునికిపాట్లు పడుతున్న ఆఫీసరు ఉలిక్కిపడ్డాడు.

"ఏమిటోయ్ అది! దెబ్బ తగిలిందేం? చూసుకుంటూ రాకూడదూ" నెమ్మదిగా చివాట్లు పెట్టాడు ఆఫీసరు, బొట్ట తడుముకుంటూ.

గుమాస్తా హృదయంలో అగ్ని అంటుకుంది. కొరకొరా చూచాడు ఒక్కసారి. తోటిగుమాస్తాలందరూ ఒక్కొక్కరే హాజరౌతున్నారు. తను ఆరోజున పది నిమిషాలు ముందేవచ్చాడు ఆఫీసుకు, భార్యతో దెబ్బలాట ఫలితంగా.

కాస్సేపటికి కాగితంముక్క అతని బల్లమీద ఉంది, ఆఫీసరు రమ్మంటున్నాడంటూ. కాలే కడుపుతో, బొప్పికట్టిన నుదురుతో ఆఫీసరు సమక్షంలో నిలబడ్డాడు, ఎటెన్షన్ పొజిషన్లో.

"ఏమోయ్ మిష్టర్! నిన్ను యీరోజునుండి హెడ్‌క్లర్కుగా ప్రమోట్ చేశాం. జాగ్రత్తగా ఉద్యోగధర్మాన్ని పాలించు." అని ఆఫీసరు నోటనుండి వెలువడుతున్న మాటలు ఎనాసిన్ టాబ్లెట్సులాగా, ఆస్ప్రిన్ బిళ్ళలుగ అతని తలనొప్పినంతా క్షణంలో పోగొట్టేశాయి. తను ఏ స్వర్గలోక భువర్లోకంలో ఉన్నాడో అర్థంకావటం లేదు. చేయెత్తి నమస్కారం చేశాడు ఆఫీసరుగారికి. మిత్రులంతా అభినందించారు. టీ పార్టీ ఐటమ్స్ అన్నీ తెల్లకాగితంమీద వరుసగా చెక్కబడి అతనికి అందించబడ్డాయి. కాగితం జేబులో పెట్టుకున్నాడే గాని అతను యీ ప్రపంచంలో లేడు. కుర్చీలో కూర్చున్నంతసేపూ క్షణం ఒక యుగంలా గడుస్తోంది. బల్లమీద ఫైల్సు అలానే ఉన్నయ్ దిక్కులు చూస్తూ.

గంటలు అయిదు కొట్టేసరికి ఆఫీసరుకు, మిత్రులకు మొత్తం అయిదువేల నమస్కారాలు పెట్టి యింటిదారి బట్టాడు. నడవటానికి మనస్సు ఒప్పలేదు. అక్కలుంటే ఎగిరిపోయేవాడే..రిక్షావాడ్ని పిలిచి ఠీవిగా కూర్చున్నాడు. ఎలాగైతేనేం యింటికి చేరి నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ వంటింట్లో జేరాడు. అమ్మగారు అక్కడ లేదు. దొడ్లో వెదికాడు. తులసిచెట్టు చుట్టూ పదిసార్లు తిరిగాడు, ఊహూ-కనిపించ నేలేదు. నెమ్మదిగా తన గదిలోకి వచ్చాడు, చాపచుట్టలా క్రిందపడుకొని ఏడుస్తూన్న సతిని చూచేసరికి అతని హృదయం నీరైపోయింది. నెమ్మదిగా వచ్చి వీపుమీద తనచల్లటి చేతుల్తో నిమిరాడు. ఉలిక్కిపడిలేచి కూర్చుంది భాగ్యం.

"భాగ్యం! నీవు నిజంగా నా భాగ్యానివి. మాకావా ఉద్యోగం ప్రమోట్ అయింది. లే పిచ్చిదానా. ఊరికే ఉడికిస్తే ఇంత బాధపడతావా. లే..."

"మీరు భోజనానికి లేవండి" దుఃఖం ఆనందం రెండూ మిళితమైన ఆమె గొంతుక వీణె మీటినట్లుంది. ప్రణయకోపం సంధ్య చీకట్లలో కలసిపోయింది. భోజనాలయ్యాయి. దంపతులిద్దరూ మైమరసించే ఆనందంతో తమ ఇలవేల్పు కనకదుర్గమ్మకు నమస్కృతులు సమర్పించారు మనస్సులో.

"భాగ్యం! సినిమాకు పోదామా...!"

"మీ ఇష్టం..."

"అమ్మ దొంగా! దెబ్బలాడవేం. నీవూ వస్తున్నావనా." కొంటెగా నవ్వాడు.

ఇల్లు భద్రపరచింది భాగ్యం. అతను జట్కా పిలుచుకొచ్చాడు. ★

"ఏమండీ, మీయింట్లో అద్దెకేమైనా వాటాలున్నాయా?"

"ఒకభాగం ఖాళీగా ఉంది. కాని ఒక షరతు, ఎప్పుడూ గొడవగా, గోలగా ఉండేవాళ్లకి మేము అద్దెకివ్వం. మీకు పిల్లలున్నారా?"

"లేరు."

"రేడియోగాని, గ్రామఫోను గాని ఉందా?"

"లేదు,"

"కుక్కల్నిగాని- పిల్లుల్ని గాని పెంచుతున్నారా?"

"ఊహూ."

"అయితే, మీరు, మీ భార్యా నెమ్మదిగా మాట్లాడుకునే షరతుమీద అద్దెకిస్తాను."

"కాని నాకొక పెన్ ఉందండి అది రాసేటప్పుడు కొంచెం బరబర చప్పుడు చేస్తుంది."



చిరాకు....

కొమ్మూరి
ఉషారాణి

"అబ్బా! కాళ్లు పలిగిపోతున్నాయి. ఏమమ్మా! కళ్లు కనిపించటంలేదూ! సరిగ్గా నిలుచోవమ్మా" అంటూ ఓ గొంతు హెచ్చుస్థాయిలో వినిపించింది. పక్కకి తిరిగి చూశాను. 'ఏమన్నాయి మాటలు సరిగ్గా రానీయ్. కావాలని నీకాళ్లు తొక్కానా ఏమిటి!' బస్సంతా జనంతో కిటకిటలాడుతోంది. ఆఫీసువేళేమో, ప్రయాణీకులంతా ఇక్కిరిసిపోయి అవస్థపడుతున్నారు. అటువంటి బస్సులో ఎక్కింది ఒక యిల్లాలు. ఒక చేతిలో చంటిపిల్లాడు, మరో చేతిలో మరచెంబు, బస్సు కదలగానే పట్టుతప్పి ముందు కూర్చున్నామెమీద పడబోయి కాలు తొక్కింది. అంతే, కలహం ప్రారంభమయింది. ఏదో చూడకుండా కాలు తొక్కానంటే పోయేదానికి రాగాలు తీస్తూ మాటలు పెంచి కలహం ప్రారంభించింది ఆ యిల్లాలు. ఆ యిద్దరిలో ఏ ఒకరు కొంచెం ఓపికపట్టినా మాటలు పెరగకపోను. బస్సులోని ప్రయాణీకులూ కొందరు వారి కలహంలో ప్రవేశించి యుద్ధమెచ్చినట్లు వ్యాఖ్యానాలు చెయ్యటం, నవ్వుకోవటం ప్రారంభించారు.

ఇటువంటి చిన్నచిన్న సందర్భాలలోనే ఓపిక పట్టలేక చిక్కుల్లో యిరుక్కుంటూ ఉంటాము. ఏ విషయమయినా సర్దుకు అవతల వాళ్లని వాలుగా చూసి, వాలుచూపులనిపించుకొని గౌరవం పోగొట్టుకోటానికి అట్టే పైపడదు; ఒక్క క్షణమే! అదే కాస్త ఓర్పు వహించి యితరుల్ని కలుపుకుని పోతూ ఉండక, కోపించకుండా ఉండడానికి ప్రయత్నించటమే కొంచెం కష్టం. ఈ ఓర్పన్నది లేకపోతే మనకి కలిగే యిబ్బందులు ఇన్నీ అన్నీ కావు.

అసలు కోపమనేది రాకుండా వుండటానికి మనమంతా ఆకాశంనుంచి దిగివచ్చిన వాళ్ళము కానిమాట నిజమే. కానీ జీవితంలో మనకొంత ఓరిమి అంటూ వుండాలంటే మనలో వుండే చిన్నచిన్న లోపాలని, అలవాట్లని సరిదిద్దుకోటానికి ప్రయత్నించాలి! ఓర్పు సహనం అనేవి లేకపోయిన తరువాత ఎవరికైనా జీవితం దుర్భరంగానే పరిణమిస్తుంది. పొద్దుట లేచింది మొదలు ఏ పాలవాడిమీదో, పనిమనిషిమీదో, పిల్లలమీదో చిరాకు పుట్టించే సంఘటనలు నిత్యం సంభవిస్తూనే వుంటాయి. వాటిని తప్పించుకోవాలంటే ఏ కొంచెమైనా ఓర్పు అలవర్చుకోవటమే తప్ప వేరే మార్గం లేదనుకొంటే లాభం లేదు. ఓర్పు, సహనమనేవి అలవరచుకుంటే నిత్యజీవితంలో మనఃక్షోభ, కలతలు చాలావరకు తగ్గిపోతాయి.

ఎవరయినా పల్లెత్తుమాటంటే సూటిగా జవాబివ్వాలని, ఆ విషయమేదో అక్కడే తేల్చుకోవాలనే దుష్ప్రవృత్తిని అణచుకోవాలి.

ఏ సమయంలో కోపం వచ్చి అది వేగంతో ప్రవర్తించినా, ఒంటరిగా కూర్చుని జరిగిన విషయాన్నంతా శాంతంగా ఆలోచించి చూస్తే, ఆ సందర్భంలో మనం అలా కాకుండా మరోలా ప్రవర్తిస్తే ఎంతో బాగుండి పోయేదని మనకే తోస్తుంది. అటువంటి పరిస్థితే మరోసారి వస్తే ఓర్పు వహించే సంస్కారం అలవరచుకోవాలని గ్రహిస్తే ఎంతో సుఖపడిపోతాం.

కుటుంబంలో అనేక రకాలయిన కలతలు రావటానికి అవకాశం వుంది. అక్కాచెల్లెళ్ళకి, అత్తాకోడళ్ళకి, అన్నదమ్ములకి మధ్య మనస్పర్థలు విషయాలమీద ఏర్పడుతూ వస్తాయి. అటువంటి సమయాలలోనే మనం కుదుటపడి ఓర్పు వహించే శక్తి అలవరచుకోవాలి. తరచూ చిరాకూ కోపం కలిగించే వ్యక్తులతో సంబంధ బాంధవ్యాలు వదులుకుని తెగతెంపులు చేసుకోగలిగే మనోధైర్యం ఎందరి కుంటుంది? వాళ్ల ముఖం యిక చూడకూడదనీ, మాట్లాడకూడదనీ ముందు ఎంత అనిపించినా, అలా వుండటం సాధ్యపడుతుందా? దీనివల్ల నష్టం ఫలితం? మన

ఆశావాదం

ఆశావాదం నూటికి నూరుపాళ్లు విజృంభించే స్థలం ఒకటే ఉంది; అది పిచ్చాసుపత్రి!

—హావ్‌లక్ ఎలిస్
(ది డాన్స్ ఆఫ్ లైఫ్)

దురుద్దేశంతో చెప్పిన నిజం ఏదైనా, నీవు కల్పించగల వేయి అబద్ధాల కంటే బలంగా పని చేస్తుంది.

—విలియం బ్లేక్

ఆగ్రహానికి గురిఅయిన వ్యక్తులని నూటిగా చూడలేక బాధపడతాం. అటువంటప్పుడు ముందరే జాగ్రత్తపడి యితరుల హృదయాలని అనవసరంగా గాయపరచకుండా, మన మనసులను పాడుచేసుకోకుండా వుండటానికి ప్రయత్నిస్తే బాగుంటుంది.

ఆడవాళ్ళకసలు ఓర్పు, సహనం ఎక్కువంటారు అంతా ఎవరిమీదయినా కోపం వచ్చి ఆపూటకి భోజనం మానేసి ఈ పాడు ప్రపంచంనుండి పారిపోవాలని ఎంతగట్టిగా నిశ్చయించుకున్నా, తెల్లారగానే యింటి తాపత్రయాల్లో పడిపోవటం ఎలాగూ తప్పదు. పాలవాడు నీళ్లు కలపకుండా పాలు పోశాడా, యింట్లో వస్తువులన్నీ జాగ్రత్తగా వున్నాయా, ఇలాటి అనేక రకాలయిన తాపత్రయాలు మనల్ని వదిలిపెట్టవు. నిజానికి ఆడవాళ్లం ఏదో తొందరగా తగువులయితే తెచ్చిపెట్టుకోగలము గానీ, పెద్దగా కక్షలు పెంచుకొని పగ సాధించడం మనచేత కాదని కొందరంటారు. కోపం రావటం, ఆ తరవాత పశ్చాత్తాప పడటం చాలామందికి అలవాటయినా, పాతగ్రంథాలన్నింటినీ తవ్వుకుని తగవులు తెచ్చగొట్టేవారిని చూస్తే మటుకు పెద్దభయం వేస్తుంది. ఈ ప్రపంచంలో జ్ఞాపకశక్తి ఈవిధంగా ఉపయోగపడుతుందంటే దిగులు కలుగుతుంది.

ఓర్పు వహించాలనీ యితరులని వీలయినంత భక్తి వాత్సల్యాలతో చూడాలనీ పెద్దలు చెప్పే నీతులు వినటానికి బాగానే వుంటాయి.

కానీ ప్రొద్దుట లేచింది మొదలు ముఖం చిట్లింపులూ మాటి విరుపులూ ఎలాగూ తప్పవు. అంతమాత్రంచేత ఓర్పు అనేది సాధ్యపడనిదని కాదు. ఇతరులలో వుండే లోపాలని క్షమించరాని తప్పులుకింద జమ కట్టి ఆగ్రహింపక సానుభూతి చూపటానికి ప్రయత్నించాలి. ఒక వ్యక్తి ఒక మాట అన్నా, ఒకవిధంగా ప్రవర్తించినా, ఆ వ్యక్తి అలా సభ్యతలో ఒక మెట్టు కిందికి దిగజారి మన లోపాల్ని రెచ్చగొట్టటానికిగల కారణాలేమిటో, ఎటువంటి పరిస్థితులూ వాతావరణంవల్ల ఆ వ్యక్తి అలా ప్రవర్తిస్తున్నదో శాంతంగా ఆలోచిస్తే, వారిని బాగా అర్థంచేసుకోగలుగుతాము. అలా అర్థం చేసుకున్నప్పుడు వారిమీద సానుభూతి కలుగుతుంది. అప్పుడు మనకి చాల వరకు చికాకు కోపం తగ్గి, జీవితంలో కొంత శాంతి లభిస్తుంది.

కొంతమంది ఏ మాటనయినా ముందూ వెనకా ఆలోచించకుండా చటుక్కున అనేసి వూరుకుంటారు. కొందరు తరుచూ విసుక్కుంటూ వుంటారు. చిరాకు పడతారు. అటువంటివారు వట్టి మూర్ఖులనీ సంస్కారవిహీనులనీ అనుమానించకూడదు. వారి మాటలకి పెడర్థాలు తీయకుండా కలహాలు పెరగనివ్వకుండా సర్దుకుపోయే స్వభావం, సంస్కారం అలవరచుకోవాలి. సంసారంలో భార్యా, భర్తలిద్దరూకూడా చిరాకుపడే మనుషులయితే ఆ యింటితీరు వర్ణించనక్కరలేదు. కోపిష్ఠి భర్తకి సర్దుకుపోయే స్వభావంగల భార్యో, కోపిష్ఠి భార్యకి నెమ్మదస్తుడయిన భర్తో లభిస్తే ఏ చిక్కూ వుండదు. అలాగాక యిద్దరూ కోపిష్ఠులయితే ఆ యిల్లు నరకకూపంగా తయారవుతుంది భర్తమాట ఎలా వున్నా, యిల్లాలికి ఓర్పు సహనం లేకపోతే యిల్లు నిజంగా నరకంలాగే తయారవుతుంది. ఇరుగు పొరుగు అమ్మలక్కలు కిటికీతలుపులుకూడా బిగించేస్తారు. బంధువులు వూళ్లోకి వచ్చినా చూడరు. పిల్లలు వీధులలోనో పక్కయిళ్లలోనో తిరగడానికి అలవాటు పడతారు. భర్త ఆ యింటినుండి వీలైనంతవరకు దూరంగా ఉండడానికి ఏ క్లబ్బులోనో సినిమాలోనో కాలక్షేపం చెయ్యడానికి ప్రయత్నిస్తాడు.

పైకి కోపం చూపకుండా నెమ్మదిగా కనపడేవాళ్లని వట్టి పిరికిపందలకింద జమ కట్టడం తప్పు. అలాగే కొత్త వేడిలోవున్న వాళ్లకి నాలుగుపుల్లలువేసి ఆ కోపాన్ని రెచ్చకొట్టడమూ తప్పే. ఈ సందర్భంలో ఒకవ్యక్తిసంగతి చెబుతా. కలహాలు రెచ్చగొట్టడంలోఆయన అగ్రగణ్యుడు,ఆయనతరువాతే మరెవరి పేరైనా చెప్పుకోవాలి. ఎక్కడైనాసరే - అది బస్సుకానివ్వండి, సినిమా థియేటరు కానివ్వండి, కాఫీహోటలు కానివ్వండి, కయ్యానికి కాలుదువ్వడంలో అసమానమైన ప్రతిభ ప్రదర్శిస్తాడు. బస్సు కంటక్టర్లతో, రిక్షావాళ్లతో, చొక్కా చేతులు పైకి లాక్కుంటూ మీదిమీదికి వెళుతూ తగువుకు సిద్ధమౌతాడు. అలాటప్పుడు ఆయన ముఖకవళికనీ ప్రజ్ఞనీ వర్ణించడం కష్టం. అతడితో ఎక్కడికైనా వెళ్లటమంటే అందరికీ భయమే. ఏ నిముషాన ఎవరితో తగాదా తెచ్చుకుంటాడో ఊహించటం కష్టం. వారానికి రెండుసార్లయినా అతిభయంకరంగా ఇంట్లో పోట్లాడి, సామానులన్నీ రోడ్డున పారవేసుకుని, మరో అరగంటకి అవి లోపలకి జారేసి రాజీ పడిపోయే ఆ కుటుంబాన్ని చూసి ఇరుగూ పొరుగూ వినోదిస్తారు!

ఏరకం కలతలనయినా రాకుండా చేసుకుని, ఒకవేళ వచ్చినా ఓర్పుతో సర్దుకుని జీవితాన్ని ఆనందదాయకంగా చేసుకునే శక్తి మన చేతిలోనే వుంది. అలాటి చిక్కులు ఎదురయినప్పుడు సహనం ప్రదర్శించటానికి వందసారు ప్రయత్నిస్తే, పోనీ ఒక్కసారయినా మనం కృతకృత్యులమయే అవకాశం లేకపోలేదు. అలవాటుమీద ఓర్పు సహనం అలవరచుకుని మనశ్శాంతి పొందగలిగే అవకాశం అందరికీ ఉంది. ★

వెలుగు చుక్కలు

[illegible] ప్లాట్‌ఫారం మీద మంచుని తీక్షణంగా చూస్తోంది. యాభైమైళ్ళ దూరంలో [illegible] రైలుపట్టాలూ, దూరంగా అతి దూరంగా మిణుకు మిణుకుమని మెరిసే రైలు సిగ్నల్ దీపాలూ, ఆకాశంలో మెరిసే వెలుగని నక్షత్రాలూ ఎదురుగా [illegible] ...తలమీది ముసుగు ఎంతదగ్గరగా లాక్కున్నా చలికి శరీరం గడగడ వణుకుతూనే వుంది. రైలురాకకోసం క్షణాలు లెక్కపెడుతోంది. రైలొచ్చేవేళ అయింది. ఎంత కన్ను పొడుచుకొన్నా ఏం కనిపించడం లేదు... హఠాత్తుగా చూసింది: దూరంగా వెలుగుచుక్క, దానివెంట కటకటకటా... అతివేగంగా ముందుకు వస్తోంది... ఇంజను ఆమెను దాటి వెళ్ళింది.

ఆమె రైలుపెట్టెల్లోకి ఆత్రంగా చూస్తోంది. తలుపులు తెరుచుకొని దిగే ప్రయాణీకులు దిగుతున్నారు. వాళ్ళని దిగనియ్యకుండానే ఎక్కేవాళ్ళు ఎక్కేస్తున్నారు. చివరికి కనిపించింది మాకాలం. పొత్తిళ్ళలో చిన్న మూటలా దేన్నో పెట్టుకుని ఒక పెట్టెలోంచి దిగింది మాకాలం. పరుగెత్తుకుని మాకాలం దగ్గరికి వెళ్దాం అనుకొంది, కాని అడుగు పడలేదు; కాళ్ళ కింద భూమి లేదా అన్నట్టువుంది. మాకాలం ఆమె అవస్థ అంతా చూసింది. ఏమాత్రం తొణుకూ బెణుకూ లేకుండా ఆమెకేసి నడిచివచ్చింది.

"ఇంత తెల్లవారుఝామునే స్టేషనుకెందుకొచ్చారమ్మా, ఇక్కడిదాకా వచ్చినదాన్ని యింటికి రానా!" అంది మాకాలం. కంఠస్వరంలో మందలింపు ధ్వనించింది.

"సరేకాని మాకాలూ, వాడేడీ? ఏమయింది అసలు!" ఆత్రంగా ప్రశ్నించింది ఆమె.

"వస్తానన్నారమ్మా, [illegible] రాడానికి, మధ్యలో యీ [illegible] తీసుకొచ్చాను."

"ఏమన్నాడు మాకాలూ, ఎప్పుడొస్తున్నాడు!"

"ఆ అమ్మాయి చచ్చిపోయిందటమ్మా, చనిపోయే ముందే పెళ్ళి చేసుకొన్నారట... యీ గుడ్డుకి తల్లీతండ్రీ ఎవరనే ప్రశ్న రాకుండా." అంటూ మాకాలం ఆమె చేతి-

[illegible] పొత్తిళ్ళలోంచి [illegible] దారి తీసింది.

ఇద్దరూ ఇంటికి వచ్చేసరికి సూర్యోదయం అవుతోంది. ఉదయభానుని కాంతి భూమికి వింతశోభనిస్తోంది. ఆ కాంతితో కేరింతలాడుతున్న ప్రశాంతత అంతటా ఆవరించి ఉంది. ఆలోచనలో మునిగి [illegible] చూస్తూవుండిపోయింది ఆమె.

గడిచిన జీవితం అంతా మళ్ళీ ఒకసారి ఆమె మనస్సులో మెదిలింది. ఆమె హృదయానికి దగ్గరగావున్న పసిదాని చిరుచేతులు [illegible]. గడిచిన ఘట్టాలు ఒకదానివెంట ఒకటి ఆమె మనోనేత్రం ముందు కదలిపోయాయి. పసిదానిమీద కప్పిన కప్పు తొలగించింది... చలిగాలి [illegible], పసిదాను కళ్ళు తెరిచి పెదవులు కదిపాడు. ఆనందంలో గట్టిగా

కె. రామలక్ష్మి

హృదయానికి హత్తుకొంది. ఇది చూసిన మాకాలం సంతోషించి "ఇలా యిప్పుడమ్మా, అనవసరంగా యేడిపిస్తారు" అంటూ తీసుకొంది. మాటకందని తన [illegible] వరప్రసాదం యిదేనేమో! అనుకొంది. ఆమె దీర్ఘంగా నిట్టూర్చి కళ్ళు మూసింది.

* * *

జీవితం కేవలం కంటకప్రాయం కాదు, కేవలం సుఖసాగరం కాదు. అది మాటల్లో చెప్పలేని ఒక సత్యం. ఆమె గడిచినజీవితం నెమరువేసుకొంటే... నిజంగానే జీవితం మాటలకందని ఒక సత్యమే అనిపించింది...

...తండ్రి ఐశ్వర్యం ధర్మమా అంటూ పట్టణంలో హాస్టల్లో వుండి చదువుకొనే యోగ్యత పట్టింది. అబ్బ! పరీక్షలు రాసి తిరిగి యింటికి వచ్చేరోజుకోసం ఎలా ఎదురుచూసింది తను! ఇంటిదగ్గిర యేముందనో! ఆ రోజు రానేవచ్చి యింటికి తీసుకువస్తే ప్రాణం పోయుననిపించింది. ఇంటికి వచ్చినదగ్గరనుంచి అమ్మకి ఒకటే ఆలోచన. పెళ్ళి. తనకూతురికి ఘనంగా పెళ్ళి చెయ్యాలి. అందమైన అల్లుడు రావాలి. అనసూయ హాయిగా వుండాలి. అస్తమానం ఇదే. అదిప కోరిక ప్రకారమే జరిగింది అన్నీ. తొలిరోజున చూసినప్పుడు తానెంత ముగ్ధురాలైందని! నిజంగా తన అదృష్టం అనుకొంది. పెళ్ళి అయిపోయింది. ఇచ్చిన కట్నంకాక, అమ్మ తనపేరకూడా కొంత ధనం యిచ్చింది. జీవితం యిక సుఖసాగరమే అని తలపోసింది. "అనూ, నువ్వే నా జీవితానికి వెలుగువి, నువ్వే నా మనశ్శాంతివి" అని కృష్ణమూర్తి తనని హృదయానికి చేర్చుకొన్నప్పుడు, అలాగే చచ్చిపోయినా చింత లేదనిపించేది. నిజంగా అంత ప్రేమించే భర్త వున్నాక జీవితంలో యింకేం లోటు!

* * *

సంవత్సరాలు గడిచాయి. తను మాతృదేవి అయింది. రామూ [illegible] తున్నాడు. అప్పట్లో రామూ తన జీవితసర్వస్వం... కృష్ణమూర్తిలో తను ఎప్పుడూ ఊహించనైనా లేని మార్పులు వచ్చాయి. తనంటే యింత నిర్లక్ష్యం? ఎప్పుడూ యింట్లో వుండేవాడు కాడు. వున్నా ఏదో ఒకదానికోసం పెద్దదెబ్బలాట. తనమూలంగా అతని జీవితంలో వికాసం లేకుండా పోయిందిట. ఎంత అన్యాయం! మొదట్లో యీ కృష్ణమూర్తికి తను వెలుగూ మనశ్శాంతి అయిందే!...

రోజులు అలా గడిచినా బాగుండేది. కాని అలాకూ జరగలేదు. అనుకోకుండానే మృత్యువువాత పడ్డాడు కృష్ణమూర్తి. మత్తుగా తాగి నదిలోపడి మరణించాడు. పైగా, తన మనశ్శాంతి పోడానికి కారణం యిల్లేనని రాసిపెట్టి మరీ అతను జీవితం ముగించుకొన్నాడు. తనా కారణం! తనేం చేసిందని? కావలిస్తే కృష్ణమూర్తి మరో భార్యను తెచ్చుకొన్నా తను వద్దంటుందా? జీవితంలో ఒక ఘట్టం ముగిసిందనుకొంది, కొడుకైనా తనని ఉద్ధరిస్తాడని కలలు కంటూ. ఉన్న ఆస్తిని కొంచెం కొంచెంగా కరిగించి వాడికి చదువు చెప్పించింది. కాని రామూ కూడా తండ్రికి కొడుకే అనిపించుకొన్నాడు. తల్లి హృదయంలో చిచ్చుపెట్టేవాడేకాని మనశ్శాంతి నివ్వలేదు.

చదువుకోసం పట్టణంలో [illegible] రామూ ఒక పిల్లతో [illegible] అయ్యాడు. డబ్బు అధికంగా [illegible]

చేశాడు. తల్లి అష్టకష్టాలూపడి డబ్బు పంపుతూంటే, అది తన ఎస్టేటు ఆదాయంగా యెంచి హాయిగా ఖర్చుపెట్టేవాడు. సెలవల్లోనూ తల్లిని చూడ్డానికి రాలేదు సరికదా అప్పులవాళ్ళని మాత్రం యింటికి పంపేవాడు. ఎన్నాళ్ళయిందో కొడుకుని చూసి. ఉత్తరం రాసినా రాయలేదు; ఉత్తరానికి సమాధానమూ రాయలేదు. ఒకరోజు తెగించి తనే కొడుకుని చూడ్డానికి పట్నం వెళ్ళింది. కాని అక్కడ ఉంటేగా! చాల రోజులక్రిందటే ఒక అమ్మాయితో సహా మాయమైపోయాడుట. ఎంత అప్రతిష్ఠ! తన కొడుకేనా అలా చేశాడు! అనుకొంది. అవును, తన కొడుకు కనకనే అలా చేశాడు. తన భర్త యింతకంటె ఎక్కువ చేశాడు కనక!

రెండు మూడు సంవత్సరాలపాటు కొడుకు జాడ తెలియలేదు. హఠాత్తుగా ఒకరోజున ఉత్తరం వచ్చింది. ఇబ్బందిలో వున్నాననీ, డబ్బు పంపితే తనూ, ఆ అమ్మాయీ వస్తామనీ రాశాడు. కోపంతో తనకి ఒళ్లు తెలియలేదు. వాళ్ళ కష్టాలు ఏమని రాశాడు తనకి? కష్టాలలో వుంటేగాని కన్నతల్లి కనిపించదు కాబోలు. ఒక్క కానీకూడా పంపకూడదని నిశ్చయించుకుంది. కాని ఎలాగో ఎలాగ పంపకుండా వుండటం? తన రక్తాన్ని పంచుకు పుట్టిన వాడూ కష్టాలు తనవి కావూ?.. దృఢ నిశ్చయం కాస్తా సడలిపోయింది. డబ్బు పంపి ఉత్తరం రాసింది - అతనొక్కడినీ. ఎన్ని కష్టాలలో ఉన్నా తను ఆ అమ్మాయిని కోడలుగా ఎందుకు భరించాలి? తన కొడుకు చేసినపని సంప్రదాయానికి విరుద్ధం. అందుకే తను భరించలేదు. ఇంత జరిగాక యింకా సంప్రదాయాలేమిటి - తన పిచ్చి గాని. అయినా, తాను ఒప్పుకోలేకపోయింది. అందుకే కొడుకూ రాలేదు.

మాట్లాడుకుందుకేనా ఎవరూ లేరు తనకి. ఈ నాకోలూ తనలాంటిదే. అందుకే తనకీ అంటిపెట్టుకొని వుంది. కష్టసుఖాలని అతీతంగా భరించగలదు నాకోలు. దాన్ని చూస్తే తనకి విస్మయం కలుగుతుంది. తనెవరో, యీ నాకోలు ఎవరో! ఏ సాంగత్యం లేకున్నా తన కష్టసుఖాలని దానిగుండెలో [illegible] కలిగింది.

మానవాళి కష్టాలలో మునుగుతోందని కాలం [illegible] [illegible] గమనిస్తూ వుంటాయి.

...ఆరోజు తనకి ఒంట్లో బాగులేదు. రామా దగ్గిరనుంచి ఉత్తరం వచ్చింది. తన భార్య చనిపోతూవుందనీ, చివరిసారిగా తనని ఆమెని క్షమించి ఒక్కసారి రమ్మనీ రాశాడు. అవును. తను మాతృత్వంని కనక క్షమించాలి. అందుకని మానిరమ్మని నాకోలుని పంపింది. నాకోలు వచ్చి ఏ వార్త చెప్తుందో అని ఆ రోజు రోజంతా వేయికళ్ళతో యెదురుచూచింది. రాత్రంతా కన్ను మూసినా తెరిచినా తన గడచిన గాథ కనుగొలకులలో మెరిసింది.

జీవితంలో సుఖదుఃఖాలని సమంగా తను అనుభవించింది. అందుకే సుఖదుఃఖాల మీద తనకి జీవితం మీద విరక్తి కలిగింది. రాత్రంతా ఆవేదనతో హృదయం తల్లడిల్లింది. తెల్లవారవచ్చేటప్పటికి యింకా [illegible] [illegible] వచ్చింది—నాకోలు వస్తుందని, దరిగాలి [illegible] హృదయం తీరని వ్యథతో కరిగిపోతూంటే రైలుదారి కోసం ఎదురుచూసింది. మాతృత్వ మారంలో కలియని రైలుపట్టాలా, దూరంగా అతిదూరంగా మెరుపు మెరుపుమనే రైలులైటు దీపాలూ, కాంతివిహీనం అవుతున్న నక్షత్రాలూ ఎదురుగా [illegible] దరిగాలి అన్నీ యేకమయ్యి నాకోలు [illegible] [illegible] [illegible]. ఏదేనా తన జీవితానికి కాంతినిస్తుందేమో! ఏదేనా తన హృదయానికి ప్రశాంతత చేకూరుస్తుందేమో! ఏమో! తన భర్త, ప్రేమించి లాలించి తనని మైమరపించిన తన భర్తా, తన జీవితంలో మెరుపులా వున్న చిన్న రామా యివ్వలేని ప్రశాంతి, యీ పక్షి యిస్తాదా? యివ్వగలదా?

...నవ్వుకొంది ఆమె.

ఆ నవ్వు విన్న నాకోలు తెల్లబోయి చూస్తూ—"మనమిద్దరమూ అంతవాళ్ళపోం దేమిటమ్మా? మరి నాకు, నాదెంతవాడో తాదో" అంటూ, పనివాళ్ళ గుండెల కద్దుకొంది.

"అవును నాకోలూ, నాదెంతవాడో తాదో!" నిష్పృహగా నవ్వింది ఆమె.

(ఆలిండియా రేడియో ప్రసారితం)

పథ్య

(నాటిక)

కనుపర్తి వరలక్ష్మమ్మ

(గతసంచిక తరువాయి)

రంగము 6.

[ప్రదేశం - ప్రొఫెసర్ గోపీనాథ్ గృహం.

సమయం — రాత్రి తొమ్మిది గంటలు.

గోపీనాథ్ భార్య జానకి భారతం చేతులో పట్టుకొని దీపంముందు కూర్చుండి చదువుకొంటూ ఉంటుంది.]

జానకి :

"నీ వెఱుగని యది యెయ్యది
జీవోత్తమ ధర్మగతుల తెఱగెల్లభవ
ద్భావాధీన మగుటగా
దే వలసితివి నీవు ధర్మదేవతయనగాన్"

(ఇంతలో టెన్నిస్ రాకెట్ చేతిలో పట్టుకొని టక్ టక్ మని బూడ్సులుచప్పుడు చేస్తూ గోపీనాథ్ ఇంట్లోకి వస్తాడు. జానకి పుస్తకం మడిచి అవతలపెట్టి నమ్రతతో లేచి నిల్చుంటుంది.)

గో : (ముఖం ధుమధుమ లాడించుకుంటూ) మళ్ళీ ఏదో వెధవ పురాణం తీశావే.

జా : మహాభారతమండీ. ఆరణ్య పర్వంలో సావిత్ర్యుపాఖ్యానం చదువుతున్నాను. నిజంగా ఆ మహాసాధ్వి సావిత్రీదేవి భర్త ప్రాణంకోసం ఆ యముడితో ఎట్లా పోరా...

గో : అఁ చాలు, చాలు. వెధవ అబద్ధాలు కట్టిపెట్టు. యముడనేవాడు ఒకడున్నట్టూ, వాడు. సత్యవంతుడి ప్రాణాలు తీసుకపోవడానికి వచ్చినట్టూ, సావిత్రి అత్తిణ్ణి చూచి దొంగవాడివెంటబడ్డ కొవలావాడిలాగా ఆ యముడి వెంటబడినట్టూ, ఆ యమ ముండావాడు ఆమెకు పట్టుచిక్కి కొంగిలించిన సొమ్మును దొంగ వదిలిపెట్టి పోయినట్టుగా ఆమె మొగుడి ప్రాణాలు ఆమెకు వదిలిపెట్టిపోయినట్టూ, ఇదేగాదూ కథ. ఏమిటో ఈ పురాణాల కల్పనలకు అంతులేదు. ఈ అవకతవక అసంబద్ధ పురాణాలన్నీ ఎంతో మంచివనీ, వీటిని పారాయణ చేయడంవల్ల పుట్టకొలది పుణ్యం ఒరిగి ఒళ్ళో పడుతుందని వీ ముసలమ్మో, వీ పురాణం శాస్త్రిలో చెప్తే, ఇవి ఆడవాళ్ళను భ్రమపెట్టి చాకిరీచేయించుకోడానికి మగవాళ్లు వ్రాసిన వ్రాతలని తెలుసుకోలేక నీవంటి మందబుద్ధులూ మైండ్ చెడినవాళ్లు వాటిని చదివి ధన్యులమైనా మనుకుంటూ ఉంటారు.

జా : అయితే పురాణాలన్నీ అబద్ధాలేనా?

గో : సెంటు పర్సెంటు అంతే. కాకపోతే బోలెడు జనం చుట్టూ చేరి వేయి కండ్లు కనిపెట్టి చూస్తున్నా అందర్నీ వంచించి ఉఫ్‌న ఎగిరిపోయే ప్రాణి రూపకవాయు వేమిటి, ఒకడు వచ్చి తీసుకపోవడ మేమిటి? వాడినో ఆడది చూడడ మేమిటి? చూచి వాడి వెంటపడడ మేమిటి? పడితే వాడామెకు జడిసి ప్రాణాలను వదిలి పారిపోవడ మేమిటి? ఇ దెక్కడైనా సాధ్యమేనా?

జా : మహాపతివ్రత గనుక ఆమెకు సాధ్యమైంది. సామాన్య స్త్రీకి అది సాధ్యమవుతుందని ఎవ రంటారు?

గో: అదిగో! అక్కడే ఉన్నది తెలివి తక్కువంతా. పతివ్రతా మహాత్మ్యంచేత ఒక స్త్రీ సూర్యోదయం కాకుండా అరికట్టిందనీ, ఒకామె రాళ్లు శనగలు చేసిందనీ, ఒకామె త్రిమూర్తులను పసిబాలురను చేసిందనీ, ఏవేవో అసంభవమైన గాథలన్నీ చెప్తే ఈదేశపు స్త్రీలు నిరభ్యంతరంగా నమ్ముతారు. ఇవే మాటలు ఇంగ్లండు అమెరికా వంటి పాశ్చాత్యదేశాల్లోని ఏ స్త్రీకైనా చెప్పితే ఇండియా స్త్రీలు ఇంత వెఱ్ఱివాళ్లా అని పక్కున నవ్వుతారు. ఆ దేశపు స్త్రీలలో ఎంత నాగరికత! ఎంత విజ్ఞానం! ఎంత సామర్థ్యం! ఆ దేశపు స్త్రీల బుద్ధి వైశద్యంచూచి మూఢ విశ్వాసాలతోను మూఢాచారాలతోను ఉన్న యీ దేశపు స్త్రీలనుచూస్తే ఎంతో విచారం వేస్తుంది

జా: ఏ దేశపు పద్ధతులు ఆ దేశానివి. అక్కడివి యిక్కడికి రమ్మంటే ఎట్లా వస్తాయి?

గో: రాకేమి చేస్తాయి? నేర్చుకోడంలో ఉన్నది. ఈ దేశంలోమాత్రం నాగరీకంగా ఉండేవారూ, విద్యావిజ్ఞానాల్లో పాశ్చాత్య స్త్రీలను తలదన్నేవారూ, ఎందఱులేరు? మా కాలేజీలో రీసర్చ్ కోర్సులో ఈ సంవత్సరం ఒక అమ్మాయి చేరింది. ఆ అమ్మాయి ఎంత తెలివిగలది, ఎంత జాజుకుగా ఎంత అందంగా ఉంటుంది! ఎమ్. ఎస్ సి. ఫస్టున ప్యాసైంది. రీసర్చిలోగూడా ఎంత మేధావి! ఆమె ఇంగ్లీషులో మాట్లాడుతూఉంటే చిలుకలూ కోయిలలూ కలరుతం చేస్తున్నట్లుగా ఉంటుంది. దివ్యవిపంచి నెవ్వరో మధురమంజుల స్వరంతో మీటుతున్నట్టుగా ఉంటుంది. మందహాసాంచితమైన ఆ ముఖారవిందం చూస్తే శరశ్చంద్ర చంద్రికలు విరిసినట్టు ఉంటుంది. నవ్వూ ఉన్నావు. రోజుకు బుట్టెడుపసుపు! నీట్టెడు కుంకుమ! చిట్టెడు కాటుక, ఖాళీ చేస్తూ.

జా: ఎవరి ఇష్టం వారిది. ఈ గోజావ అందఱు సీమదొరసానులలాగా ముఖాలకు పౌడర్లు బుగ్గలకు స్నోలు, పెదవులకు రంగులు వేసుకోమంటే ఎవరివల్ల నవుతుంది? కట్టు బొట్టు జుట్టు సాంప్రదాయము అన్నారు. ఎవరి దేశాచారం ప్రకారం వాళ్ళు ఉండడంలో తప్పేమున్నది?

గో: చాలు, నీ లెక్చర్ ఇక స్టాప్ చెయ్. మీ నాయన నేర్పిన పెద్దబాలశిక్ష చదువుకు తగినట్టుగానే ఉన్నది నీ లెక్చర్ గూడా, ఏమనుకుంటే ఏమి లాభం! వాళ్ల వాళ్ల ఐడియాస్‌కు తగిన వైఫ్ దొరకడం గూడా అదృష్టమే! పెద్దవాళ్ళు బుద్ధిలేకుండా చేసిన అతి బాల్యవివాహాల ఫలితంగా నావంటివా కెందరో ఈవిధంగా దుఃఖమయ జీవితం గడపటం తప్పనిసరి అవుతున్నది. ఇంతకూ విధి! విధి! అంటూ తల కొట్టుకుంటాడు.

జా: (కళ్లవెంట నీళ్ళు కారుతూ నేల జూస్తూ నిలబడి ఉంటుంది.)

గో: (భార్యవంక చురుకుగా చూస్తూ) చెప్పడం మఱచిపోయినాను. మీ నాన్న ఉత్తరం వ్రాశారు (అని ఉత్తరం ఆమె మీద విసరి పారవేస్తాడు)

జా: (నేలమీది ఉత్తరం తీసుకుంటూ) ఏమనీ?

గో: మీ నాయనమ్మ కాశీసమారాధన,

లక్షవత్తుల వ్రతమూ చేస్తుందిట, నిన్ను రమ్మని వ్రాశారు.

జా: మిమ్మల్లను రమ్మనలేదా?

గో: లా పాయింట్లు బాగా తీస్క్. ఇద్దర్నీ రమ్మన్నారు.

జా: ఇద్దరం పోదాం.

గో: నాకు తీరుబడిలేదు.

జా: అయితే ఒక్కరోజు భాగ్యానికి నేను మాత్రం పోకపోతే నేమి. సెలవుల్లో ఉభయులం పోదాం.

గో: మీ తమ్ముణ్ణి వచ్చి తీసుకపొమ్మని వ్రాశాను. వస్తాడు నీయిష్టం పో. ఉండు.

(శేష)

రంగము 7.

[ప్రదేశం - భానుమూర్తి పంతులుగారి గృహం. సమయం - సాయంత్రం నాలుగు.

హాలులో గుండ్రని బల్లచుట్టూ ఉన్న పేముకుర్చీలలో భానుమూర్తిగారు ఆయన పినతల్లి కుమారుడు మధుసూదనరావు కూర్చుండి ఉంటారు. బల్లమీద కాఫీ టిఫిన్ విడివిడిగా ఇరువురికీ పెట్టబడి ఉంటాయి. ఇరువురు టిఫిన్ తింటూ ఉంటారు.]

మ: అన్నయ్యా! వచ్చే మార్చితో అమ్మాయి రీసర్చిగూడా అయిపోతుంది.

భా: అవునురా! అమ్మాయి చదువిక పూర్తిఅయినట్లే!

మ: ఇక వివాహం సంగతి ఆలోచించాలె.

భా: (తల తడుముకుంటూ) అవునిక అదే గడ్డుసమస్య. ఏదో అమ్మాయి చాకచక్యంగా చదువుతూ క్లాసువెంబడి క్లాసు ప్యాసవుతూ ఉంటే ఉల్లాసంగా చదివించాం. ఇప్పుడు ఆమెకు అనుకూల వరుని విచారించాలె. దీపం ఎంత బాగా వెలిగేదైనా అది స్వచ్ఛమైన గాజుకుప్పెలో ఉంచినప్పుడే బాగా ప్రకాశిస్తుంది.

మ: ఇప్పుడు ఉన్నత విద్య నభ్యసించిన కన్యలకు సంబంధాలు దొరకడం చాలా కష్టంగా ఉన్నది. సాధారణంగా మన దేశంలో మగపిల్లలకు ఇరవైయేండ్లు వచ్చి రాకముందే వివాహాలౌతాయి. ఇక బాలికలకు ఉన్నత విద్య చెప్పించామంటే వాళ్లకూ ఇరవైయేళ్లు రాకమానవు. అప్పుడు వారికంటె వయస్సు మీరిన వరులు దొరకడం దుర్లభమవుతుంది.

భా: అవునదేనోయ్ వచ్చినచిక్కు.

మ: ఎవడన్నా కర్మచాలక ఒక వరుడు మన అమ్మాయికి తగిన వయస్సుకలవాడు చదువుకున్నవాడు ఉన్నాడంటే వాళ్లు ఎక్కడలేని కట్నాల ఆశతో కొండెక్కి కూర్చుంటున్నారు.

భా: అవునురా నాయనా! సోమశేఖరం గారి అబ్బాయికి పదివేల రొక్కం పదెకరాల మాగాణీ కట్నంట విన్నావా? ఇంతకు అతను చదివిన చదువేమిటి? లా! ఈ కట్నాలమూలంగా వెనకటి సదాచారాలన్నీ మంటిలో కలిసిపోయినాయి. ఏ బ్లాకు మార్కెటీరో, ఏ లంచగొండి అధికారో తేరగా వచ్చిన డబ్బుపెట్టి కోడెదూడను కొన్నట్టు పెండ్లికొడుకును కొనేస్తున్నాడు.

మ: నిజమే కాల మట్లాగే ఉన్నది. మన అమ్మమ్మ చెప్పినట్టుగా మంచి అన్నంలోకి మంచి కూర దొరకటంలేదు.

భా: నిజంగా తలిదండ్రులకు పెండ్లికొడుకులకుగూడా మానమర్యాదలు పోతున్నాయి. ఈ పెండ్లిండ్ల విషయంలో డబ్బే పావనంగా చూచుకుంటున్నారు.

మ: మన పద్మకు మంచి చదువుకున్నవాడు పెద్ద పొజిషన్లో ఉన్నవాడూ అయితే బాగా ఉంటుంది.

భా: మనకోర్కె లట్లాగే ఉంటాయి కాని అటువంటి వాడు లభించవద్దూ?

మ: ఇటువంటి సందర్భంలో భార్య ఉన్నవాడైనప్పటికీ మనం మొగ్గాలె.

భా: ఎబ్బే అదేమిపనిరా! ఒక పిల్ల కాపురం చెడగొట్టి మన పిల్ల కాపురం కూర్చుకోవడమా?

మ: అది అతని యిష్టమే అయితే మన తప్పేమున్నది? మన పిల్లకాకపోతే మరొక పిల్లను చేసుకుంటాడు. వాడు యీ భార్యయందు ఇష్టంలేదో మొర్రో అనే వాడిచేత మనం కాపురం చేయించగలమా? ఎవడి సంసారంలో ఉండే కష్టాలు వాడికి తెలుస్తాయి.

భా: అయినప్పటికీ మనం తెలిసిఉండి ఆపని చేయడం ధర్మమా?

మ: తెలిస్తే మాత్రం తప్పేమిటి అన్నయ్యా! ప్రొఫెసర్ గోపీనాథ్ ఉన్నాడే అతనికి శారదా బిల్లు సందర్భంలో పదిరెండేండ్ల వాడికి ఆరేళ్ల పిల్లనిచ్చి పెండ్లిచేశారుట. ఆమె వట్టి పల్లెటూరి పిల్ల. ఇతనేమో బాగా చదువుకున్నవాడు. ఫారెన్ వెళ్ళి పెద్దపెద్ద పరీక్షలిచ్చివచ్చిన వాడు. ఎనిమిదివందల జీతము. పెద్ద పొజిషన్లో ఉన్నాడు. ప్రిన్సిపాలుగూడా అవుతాడు. ఇతను చాలా నాగరీకుడు భార్య పల్లెటూరుది. నాగరికత తెలియదు. ఇంగ్లీషు రాదు. ఈ కాలపు ఫ్యాషన్లు తెలియవు. అందువల్ల గోపీనాథ్‌కు ఆమె అంటే ఇష్టంలేదు. మనదేశపు తలిదండ్రులు పిల్లలయెడ చేసే అన్యాయాల్ల బా[illegible]హాలు మొట్టమొదటి వంటాడు [illegible]ందుకు వాళ్లెంతైనా శిక్షార్హులంటాడతను

భా: అతని మనసులో బాధ అతను చెప్పాడు. అంతమాత్రంచేత భార్యా పరిత్యాగం చేస్తాడనుకోవడ మేమిటి?

మ: ఆ విషయం తేల్చి చెప్పాడు కనుకనే అనుకోవలసి వచ్చింది.


భా: ఎట్లా తేల్చా డేమిటి?

మ: "మావాళ్లు నాకో బండకొయ్యను కట్టారు. రోజుకు పది స్నానాలు చేయమంటే చేస్తుంది. వారానికి నాల్గు ఉపవాసాలుఉండమంటే ఉంటుంది. పొద్దెల్లా పూజలూ వ్రతాలు సాగించమంటే దివ్యంగా సాగిస్తుంది. భారత భాగవతాలు చదవమంటే విసుగులేకుండా ఎన్నిగంటలైనా చదువుతుంది. కాని నీవంటి మిత్రుడెవరైనావచ్చి గోపీనాథ్ ఉన్నాడా అంటే బదులు చెప్పకుండా వంటఇంట్లోకి దూరుతుంది. మూడేళ్లనుంచీ పోట్లాడుతున్నా, సినీమాకో నాటకానికో పోయినప్పుడు రిజర్వు సీటులో నా ప్రక్కన కూర్చొపెట్టుకుందామని. కాని నాచేత కావడం లేదు. 'అమ్మయ్యో! ఆ మగ వాళ్లలో నేను కూర్చోనం'టుంది. ఉభయులము కలిసి కారులో షికారు పోవలెనని నా సరదా. ఎంత చెప్పినా కారులో నా ప్రక్కన కూర్చోటానికి 'నాకు సిగ్గు ఎవరన్నా చూస్తారు నేను కూర్చోనం'టుంది. ఏంచెప్పను? ఈ నవీన సాంఘిక మర్యాదలే ఆమెకు తెలియవు" అని అతను వలవలలాడుతాడు. "నా విషయంలోనే గాదు ఎవరైనా స్త్రీలు యింటికివస్తే వాళ్ళను ఎట్లా ఎదుర్కొని మర్యాద చేయాలో ఆమెకు తెలియదు. వాళ్లమ్మ వాళ్లు ఏమి నేర్పించారో అదే పద్ధతి. బస్తీలో ఉన్నామని ఏ భాషను నేర్చుకుందామనిలేదు. ఏ లేడీసుక్లబ్బుకు వెళ్లుదామనిలేదు. ఇరవైరెండేండ్ల యువతి ఇంత సనాతనంగా ఉంటే ఏమి చేయాలో చెప్పండి" అంటాడు. "అందువల్ల నన్నే దైవంగా కొలుస్తున్నప్పటికీ ఆమెయందు నాకు రక్తిలేకుండా, ఉన్న" దంటాడు. వీలైతే మరోపిల్లను చేసుకుందామని ఉన్నదనిగూడా కచ్చితంగా చెప్పాడు. అంతే కాకుండా పద్మ మీకు దగ్గరబంధువని విన్నానే అన్నాడు. అవును ఆమె తండ్రి నాకు పెదతండ్రి కుమారుడన్నాను. ఆమె

(30-వ పేజీ చూడండి)



పావురాల జంట



—ఫోటో: వి. వి. ఎమ్. ఈశ్వరబాబు, (మద్రాసు).

లేసర్ఫీ ఈరోజేటితో అయిపోతున్నదిగదా వివాహం చేస్తారా అన్నాడు చేయవచ్చు నన్నాను. అయితే ఈ విషయంలో మీరు నాకు కొంచెం హెల్పు చేయాలన్నాడు.

భా: మధూ! అయన చెప్పినమాటలను బట్టిచూస్తే ఆ అమ్మాయి చాలా ఉత్తమురాలుగా కనిపిస్తున్నది. కాకపోతే కొంచెం వెనుకచూపులేని పట్టుదల ఉన్నట్టు తోస్తున్నది. అంతమాత్రంచేత అటువంటి పరమసాధ్వి కాపురం మన విఙ్ఞకోసం పాడు చేయడం దోషంకదా.

మ: అతనికి ఆ భార్యయందు ఇష్టం లేకపోయినతరువాత ఎవర్తనో ఒకర్తను పెండ్లాడితీరుతాడు. ఆ నూతన వధువుకు ఈ సవతిపొత్తు ఇష్టంలేక పోతుంది. అప్పుడీమె విసుస్తూ పుట్టింటికి పోవడం తప్పనిసరి కావచ్చునుగదా. మన పద్మ అయితే ఆమెకేమి అవాంతరం రాకుండా సామరస్యంతో వర్తించి ఆమెను రక్షించవచ్చు. అది ఆ అమ్మాయికి సహాయం చేయడమే అవుతుంది గాని అన్యాయం చేయడం కాదుగదా.

భా: ఈ సాంసారిక వ్యవహారాల్లో ఏదీ నిర్ణయించి చెప్పలేమురా.

మ: సరే ఆమాట అట్లా ఉంచండి ఒకమాటు గోపీనాథ్ మనయింటికి రావలెనని ఉద్దేశిస్తున్నాడు. మీకు అభ్యంతరం లేకపోతే పిలుచుకువస్తాను.

భా: వస్తే తప్పేమున్నది అట్లాగే పిలుచుకురా.

మ: రేపు ఆదివారం పిలుచుకు రమ్మంటావా?

భా: పిలుచుకురా. అమ్మాయికూడా ఇంట్లోనే ఉంటుందిగా. (తెర)

రంగము 8.

[ప్రదేశము - చౌదరి గది. సమయం సాయంత్రం ఆరు. రజాక్, చౌదరి కూర్చుండి ఉంటారు. లీల లోపలికి వస్తూఉంటుంది. లీల చాల ఫాషనబుల్ గా ఉంటుంది. లేత నీలం జార్జెటు చీర కట్టుకొని అదే రంగు జాకెట్టు తొడుక్కొంటుంది. జుట్టు బాగా ఎగదువ్వి రెండో మూడో పాయలు అల్లుకొని రిబ్బను ముడివేసుకొని ఉంటుంది. ముఖమున పౌడరు పెదవులకు గోళ్ళకు రంగువేసుకొని ఉంటుంది. ఒకచేతిని గడియారము చెవికి లోలాకులు మెడలో ఒక పేట గొలుసు ఉంటుంది. కాళ్లకు ఎత్తు మడమల బూట్సులు వేసుకొని ఉంటుంది.]

చౌ: లీలా! రేపు మంచి స్ట్రైక్ చేయబోతున్నాం. కాలేజీలూ, హైస్కూళ్ళూ, మిడిల్ స్కూళ్ళూ, ఎలిమెంటరీస్కూళ్ళూ అన్నీ బంద్. ఒక్కర్నిగూడా హాజరు కానియ్యగూడదు. తెలుసునా? గరల్సును కాలేజీకి రాకుండా చేసేభారం నీది.

లీ: ఎందుకుటా ఈ గొడవంతా?

ర: ఏదో ఊళ్ళో; ఎక్కడో స్కూల్లో, ఎవరో మాష్టారు ఎవడో కుర్రాడిని ఏదో మాట ఎందుకో అన్నారుట. అందుకుటా ఈ స్ట్రైక్.

లీ: (పకపకా నవ్వి) అదేమిటి? ఏమిటో ఆలోచించకుండానే?

ర: ఆలోచన మాష్టర్ల కుండాలె, అధికార్ల కుండాలె. మన కెందుకూ?

చౌ: అరే! ఫూల్ స్ట్రైక్ గౌరవమంతా పోయేటట్టు అట్లా మాట్లాడుతావేం? ఒక స్టూడెంటు నంటే అందర్నీ అన్నట్టు కాదూ? మనం విద్యార్థిసంఘాలు స్థాపించుకొన్న దెందుకు? మన విద్యార్థులలో ఎవరికి ఎట్టి కష్టనష్టాలు అవమానాలు కలుగకుండా ఆదుకొనేందుకేగా? పూర్వం మాష్టర్లు పిల్లల విషయంలో ఎంత కఠినంగా ఉండేవారు? ప్రమోషన్లలో సెలెక్షన్లలో వారు ఆడిందే ఆటగా ఉండేదిగాదూ? డిటెన్షన్ విధానం మన విద్యార్థుల ఆందోళన లేకపోతే రద్దయ్యేదేనా? ప్రభుత్వం కళ్ళు తెరిపించింది మనమేగా?

ర: అవునోయ్ భాయ్! వారిని మంచి అదుపులోకి మనమే తెచ్చామంటావ్.

లీ: (పెద్దగా నవ్వుతూ) మనం వారి అదుపులో ఉండటం పోయింది.

ర: ఏనాడో పోయింది. ఇప్పుడు మార్కులు బొత్తిగా రానివాడిని ఫస్టున ప్యాసుచేస్తేనే మాష్టర్ల మాట దక్కేది.

లీ: అయినదానికీ కానిదానికీ ఏమిటో ఈ స్ట్రైక్సు. ఈ స్ట్రైక్సులో నాకు న్యాయం కనిపించడం లేదు.

చౌ: అవును నీ కెందుకు కనిపిస్తుంది తల్లీ! మీరు ఎంత వ్రాయకపోయినా! ఎంత చదవకపోయినా ఫస్టే తప్పించరాయెను? పైగా చదవడంలో, వ్రాయడంలో, కూర్చోడంలో, నుంచోడంలో, పరీక్షలు చేయడంలో మార్కులు దిద్దడంలో, అన్నిట్లో మీ గరల్సుకు సెపరేటు వసతులే! ఇన్ని వసతులుండీ ఇంకా తప్పారా, వారిని తప్పకుండా పైక్లాసులో వేసుకోవలసిందని మరో పెద్ద వసతాయెను. ఇన్ని ప్రత్యేక సౌకర్యాలున్న మీకు స్టూడెంట్ల కష్టాలేమి తెలుస్తాయి?

లీ: మాకు ప్రత్యేక సౌకర్యా లెందుకు? కష్టపడి చదువుతాం. ప్యాసవుతాం. మీవలె సంవత్సరమంతా హక్కులనీ అధికారాలనీ స్ట్రైక్ లు చేస్తూ ఫ్రీగా తిరిగి పరీక్షలవగానే పేపర్లు ఔటుచేయడం కాపీలు కొట్టడమూ ఆపైన మార్కులకోసం ఎక్కడెక్కడకు పేపర్లు వెళ్ళినాయో జాడలు పట్టడం వేటాడటం—ఒకటా మహానుభావులు! స్వశక్తిమీద ఆధారపడకుండా పిచ్చి పనులు చేస్తే ఇంతే మరి.

చౌ: నీ ధర్మపన్నాలు కట్టిపెట్టు. నీవలె సెపరేటు ఏర్పాట్లుంటే, మేమూ మడిగట్టుకునే కూర్చుందుము. (దుడుకుగా) ఏమయినా సరే రేపు కాలేజీకి వచ్చావా దయతలచం. నీవు రాకపోవడమేగాదు. ఎవరూ రేపు కాలేజీకి రావద్దని గరల్సుతో గట్టిగా చెప్పాలె.

[ఇంతలో ఉస్సురస్సురంటూ ప్రవేశం గోపాలరావు.]

చౌ: ఏమిరా చాలా అలిసినట్టున్నావు! మనసేనకంతా చెప్పావా? ఏమంటున్నారు?

గో: (నెత్తికొట్టుకొంటూ) ఏమంటున్నారు! ఒకడు ఏటికి దీస్తే ఒకడు కోటికి తీస్తున్నాడు. ఇటువంటి వెర్రి మూకని పెట్టుకొని స్ట్రైకులు చేయించినంత న్యూసెన్సు ఇంకోటి లేదనుకో. ఈ సమ్మె తత్వమంతా ఒక్కొక్కడి బుర్రకు ఎక్కించే టప్పటికి తలప్రాణం తోకకు వస్తున్నది.

ర: అరే! నీవంటే ఎవరో విద్యార్థినాయకుడు వచ్చి రెండుమాటలు చెప్పంగానే ఇట్టే తలకు పట్టించుకొని తందనాలు తొక్కుతున్నావు. అసలే వేడినెత్తురుగల యువక వీరుడివి. ఆ నెత్తురు సలసలా మరిగించాడు ఆలీడర్. అరె ఈ వేడి కెట్లా తట్టుకుంటున్నావోయ్ భాయ్.

చౌ: గోపాల్! ఈ రజాక్ సాహేబుకు స్ట్రైకంటే యిష్టంలేనట్టున్నది ఇందాకటినుంచి మహా హేళనగా మాట్లాడుతున్నాడు.

గో: ఏమిరా! నీకు ఇష్టంలేదుట్రా! నిజం చెప్పు (అని చెవి పట్టుకోబోతాడు.)

ర: ఇష్టమోయ్! ఇష్టం. ఇష్టం. ముమ్మాటికీ యిష్టం.

గో: ఊఁ సరేలే. లీలా రేపు మనకాలేజీ గరల్సెవరు కాలేజీలో అడుగు పెట్టకుండా చూడాలె.

లీ: నన్నడుగు పెట్టవద్దంటే పెట్టను ఇతల సంగతి నన్నడగబోకండి
గో. మీ రగల్ను సంగతి నిన్నడక్క పోతే మరెవ్వరి నడగమంటావు? నీకు మరి కొందఱు గరల్సును తోడిస్తాము
చో: పద్మనుగూడా రానీయబోకు.
లీ: అబ్బో ఆ శాంత గంభీరమానముద్రాలంకృత సుందర కన్యారత్నమును వారించుట నా తరంబు గాదు

★ పద్మ ★

ఈ తరంబుగాకున్న కరంబుబట్టిరైన
తరణంబులకు ప్రణమిల్లిరైన

లీ: (కోపంతో) ఛీ! నువ్వే ప్రణమిల్లు.

ర: నాకేమి పట్టింది. స్త్రైక్ శాస్త్రంలో మహాత్ముల నిర్వచనం వక్కాణించాను.

గో: అబ్బా! ఏమిటి ఈ గొడవ. మన కనేక పనులున్నాయి. వాదులాడక పోదాం పదండి. రేపు ప్రొద్దున ప్రొసెషన్‌కు అట్టలు జండాలు ఎన్నో తయారుచెయ్యాలి. రజాక్!

ర: జీంభాయ్.

గో: మనమందఱం ఐకమత్యం గా ఉంటేనేగాదూ పని జరిగేది?

ర: ఎవరు కాదన్నారు?

లీ: నీవే.

గో: అబ్బా! లీలా! ఊరుకో పోదాం పద. (అందఱు పోవుచుండగా తెర)

రంగము 8.

[ప్రదేశం—భానుమూర్తిగారి కచ్చేరి చావడి. సమయం—సాయంత్రం నాల్గు గంటలు. హాలులో నడుమ గుండ్రని టేబుల్ దానిచుట్టు నాల్గు పేము కుర్చీలు ఉంటాయి. ముచ్చటైన అల్లిక గుడ్డలతో టేబులు, కుర్చీలు సింహద్వారము లోపలి ద్వారము చక్కగా అలంకరింపబడి ఉంటుంది. బల్లపై పువ్వులమర్చిన వాజు ఉంటుంది. భానుమూర్తిగారు ఒక కుర్చీలో కూర్చుండి ఉంటారు]

భా: పద్మా! నాల్గుగంటలైంది. కాఫీటిఫిన్ సిద్ధమైందేమో మీ అమ్మను కనుక్కో!

ప: (లోపల ఇంట్లోనుంచి వచ్చి) సిద్ధమైందండి.

భా: అదిగో! కారు ఆగిన చప్పుడైంది ప్రొఫెసర్ గారు మధుసూదనూ వస్తున్నట్టున్నారు. (అని కుర్చీలోనుంచి లేచి వాళ్ళకు ఎదురుగాబోయి గోపీనాధ్ మధుసూదనరావులను లోనికి తోడ్కొనివచ్చి కుర్చీలమీద ఆసీనులను జేస్తాడు)

భా: మధూ! మీవదినె, అమ్మాయి ఏమి చేస్తున్నారో చూడు.

మ: (లేచి ద్వారందాకాపోయి) ఇదిగో! అమ్మాయి వస్తూనేఉన్నది. అంటూ (వచ్చి కుర్చీమీద కూర్చుంటాడు)

ప: (కాఫీ టిఫిన్ ట్రేలోపెట్టి తీసుకొనివచ్చి వేరు వేరుగా ముగ్గురి ముందు పెట్టి వెళ్ళుతుంది.)

భా: (చిరునవ్వుతో) మా ఇంట్లో ఎక్కువమంది నౌకర్లు లేరండీ! వీడో ఛండాళ్ దార్లం. అంతా సొంతకమతమే.

గో: దానికేమిలెండి ఇప్పుడు సర్వెంట్సును పెట్టుకుందామన్నా దొరకడం లేదు. అందఱికీ తమకు దాము చేసుకోవడమే కర్తవ్యంగా ఉన్నది.

భా: (గోపీనాథ్‌ను చూచి) టిఫిన్ తీసుకోండి.

గో: ఎందుకండీ! ఇంటివద్ద కాఫీ టిఫిన్ తీసుకొనే వచ్చాను.

భా: ఆఁ పరవాలేదు. పెద్దపెద్దగా చేసిన వేవీ లేవులెండి...మధూ కానీ.

మ: పద్మగూడా టిఫిన్ తీసుకోదూ.

ప: నాకిప్పు డవసరం లేదు బాబాయి.

భా: అవసరమేమిటమ్మా! నీవుగూడా ఇటువచ్చి కూర్చో. (అని తన ప్రక్కనున్న కుర్చీ చూపిస్తారు.) పద్మ (కాఫీ టిఫిన్ పళ్ళెములో పెట్టుకొనివచ్చి తండ్రి ప్రక్క కుర్చీలో కూర్చుంటుంది.)

భా: ప్రొఫెసర్ గారు ముందు స్వీట్సు తీసుకోండి.

గో: (ప్లేటువంక చూచి) అబ్బో! స్వీట్సు హాట్సు చాలా తయారు చేశారే ఇవన్నీ ఇంట్లో చేసినవే నాండి?

భా: అవునండీ! కాఫీ హోటల్సులో డాల్డా వాడుతారని మేము వానిని కొనం. మా అమ్మాయి పిండివంటలు చక్కగా చేస్తుంది.

గో: మీ అమ్మాయి సైన్సులోనే కాకుండా డొమెస్టిక్ సైన్సులోగూడా ఎక్స్‌పర్టన్నమాట.

మ: అవును. ఆమె చదువుకోవలసినది అయినతరువాత గృహకృత్యాల్లోను వంటపనుల్లోను వాళ్ళమ్మకు సహాయం చేస్తుంది. ఇంట్లో ఉన్న రోజున మధ్యాహ్నం కాఫీ టిఫిన్ డ్యూటి ఆమెదే.

ప: (సిగ్గుతో నమ్రవదనయై) బాబాయి ఎక్కువగా చెప్పేస్తున్నారు.

మ: లేదమ్మా! నిత్యం నీవుచేసే పనే చెప్పుతున్నాను.

భా: (ప్రొఫెసర్ వంక చూచి) మీ ఇంట్లో అన్నీ కుక్ చేస్తాడు కాబోలు.

గో: అవునండీ వాడెంత పాడుగా చేసినా, వాడు పెట్టినదే భిక్షమూను. మా ఆవిడకు సున్నితమైన పిండివంటలు వగైరాలు చేయడం చేతగాదు.

భా: వంటవాడుండగా ఆమె చేయి కాల్చుకోవడ మెందుకులెండి.

గో: స్వయంగా చేయలేకపోయినా వంటవాడికి చెప్పి చేయించడం గూడా నేర్వ్చ. అదీ చేతగాదు మా ఆవిడకు. అందువల్లనే సంసారమంటే నాకు విరక్తి కలుగుతున్నది. నిజంగా అనుకూలవతియైన భార్య లేనివానికన్నీ వెలితే.

భా: మీ భార్య వయస్సెంత?

గో: ఇరవైరెండు.

భా: ఇంకా చిన్నతనమే. మీరంటే ప్రేమ లేదా?

గో: ప్రేమంటే ఏమిటో ఆమెకు తెలియదు. నన్ను పరదైవతంగా కొలుస్తుంది.

భా: మంచి యోగ్యురాలన్నమాట. చదువు రాదా?

గో: తెలుగు చదువు బాగా వచ్చును. భారత భాగవతాలు బాగా చదువుతుంది.

భా: ఇక నేమి, బాగా చదువుకున్నది కూడాను.

గో: అవును కానీండి. ఇంగ్లీషు రాదు. నాగరికత తెలియదు సోషల్‌గా ఉండమంటే ఉండదు. జాతిమత కుల భేదాలపట్ల మహా పట్టింపు.

భా: బస్తీవాళ్ళ బురిడీలు ఆమెకు తెలియవుగా. ఈ నటన ఇంకా నేర్చుకోలేదు కాబోలు.

గో: నేను అందరితో భోజనాలు ఫలహారాలు చేస్తూఉంటానని ఆమెకు కోపం. కాని పైకి ఏమీ అనదు. నేనంటే ఆమెకు మహాభయం. ఈ ఊరి లేడీస్ రిక్రియేషన్ క్లబ్బులో మెంబరుగా చేర్పించి ప్రతి నెల చందా కట్టుతున్నా. కాని ఆ క్లబ్బు ఎటువంటిదో ఆమె ఒక్కమాటు చూచినపాపాన పోలేదు. మొన్న యీ వూళ్ళో బ్రహ్మాండమైన మహిళాసభ జరిగిందిగదా. మా ప్రొఫెసర్ల భార్యలంతా వెళ్లారు. మా ఆవిడ మాత్రం పంజరంలో పక్షిలాగా ఇంట్లోనే కూర్చున్నది. దేనిలోనూ మనిషి యాక్టివుగా ఉండకపోతే ఏమి సరదాగా ఉంటుంది చెప్పండి?

భా: ఏదో అలవాటుండాలె దేనికీని. వాళ్ల ఊళ్ళో ఇటువంటివి లేకపోవడంచేత క్రొత్తగా ఉంటుంది కాబోలు.

గో: మొదటినుండి అలవాటు లేనిమాట నిజమే అనుకోండి. చెప్పితే వినాలె. చూచి నేర్చుకోవాలె. ఏమీ లేకపోతే ఎట్లా?

భా: క్రమంగా ఆమే నేర్చుకుంటుంది.

గో: ఏమో నేను నమ్మను. ఆ మనిషిలో మార్పు లేదు. అందువల్లనే నాకు జీవితం మీద విరక్తి పుట్టుతున్నది. నా లైఫ్ బాగా ఉండాలంటే ఇంకో మ్యారేజ్ చేసు

కోవాలె. అంతే ఇంకోమార్గం కన్పించడం లేదు.

భా: తొందరపడకండి.

ప: ఆమెగారు ఊరిలో ఉన్నారా?

గో: ఉన్నది.

ప: నాకు మీరొకవరం ఇస్తారా?

గో: ఏమిటది?

ప: నేను రోజూ ఆరుగంటలకు మీ యింటికి వస్తాను.

గో: తప్పకుండా రావచ్చును.

ప: ఆరుమాసాలతర్వాతగూడా మీ సతీమణి ఇప్పటిలాగే ఉంటే, మీరు మళ్ళీ పెండ్లి చేసుకోవచ్చును. బాహ్యమైన నవనాగరికతా, ఆడంబరం లేదని అంతఃశుద్ధి గల ఒకసాధ్వి జీవితం దుఃఖభాజనం చేయడం చాలా అన్యాయం.

భా: ఇటీవల చాలామంది యువకులు ఇదే పొరబాటు చేస్తున్నారు.

మ: మాపద్మ సాంగత్యంవల్ల మీరుకోరిన విద్యా నాగరికతలు ఆమెగారికి అలవడచ్చు ననుకుంటాను.

గో: అది అంత సులభమైన పని అని నేను అనుకోను.

ప: ఆరుమాసాలేగదా నేను కోరినది.

గో: నీ ప్రయత్నానికి నేను అడ్డురాను.

ప: థ్యాంక్సు.

మ: అమ్మాయి! మంచి కాఫీ టిఫిన్ ఇచ్చావు. ఒక శ్రావ్యమైనగీత మేదైనా వినిపిస్తివా ఆహ్లాదంగా ఉంటుంది.

భా: అమ్మాయి! చక్కని కృతి యేదైనా పాడు. (పద్మ లోనికివెళ్లి తంబురా తెచ్చుకొని ఆ వాయిద్యంతో రెండు త్యాగరాజు కీర్తనలు పాడుతుంది)

గో: పద్మ! నీసంగీతం ఎంతో శ్రావ్యంగా ఉన్నది. సంతోషం. మధుసూదనరావు గారు వెళ్లుదామా?

మ: ఆఁ (అని లేస్తాడు)

గో: (లేచి భానుమూర్తిగారివద్దకు వెళ్ళి చేతులు జోడించి) పంతులుగారు నమస్కారము. నేటి మన సమావేశం మధుర స్వప్నంవలె జ్ఞాపకం వస్తూ ఉంటుంది. వెళ్ళివస్తా.

మ: అన్నయ్యా! నేను వెళ్లివస్తా. (మధుసూదనరావు, గోపీనాథ్ లేచి బయటికి వెళ్లుతారు. భానుమూర్తిగారు, పద్మ వారి వెంటనే నడిచి వాకిలిదాకా పంపి లోపలికి వస్తారు.)

సరస్వతమ్మ: (చిఱ్ఱుబుస్సుమంటూ కోపంతో హాలులోకి వచ్చి) పెండ్లి బేరానికి వచ్చినవారితో మంచిమాటలే ఆడారు.

భా: ఏం? మామాటలలో తప్పే లేమి ఉన్నాయి?

స: పెండ్లి సంబంధానికి వచ్చినవారితో వధూవరుల అంగీకారాలేమిటో, కట్నకానుకలేమిటో, పెండ్లిముహూర్తాలేమిటో, అవి విచారించుకోవాలెగాని, వెనుకటి భార్యా మంచిచెడ్డల మాట మీకెందుకు?

భా: అవును. ఆ పిల్లను ఎందుకు వదిలేస్తున్నాడో కనుక్కోవద్దూ? ఒకవేళ నిర్హేతుకంగా వదిలిపెట్టుతున్నాడేమో!

స: ఆ మంచిచెడ్డ లాయన చూచుకోవాలె.

భా: అన్యాయంగా ఒక పిల్ల కాపురం చెడగొట్టితే ఆ దోషం మనకు కాదూ?

స: ఈ ధర్మప్రశ్నాలు వల్లిస్తుంటే మీరు కొమార్తె పెండ్లిచేసినట్లే. చక్కగా సీమకు గూడా వెళ్ళి పెద్దచదువు చదువుకున్నవాడు; నెలకు ఏడెనిమిది వందలు జీతం తెస్తున్నవాడు; ఇరవైఏడేండ్లు నిండని చిన్నవాడు. ఇంటికివచ్చి మీ పిల్లను నా కివ్వండని అడిగితే వెంటనే యిస్తామనవలెనా? ఈ విధంగా ఆయన పెద్దపెండ్లాము యోగక్షేమాలు విచారించి పంపాలెనా?

భా: ఏమో ఆ అమ్మాయి కాపురం చెడగొట్టి మనఅమ్మాయి పెండ్లిచేయడం నాకు ధర్మంగా తోచలేదు.

స: ఆ అమ్మాయి కాపురం మనం చెడగొట్టిన దేమున్నది? ఆయనంతట ఆయన ఆ భార్య నాకు వద్దని ఇతరత్రా పెండ్లి చేసుకుంటానని నిశ్చయించుకొని వచ్చాడు. దానికి మనమేమి చేస్తాము? మనమేమన్నా నీవు 'ఆ భార్యను వదిలిపెట్టవయ్యా మా పిల్లను ఇస్తామని' చెప్పామా. పైగా ఆరుమాసాలపాటు రోజూ మీ యింటికి వస్తావంటుందేమిటి పద్మ?

భా: ఎందుకమ్మ అట్లా చెప్పావు?

ప: ఆమెకు ఇంగ్లీషు రాదనీ, నాగరికత తెలియదనీ ఆయన బాధపడుతుంటేను ఆ రెండూ ఆమెకు నేర్పి ఆమె సంసారం కుదటపడేదామని.

స: అవ్వ! (అని చేతితో నోరుకొట్టుకొని) కొంపకు వేరే చిచ్చు ముట్టించుకోనక్కరలేదు. యుక్తవయస్సు వచ్చిన పిల్ల రోజూ ఆ ప్రొఫెసర్ ఇంటికి వెళ్లుతుంటే లోక మేమంటుంది? లోకులు కాకులంటారుగదా. ఇది కాకపోతే మరో సంబంధమైనా కుదరాలా?

భా: అమ్మాయి సద్భావం తెలియకుండా అరుస్తావెందుకు?

స: మీవంటివాళ్ళు ఊళ్ళో ఉండటానికి పనికిరారు ఏ అడవుల్లోనో, కొండగుహల్లోనో, ఏ ఋష్యాశ్రమాల్లోనో వుండవలసినవాళ్ళు మీరు! మీ మనసులో ఉండే మంచి యెవరికి తెలుస్తుంది? తాడిచెట్టు క్రింద నీళ్లు త్రాగితే కల్లు త్రాగారంటుంది లోకం! తన అన్నం తాను తిని తన బట్ట తాను కట్టుకొని లోకానికి భయపడమని సామెత.

భా: అన్యాయంగా అంటే వాళ్ళ పాపం వాళ్లదే. నిజం నిలకడమీద తెలుస్తుంది.

స: మీకు చెప్పలేను.

భా: నీవు ఊరుకో.

స: అయ్యో! ఇంత చదువు చెప్పించి బిడ్డను అన్యాయంచేస్తుంటే ఎట్లా చూస్తూ ఊరుకొనేది. పిల్లకు తెలియకపోతే ఆ తల్లి కన్నా తెలియదా అని లోకులు నన్నే అంటారు. ఏమి చేయను (అని కళ్లనీళ్ళు పెట్టుకుంటూ) పద్మ! నీకుగూడా మతిలేకపోతే ఏమి మొత్తుకోను చెప్పు?

ప: అమ్మ! భయంలేదు. కొన్నిరోజులు వెళ్ళిన తరువాత ఆమే మన యింటికి వచ్చే ఏర్పాటుచేస్తాను. ఒక భార్య నచ్చలేదని అంత సులభంగా వదిలిపెట్టిన పెద్దమనిషి మనలను బాగా చూస్తాడని నమ్మకమేమిటి? భార్య అంటే అర్ధాంగి అనీ యావజ్జీవితం తనకు సమర్పించుకొన్న వ్యక్తి అనీ ఆయనకు తోచకపోయె. మరేమీ తొందరలేదు నిదానంగా ఉండు. నాకుమాత్రం తెలియదూ?

స: ఏమో తల్లీ, నీకున్న నిబ్బరం నాకు లేదు

ప: భయంలేదు. పద. ఇంట్లో సందెపనులన్నీ అట్టే ఉండిపోయినాయి. చెరో పని చేదాము.

(సరస్వతమ్మ, పద్మ లోపలికి వెళ్లుతారు)

[తెర.]

రంగము 10.

[ప్రదేశం—భానుమూర్తి పంతులుగారి గృహం. సమయం- సాయంత్రంఆరుగంటలు. భానుమూర్తి పంతులుగారు వరండాలో పడకకుర్చీలో కూర్చుండి ఉండగా మధుసూదనరావు వస్తాడు.]

భా: మధూ ఏమిటి విశేషాలు?

మ: శేషగిరిరావుగారు చిన్న ఒకమాట చెప్పారు.

భా: ఏమిమాట?

మ: వారి వదినెగారి కుమారుడున్నాడట. అతనికి పద్మను ఇస్తారా అని అడిగారు. అతను ఇక్కడే చదువుకున్న రోజుల్లో

★ పద్మ ★

పద్మగూడా ఎరుగున్నదట. వాళ్లి రాధకు, పద్మకు పాఠాలు చెప్పేవాడుట.

భా: అవునురా ఆ అబ్బాయినిగురించి విశ్వేశ్వరమ్మగారుగూడా మీ వదినెతో చెప్పారుట.

మ: పిల్లవాడు చాలా బుద్ధిమంతుడట. ఆనర్సు ప్యాసైనాడట. ఆస్తిగూడా ఉన్నదట. అతనొక్కడే పిల్లవాడట ఇంకా ఆడపిల్లలు మగపిల్లలుగూడా లేరట. అతని తండ్రి గొప్ప ఉద్యోగంచేసి చనిపోయినారట. కట్నం పుచ్చుకోడట.

భా: యుక్తవయస్సు వచ్చిన పిల్లల విషయంలో మన పెత్తన మేమున్నది? అమ్మాయి అంగీకరిస్తే మనం ఆమోదిద్దాము.

మ: అవును అమ్మాయినే కనుక్కుందాము.

భా: ఇదిగో ఏమి చేస్తున్నావు

ప: (లోపలినుంచి ఓయి అంటూవచ్చి) ఎందుకు పిలుస్తున్నారు?

భా: అమ్మాయి యెక్కడికి వెళ్లింది.

ప: ప్రక్కయింటికి పేరంటానికి వెళ్ళింది.

భా: మధు ఏదో చెప్పుతున్నాడు విను.

ప: ఏమిటయ్యా!

మ: అమ్మాయికి సంబంధం వచ్చింది.

ప: ఎక్కడ.

మ: విశ్వేశ్వరమ్మగారి అక్కకొమారుడు. ఆమె నీతో చెప్పిందిటగా.

ప: (మాటి అయిష్టంగా త్రిప్పుతూ) ఆఁ చెప్పిందిలే!

మ: ఏం చప్పరిస్తున్నావు. బాగాలేదా?

ప: నిక్షేపంవంటి సంబంధం వస్తే అన్నదమ్ములిద్దరు చిట్లగొట్టంగా ఇప్పుడిది దొరికిందా?

మ: దీనికేమి? ఇతను చదువుకున్నవాడు. ఆస్తిపరుడు. చక్కనివాడు. సౌమ్యుడు.

ప: ఇక నేమి వరిగింది. ఎక్కడో పల్లెటూళ్లో మట్టుకుదొడ్లు ఊడుస్తున్నాడటగా.

మ: అన్నయ్యా! వదినెకు ఏ ఐ. సి. యస్సో అల్లుడు కావాలెనని ఉన్నది. ఆమెకిదేమి నచ్చుతుంది.

ప: కాకపోతే అడుక్కుతినే వాడికియ్యాలనని ఉంటుందయ్యా! మాకుమాత్రం ఏ పదిమంది ఉన్నారు? ఎటుచూచినా ఆవిడ ఒక్కతె, ఏదో చక్కగా ఇంత ఉద్యోగప్రాయలో ఉన్నవాడికిస్తే పిల్ల సుఖపడుతుందని నా ఆశ. అయినా నాదే [illegible]

అదిగో! వస్తున్నది ఆమెనే అడగండి.

[ఇంతలో పద్మ వస్తుంది]

మ: ఏమి అమ్మాయి! ప్రొఫెసర్ గారి భార్య విద్యానాగరికత లెట్లా ఉన్నాయి? ఎంతలోకి వచ్చారు?

ప: చాలావరకు పూర్తైంది బాబాయి. ఆమె చాలా తెలివిగలది. ఏది చెప్పినా క్షణంలో నేర్చుకుంటున్నది. ఇంగ్లీషులో మాట్లాడటంగూడా నేర్చుకుంటున్నది. ఒక మాటు ప్రొఫెసర్ గారి ఇంటికివెళ్ళితివా, నా కృషి నీకు తెలిసిపోతుంది.

మ: పోనీ అమ్మా! నీ పుణ్యాన ఆమె సంసారం చక్కబరిచావు అంటే చాలు నీ కెంతైనా పుణ్యముంటుంది. అది సరే, ఒకమాట!

ప: ఏమిటది.

మ: శేషగిరిరావుగారి వదినెగారి కుమారుడున్నాడట. అతనిని నీవుగూడా ఎరుగుదువటగా.

ప: చిన్నప్పుడు రాధకోసం వాళ్ళ ఇంటికి వెళ్ళినప్పుడు.

మ: ఆఁ చూచిఉంటావు. అతనే అతనూ ఆనర్సు ప్యాసైనాడు. చక్కనివాడు. చిన్నవాడు. ఆదర్శప్రాయమైన యువకుడు కట్నం కానికలు పుచ్చుకోడు. అయితే ఉద్యోగప్రాయలో వాడు కాడు. దేశాభిమాని.

ప: దేశాభిమానం ఎవరికక్కరలేదు.

మ: కాంగ్రెసు అనుచారుడు.

ప: కాంగ్రెసంటే అభిమానం లేనివారెవరు?

మ: మహాత్ముని అనుచరుడు.

ప: లోకైకపూజ్యుడైన మహాత్మునకు అనుచరుడగుట మెచ్చతగినదేగా?

మ: గ్రామపునరుద్ధరణ అతని కభిమాన విషయం.

ప: నేడు ప్రజానాయకులెల్లరు వాంఛించుచున్న దదియేగదా.

మ: కద్దరు చీరెలకు కలువుండడు.

ప: అంతకంటె పవిత్రమైన వస్త్రమున్నదా అమ్మా!

మ: అదీ సొంతంగా వడికి నేయించుకోవాలె నేమో!

ప: అందరు ఆపనే చేస్తే మనకీ వస్త్రదారిద్ర్యమే లేకపోవును.

మ: హరిజనవాడలో వీధులే ఊడ్చమంటాడో! అనాథ బాలికల సంరక్షణే చేయమంటాడో!

ప: ప్రజాక్షేమంకొఱకు ఏది చేసినా తప్పు లేదు.

మ: జానపదులతో కలిసి పూరికొంపల్లో ఉండి జొన్నన్నం గోంగూరే తినాలో, రాగిఅంబలే త్రాగాలో!

ప: అమ్మా! ఈపాటికే అధిక్షేపిస్తున్నావు. కలువులు ఉరిమిచూస్తున్న యీ రోజుల్లో అది దొరకడమూ భాగ్యమే.

మ: ఊళ్లవెంట దిరిగి ప్రచారమే చేయమంటాడో! శాసనోల్లంఘనంచేసి జైలుకే నడవమంటాడో!

ప: దేశసౌభాగ్యంకోసం, ప్రజాక్షేమంకోసం మనకంటె అనేకరెట్లు సంపన్నులైనవారే నానా కష్టాలు పడుతున్నారు. వారిలో మనమూ ఒకళ్లు కావడం భాగ్యమేగా. అయినా ఇక ఆ భయమేమున్నదీ? మనకు స్వరాజ్యం వచ్చిందిగా. మనకా కష్టాలు ఇంకా ఎందుకుంటాయి?

మ: ఇక నేమయ్యా! మీ అమ్మాయి అన్నిటికి ఒప్పుకుంటున్నది. ఈమెకైనా దేశం పిచ్చి తక్కువ లేదుతే. అతనికి సరిపోతుంది.

మ: అమ్మాయి. ఇవి పరిహాసపు ప్రసంగాలు గావు. నీ సమ్మతి త్రికరణశుద్ధిగా తెల్పాలె.

ప: త్రికరణశుద్ధిగానే తెల్పుతున్నాను బాబాయి.

భా: అమ్మాయి ఒప్పుకుంటే నాకూ సమ్మతమే. మన అంగీకారం వారికి తెల్పవచ్చును కాని మ్యారేజ్ సెటిలయ్యేముందు వధూవరులు ఒకమాటు చూచుకుంటే బాగా ఉంటుందేమో!

మ: అట్లాగే కానిస్తాము. పద్మా! ఆయన్ని పిలిపించమని చెప్పనా?

ప: నేను చూడవలసిన అవసరం మాత్రం లేదు.

మ: సరి నీకు అవసరం లేకపోతే అతనికి అసలే అవసరం లేదుట. అతని అంగీకారం మీదనే శేషగిరిరావుగారు మనలను అడిగాడు. అమ్మాయి విషయం అతనికి బాగా తెలుసు. ప్రొఫెసర్ గారి భార్యను విద్యావతిని చేస్తున్న మాట విని అతి సంతోషించాడట. అటువంటి ఆదర్శయువతి నాకు సతీమణి అయితే అంతకంటె భాగ్యమేమున్న దన్నాడట.

భా: అయితే సంతోషమే. మన అంగీకారం వారికి తెలిపి సుముహూర్తం పెట్టించు.

మ: అట్లాగే. అన్నయ్యా వెళ్ళివస్తా.

[తెలు]

రంగము 11.

[ప్రదేశం — చౌదరి గది.
సమయం — సాయంత్రం ఏడుగంటలు.
చౌదరి, రజాక్, లీల మాట్లాడుకుంటూ వుంటారు]

లీ: నేను చెప్పినమాట నిజమైంది చూచారా?

ర: ఏమిటది?

లీ: పద్మ రోజూ ప్రొఫెసర్ గారింటికి వెళ్ళి వస్తున్నది.

చౌ: అవును వెళ్ళితేనేం? ప్రొఫెసర్ గారి భార్యకు రోజూ ఇంగ్లీషు చెప్పుతున్నదిట గా.

లీ: ఏదో వంక ప్రొఫెసర్ గారి భార్యకు ఇంగ్లీషు చెప్పడానికి ఈమే కావలెనా? నెలకు పదిరూపాయలు పారేస్తే ఎవరు చెప్పరు?

ర: అవుగాని లీలా! పద్మ మనం యిట్లా అట్లా అనవలసిన మనిషిగా కనిపించడం లేదు. మంచి అమ్మాయిగా ఉంది.

లీ: చాల్లే ఊరుకో నీవుగూడా శేవకూఫ్ వై పోతున్నావు. పద్మ పట్టి నాలి ముచ్చు. ఆమె అంతరంగం ఒక అగాధం. పైకి కన్పించదు.

గోపాలరావు (ప్రవేశిస్తూ) ఏమిటి లీలా కనిపించదంటున్నావు.

చౌ: పద్మ చెడ్డతనం.

గో: (కోపంతో) లీలా! పద్మనుగురించి ఇన్నాళ్ళూ నీవేమి వాగినా సరిపోయింది. ఇక వూరుకోను.

ర: ఏమిటోయ్ విశేషం. పద్మనుగురించి మంచి ఇన్ఫర్మేషన్ తెచ్చినట్టున్నావు. ఎక్కడ సంపాదించావేమిటి?

గో: ఎక్కడో సంపాదించాను. పద్మ చాలా యోగ్యురాలు.

లీ: (వెక్కిరిస్తూ) అవునుసార్! చాలా చాలా యోగ్యురాలు. మనపైతే లేబరేటరీ లోనే ముచ్చట్లు. ఇప్పుడు ఇంటివద్దనే సరాగాలు.

గో: చాలులే మాట్లాడబోకు. ఎక్కడికి వెళ్ళితేనేమి? ఏమయితేనేమి? బంగారం బంగారమే. మంచిబంగారం ఎన్ని పుటాలు పెట్టితేనేం! ఎన్ని సమ్మెటపెట్లు పెట్టితేనేం వన్నె తగ్గుతుందా? వాసిపోతుందా?

చౌ: పద్మనుగురించి ఏదో గట్టి సమాచారం తెలియంది గోపాల్ ఇంత గట్టిగా మాట్లాడడు.

ర: ఏమిటి సమాచారం భాయ్! దాకమూక పెట్టకుండా చెప్పు.

గో: ఈనెల 27 వ తేదీ పద్మ వివాహం.

చౌ: వరుడు.

లీ: గోపీనాథ్.

గో: (కోపంతో) సెన్సు లేకుండా మాట్లాడబోకు.

లీ: పద్మమీద అభిమానం ఉంటే ఉంచుకో. కాని నాకు సెన్సులేదంటావేం. నీకున్నదా సెన్సు? నీవు మాత్రం పద్మను హేళనచేయలేదా?

గో: నీ దుర్బోధలవల్లనే చేశాను. పాటి బాలికమీద నీకున్న ఈర్ష్యచూస్తే అసహ్యం వేస్తున్నది. మా అందరికీ లేనిపోని మాటలు చెప్పి ఆమెమీద దురభిప్రాయం గలుగజేశావు. ఆమె మనస్సు నొచ్చే పనులు చేయించావు. నీ మాటలు విని మేము చేసిన అమానుష చర్యలకు నా మనస్సు పరితపించి పోతున్నది.

ర: పరితాపం అక్కరపడ్డుగాని పద్మ పెళ్ళిమాట పూర్తిగా చెప్పుభాయ్.

గో: మన ప్రొఫెసర్ గారు లెక్చరర్ మధుసూదనరావుగారిని వెంటబెట్టుకొని స్వయంగా పద్మగారి యింటికివెళ్ళి మీ అమ్మాయిని నాకివ్వమని ఆమె తండ్రిగారి నడిగారుట. ఆయన నొక ధర్మమూర్తి. భార్య ఉండగా మళ్లీ పెళ్లేమిటి నాయనా! అన్నారుట ఆయన. నా భార్య నాగరికురాలుగాదు. నేను వదిలిపెట్ట తలచుకున్నానన్నారుట. అయితే ఆరుమాసాల్లో మీ భార్యను ఇంగ్లీషు మాట్లాడేటట్టుగా నాగరికురాలయ్యేటట్టుగా చేస్తాను, మీ భార్యను మీరు చక్కగా ఏలుకోండి అన్నదట. ప్రొఫెసర్ మాట్లాడకుండా ఇంటికి వచ్చారుట. అదిమొదలు పద్మ ఆమెను ఫాషన్ బుల్ లేడీని చేయడానికి సర్వవిధాలా కృషిచేసిందట. ఇప్పుడు ప్రొఫెసర్ దంపతులు ఎంతో అన్యోన్యంగా సుఖంగా ఉన్నారట.

చౌ: అట్లాగా! అయితే పద్మకు మరెవరితో వివాహం?

గో: అతను అవర్సు ప్యాసైన యువకుడు. సంఘసేవాపరాయణుడు. ఒక గ్రామంలో నివసించి గ్రామ పునరుద్ధరణ కార్యక్రమం నడుపుతున్న ఆదర్శజీవి. ముతకఖద్దరు కట్టుకొని పూరిపాకలో కూర్చుండి రాట్నలక్ష్మిని సేవిస్తూ భారతవర్షాభ్యుదయం విషయమై బంగారు కలలు కంటూ ఉంటాడు.

చౌ: జైలుకుగూడా పోయివచ్చాడా?

గో: దేశకల్యాణంకొఱకు మానవాభ్యుదయంకొఱకు, ఆత్మస్వాతంత్ర్యంకొఱకు ఉరికంబ మెక్కవలసివస్తే ఎక్కతాడు జైలేమి లెక్క.

ర: అయితే అతనిని పెండ్లాడటానికి పద్మ ఒప్పుకుందా?

గో: సంతోషంగా.

చౌ: నిజంగా పద్మ గొప్ప హృదయం గల యువతి.

ర: ఆమెను అవమానించి ఎంత బుద్ధిలేని పనిచేశాము రా. (లీల విచారంతో సిగ్గుతో తలవంచుకొంటుంది)

చౌ: ఆమె వివాహానికి పిలవకపోయినా పోయి మన సోదరీభావం వెల్లడించవలెననిపిస్తున్నదిరా.

ర: నేను రావచ్చునోయ్.

గో: జాతిమత కులభేదముల కతీతులా ఆదర్శదంపతులు. విశ్వమే వారి కుటుంబము. అందఱమూ వెళ్ళవచ్చును.

[తెర]

రంగము 12.

[ప్రదేశము - గ్రామము.

సమయం - ఉదయం ఏడు గంటలు.

పద్మ, ప్రభాకరులు ఒక కుటీరప్రాంగణమున ఖద్దరు వస్త్రధారులై నిలబడి ఉంటారు.]

ప్ర: పద్మా! విలేజీ లైఫ్ నీకు కొత్త అనుకుంటాను.

ప: పుట్టిన తరువాత నేను ఇటువంటి గ్రామం చూడలేదు. ఇచ్చట అన్నీ అసౌకర్యాలుగానే కనిపిస్తున్నాయి. ఇటువంటి అసౌకర్యాలుగల గ్రామాలకు తరలండని ప్రభుత్వంవారు యువజనుల నెందుకు ప్రోత్సహిస్తున్నారో!

ప్ర: పద్మా! భారతవర్షమనే కల్పవృక్షానికి గ్రామమే పాదు. పాదులో నీళ్లు పోస్తేనేగదా వృక్షము పత్ర పుష్ప ఫల విరాజితమవుతుంది. చూడు సేవా స్వరూపుడగు పరమాత్మను సేవించడానికి ఇంతకు మించిన దివ్యస్థలం లేదు. ఈ పుణ్యస్థలంలో వసించి మనం సేవావ్రతం సలుపుదాము.

ప: మీ ఆజ్ఞను పాలిస్తాను. నా మనోరథంగూడా యిదే.

ప్ర: పద్మా నీవంటి విద్యావినయ సంపన్నను సహధర్మిణిగా పొందడంచేత నా సేవావ్రతం పునీతమైంది. నా సత్య సంకల్పాలు ఫలించాయి. నా జన్మమే ధన్యమైంది. మనసు మనసూ కలిపి చేయి చేయీ చేర్చి మన ధర్మం నెరవేరుద్దాము పద.

ప: త్రికరణశుద్ధిగా మిమ్మనుసరిస్తాను.

[సమాప్తము] ★

బొమ్మరిల్లు

పరీక్ష తప్పిన అబ్బాయి

భాస్కరం, ప్రభాకరం

తండ్రి
చదవాలేమురా అబ్బాయీ నీ
పరీక్ష పోనే పోయింది
మర్యాదక్కడ ఏకే అనుకోవద్దు
మాటకి పెల్చయ్ పోయారు.

కొడుకు
అది కాదయ్యా, ఆ మొప్పయ్యాకే
అయ్యోరేకాదా కృతార్థులు!

తండ్రి
అదేందు కాలోచిస్తావ్ రా!
అటువాళ్లదే మజారేటి!
ఇవి పరీక్షలు! సెప్టెంబరులో
చదువు, ప్యాసవుదువుగాని!

కొడుకు
ఏదో హోటల్ నిరాశలాంటిది
ఇలా పీడించేస్తున్నది
అప్పుడుగాని పేలే ఈ టికెట్
అసలెమ్ ఆనకల ఎత్తుంటుందా?

తండ్రి
టికెట్సంగతి నీకెందుకు? కట
కలాలు వున్నాయ్ గా టికెట్కి?
'ఆవారా' సినిమా వున్నది
అందరు మిత్రుల్తో పోరాదా?

కొడుకు
పాడుసినిమా లసలేందుకు
పనికైనది హోటల్ కాకుందా?

తండ్రి
పెన్సిల్ చెక్కుకునే చాకుంది
'పేపర్ కట్టింగ్ నైఫ్' వుంది
కాకెందుకురా బాబూ నీకు
పాకెట్ మనీకి లోటొచ్చిందా?

కొడుకు
అయితే గట్టిది కాకుందా?
అర్జంటుగా కానుకైనా వుందా?

తండ్రి
కాదూ లేమా పేదూ లేమా
తాజ్ మహాల్ చూస్తానంటూ
బోంబాపడేవాడవు నాకు
ఆగ్రాగానీ పోతావా
పోయిపోయిగా తిరిగొస్తావా?

కొడుకు
తాజమహల్ సిగ్గోసిరిగాని
తాజాగా ట్రైన్ పోనిస్తాను
కుతుబ్ మీనార్ ఎక్కేస్తాన్నా
కులాసాగా పోతాను!

తండ్రి
ఒక్కడివి ఎక్కడానికి
టిక్కెట్ లేదురా బ్రతికావయ్యా

కొడుకు
ఏడుపులూ పెడబొబ్బలు ఎందుకు
ఇల్లా తెగ తెచ్చయ్ స్లీపింగ్ పిల్స్
ఇరవయిమాత్రల కొక్కసారిగా
కరకరమని నమిలేస్తాను.

తండ్రి
నిన్నటి అయిపోయాయిర బాబూ
నీ తెచ్చిన స్లీపింగ్ పిల్స్
అయినా గానీ ఈ రాద్ధాంతం
అల్లరితనమా? లేదా అంతం?

కొడుకు
అయితే, ఇదిగో, ఇల్లా చూడు
అహ్హహ్హా, తిలకించండి
అరుగుల్లో రివ్వాల్వరు దాచా
అమృతమయినది, ఆటోమేటిక్!
లేటెస్టా, ఇంకా సుఖముగ
తనువును చాలిద్దామనుకున్నా
మనం లేదు నియాలాక్కు
ఇదిగో మరణిస్తున్నాను
గురిపెట్టుకు కొట్టుకుచస్తా
మరచిపోయినా, హృదయం మెటున్నది.

తండ్రి
ఎవరి హృదయము?
ఏమిటి ప్రళయము?

కొడుకు
'హార్టు' అనే దొకటుండాలంటూ
'పాఠశ్రీ' లో చెప్పారు
దానికిగానీ దెబ్బతగిలితే
దర్జాగా వైకుంఠ ప్రయాణం!

తండ్రి
ఇంత చదువు చదివినవాడివి
ఈమాత్రం ఎరగవురా కుంకా

కొడుకు
ఈమేరేమీ కొత్తనుంచనని
'హృదయం' వొదిలేశాం మేము
ఎగ్జామిన రోజు ఏ పాఠ్యపుస్తకం
ఎక్కడిది 'హార్టు' ఏ సగానికి!
అందుకనే చేస్తున్నాను
అసలా, చెప్పు, హార్టెక్కడి?

తండ్రి
చూడు నాయనా ఓ పనిచెప్పు
చావాలని కోరికగా వుంటే
శుద్ధసత్యం శుభ్రం ఈపాటి చటుకే
చక్కగ స్లీపింగ్ పిల్స్ తెస్తా

కొడుకు
నాన్నా ఆలోచిస్తున్నాను
చిన్న సంశయం కలిగింది నేను
'డైరీ ఎగైన్' అని అన్నిటికి
అర్థాంతరా, నాపోతున్నా?

తండ్రి
ఎవరైతే నేం హనుమంతయ్యా
నీ జన్మకి నువు ప్యాసవదని
నాకు రూఢిగా నమ్మకమున్నది
వెయ్యిసార్లు నువ్ పరీక్షిచ్చినా
వెయ్యిసార్లు ఫెయిలయిపోతావు!

కొడుకు
వెయ్యిన్నొకటో సారికి కూడా
వదలను తాతయ్యాయ్ పరీక్ష
గెలిచి తీరుతా ఎప్పటికైనా
పట్టి తీరుతుందంట నిజంగా!

తండ్రి
పట్టెం కొండల ఏడెయ్యికుది
పనికైనది నా కోటేస్తా
చావాలని కోరికగా వుంటే
చక్కగ పాముమందు చేస్తావా?

కొడుకు
పెన్సిల్ చెక్కుకునేందుకు మాత్రం
పెద్దకత్తి బాగుంటుంది.

తండ్రి
పన్నెండి గట్టిది కొబ్బరికాయలు
సబ్బూ ముక్కాలుసీసా యిస్తా
ఉరితీసుకోవాలని మనసైతే
ఆ దూలం ఎగిరించుకు చల్లారు

కొడుకు
నూతుకట్టు పాలీసు మాది
టంకసాల మన అనుకున్నానూ...

తండ్రి
టంకసాలమన్ కాదుర బాబూ
టంకబ్రూసు అనుకున్నాడు
నూతుకట్టు పాలీసు మాటకేం
కుతుబ్ మినారుకి పోదామా
నేనుంటా నీవెంట జంటగా
తొక్కదిగా తోసి తోస్తా...

కొడుకు
సెప్టెంబరు పరీక్ష లొస్తాయ్
శ్రద్ధగ చదవాలయ్యా నేను
పన్నెమా డిస్టర్బ్ చెయ్యక
పడు బాబూ సుఖ్ఖరలేక

తండ్రి
అల్లాగా నాకి నాయనా.

సీరియల్:-



మూలం: ఆల్ఫాన్స్ డాడే

జరిగిన కథ

[మా నాన్నగారు—మిష్యూ ఐసెట్టీ—లాన్‌గ్యుడాక్ లో పెద్ద సిల్కు వ్యాపారి. సొంత ఫ్యాక్టరీ అవీ వుండేవి. నేను (చిన్నా) పుట్టినరోజు లగాయతూ మా కుటుంబాన్ని ఏదో ఒక ఆపద చుట్టు ముట్టేన్తూనే వుంది. చివరికి దేశంలో వచ్చిన విప్లవం మూలంగా మా నాన్నగారిస్థితి పూర్తిగా చితికి పోయింది. ఆ దెబ్బలో ఆయన మహా కోపదారి మనిషిగా తయారైనారు. నిర్జనమైన మా ఫ్యాక్టరీ ఆవరణలో నేను మా గేటు కాపలా వాడికొడుకు 'రోజే' తో కలిసి 'రాబిన్‌సన్ క్రూసో' ఆట ఆడుతుండేవాణ్ణి. వాడికి బూతులూ అవీ చాలా వచ్చు. వాడితో సావాసం చేసినమీదట ఆ బూతులు నాకూ వచ్చేశాయి. ఒకరోజు మావాళ్ళందరూ భోంచేస్తుండగా బండబూతు ఒకటి నానోటివెంట వచ్చేసింది. దాంతో మా నాన్నగారు మండిపడి నన్ను స్కూలుకి పంపించాలన్నారు. స్కూలులో పడేసేముందు 'కన్‌ఫెషన్' కి తీసుకెళ్ళి ప్రాయశ్చిత్తం చేయించాలని మా పెద్దన్నయ్య అన్నాడు. కొంతకాలానికి మా నాన్నగారు దివాలా తీసిన మా ఫ్యాక్టరీని అమ్మేశారు. మేము మా స్వస్థలం విడిచిపెట్టి లయన్స్ పట్టణానికి వెళ్ళిపోవలసి వచ్చింది.]

నా చిన్ననాటి జ్ఞాపకాలు ఇప్పటికీ నాఅంతరాంతరాల్లో వేళ్లు పాదుకుని ఉన్నాయి. రోన్‌నది మీద మేము చేసిన ప్రయాణం నిన్న మొన్న జరిగిందా అనిపిస్తోంది. ఆఓడ, ఇంకా నాకళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. ప్రయాణీకులు, నావికులు, ఓడ కెప్టెను ఇంకా నాకు జ్ఞాపకమున్నారు. ఓడ కూతకూసి బయలు దేరడం స్పష్టంగా గుర్తుకొస్తోంది. ఇటువంటివి తేలిగ్గా మరపున కొచ్చేవి గావు.

ప్రయాణం మూడురోజులు పట్టింది. ఆమూడు రోజులూ నేను ఓడ పైభాగానే గడిపాను. భోజనానికీ, నిద్రకీ మాత్రమే కిందికి వచ్చేవాణ్ణి. మిగతా కాలమంతా ఓడ చివరిభాగాన, లంగరుసమీపంలో గడిపాను. ఏదైనా రేవులోకి ప్రవేశించేటప్పుడు ఒక పెద్దగంట మోగించేవాళ్లు. ఆగంటదగ్గిరగా కూర్చునేవాణ్ణి. చిలుక పంజరాన్ని నాకాళ్లమధ్య పెట్టుకుని ప్రపంచంకేసి చూసేవాణ్ణి. రోన్‌నది చాలా విశాలమైనది. ఆవేపు తీరం ఈవేపు తీరం కనిపించేవి కావు. అది ఇంకా పెద్దదిగా, సముద్రమంత ఉంటే బాగుండునని అనిపించింది. నీటి అలలమీద సూర్యుడికాంతి తళతళమని మెరిసేది. పెద్దపెద్ద ఓడలు మాఓడను దాటిపోయేవి. ఒక్కొక్కసారి ఆకుపచ్చని ద్వీపమేదైనా కనిపించేది. ద్వీపంనిండా పొదలు, దుబ్బులు దట్టంగా పెరిగి ఉండేవి.

"అదుగో ఎడారిద్వీపం" అని గుటకలు మింగుతూ తనివితీరా చూసేవాణ్ణి.

మూడోరోజుసాయంత్రం వర్షంకురిసే సూచనలు కనిపించాయి. ఆకాశమంతా మబ్బులు కమ్ముకున్నాయి. పొగమంచు నదిమీద దట్టంగా పరుచుకుంది. నావికులు ఓడకు పెద్దలాంతరు తగిలించారు. ఇవన్నీచూసి నాకు భయంవేసింది. ఇంతలో ఎవరో "లయన్స్‌పట్టణం వచ్చింది, లేవండి" అని కేకవేశారు. వెంటనే గంటకూడా మోగసాగింది. అంటే మాఓడ లయన్స్ రేవులోకి ప్రవేశించిందన్నమాట.

★ అనువాదం: విశ్వాత్ముల నరసింహమూర్తి ★

★ అన్నా - చిన్నా

పొగమంచు తెరల్లోంచి ఒక్కసారి దీపాలు కనబడ్డాయి. మా ఓడ ముందట ఒక వంతెన కిందినుంచి, తరవాత ఇంకో వంతెన కిందినుంచి పోయింది. ఉండి ఉండి నల్లటి మబ్బులవంటి పొగను వదిలిపెడుతోంది. ఆపొగకు నాకు దగ్గువచ్చింది. ఓడలో అంతా గందరగోళమైపోయింది. ప్రయాణీకులు ఎవరి సామాను కోసం వారు వెతుక్కుంటున్నారు. నావికులు చీకట్లో బూతులు తిట్టుకుంటూ పీపాలను దొర్లిస్తున్నారు. బయట వాన కురుస్తోంది.

నేను గబగబ మా అమ్మ, జాక్, అనీ ఉన్న చోటికి పోయి నుంచున్నాను ఓడ రేవులో ఆగింది. ప్రయాణీకులు దిగడం మొదలెట్టారు.

అప్పుడు మా నాన్నగారు వచ్చి మమ్మల్ని తీసుకుపోకపోతే, అక్కణ్ణించి మేము కదల గలిగే వాళ్లమే కాదు.

ఆయన చీకట్లో తడుముకుంటూ, "ఎక్కడన్రా మీరు? ఎక్కడా?" అని కేకలువేస్తూ మా వైపే వచ్చారు. మేము నలుగురమూ "ఇక్కడ" అని పట్టరాని సంతోషంతో సమాధాన మిచ్చాము. మా నాన్నగారు మమ్మల్నందర్నీ ముద్దు పెట్టుకొని, నాకొక చేయీ, మా అన్నకొక చేయీ అందించి, ఆడవాళ్లిద్దర్నీ వెనకాలే రమ్మని ముందుకు సాగారు. ఎంత గొప్పవాడో మా నాన్నగా రనిపించింది ఆ క్షణాన.

అతికష్టంమీద ఓడలో తడుముకుంటూ నడిచాము. అడుగడుగునా ఏవో పెట్టెలు మా కడ్డం వస్తూనే ఉన్నాయి. హఠాత్తుగా ఓడ అవలి చివరనుండి కీచుగా, జాలిగా ఒక కేక వినిపించింది:

"రాబిన్సన్! రాబిన్సన్!"

చిలక! నాముద్దుల చిలక! "అరెరె! మరిచి పోయానే?" అనుకుంటూ నా చేతిని మా నాన్నగారి చేతిలోంచి విడిపించుకోడానికి ప్రయత్నించాను. నేను జారి పడ్తాననుకుని ఆయన నన్నింకా గట్టిగా పట్టుకున్నారు.

మళ్లీ "రాబిన్సన్! అయ్యో రాబిన్సన్!" అని నా చిలుక ఇంకా కీచుగా, ఇంకా జాలిగా అరిచింది. మళ్లీ విడిపించుకోవాలని ప్రయత్నించాను. "నాచిలకని మరిచిపోయా" నని చెప్పాను.

"ఓహో! అది చిలకా? మాట్లాడుతోం దన్నమాట," అన్నాడు జాక్.

నేను ఓడ పైభాగంనుండి కిందికి దిగివచ్చేటప్పుడు చిలుకని తీసుకురావడం మరిచి పోయాను. అది లంగరు సమీపంలోనే ఉంది. అక్కణ్ణించే "రాబిన్సన్" అని నన్ను పిలుస్తోంది. కాని వెనక్కి వెళ్లడానికి వీల్లేకపోయింది. చాలదూరం వచ్చేశాము. కెప్టెన్ మమ్మల్ని త్వరగా పొమ్మని తొందర చేస్తున్నాడు.

"రేపు పొద్దునవచ్చి దాన్ని తీసుకు పోవచ్చులే" అని మా నాన్నగారన్నారు. "ఓడమీద వస్తువు లేమీ పోవు." అంటూ ఆయన నా దుఃఖం గమనించకుండా బరబర లాక్కుపోయాడు.

ఆమర్నాడు మేము చిలుకపంజరంకోసం ఓడ దగ్గిరికి మనిషిని పంపిస్తే, చిలుక ఎక్కడా కనిపించ లేదు! నా విచారం చెప్ప నలవి కాదు. ఫ్రైడే లేని రాబిన్సన్ క్రూసో నై పోయాను. అంతే కాదు. లయన్స్ పట్నంలో ఎడారి ద్వీపాన్ని ఎక్కణ్ణించి తేగలను?

మేము లాంతరువీథిలో మురికిగా, ఎప్పుడూ తేమగా ఉండే ఒక ఇంటి నాలుగో అంతస్తులో ఒక భాగాన్ని అద్దెకు తీసుకున్నాము. అక్కడికి రాబిన్సన్ క్రూసో కాలూరు ఎడారిద్వీపం ఎలావస్తుంది.?

అబ్బ, ఏమి ఇల్లని చెప్పను? నా జీవితాంతం దాకా ఆఇల్లు మర్చిపోలేను. మెదమెట్లు తేమగాఉండి కాళ్లకంటుకునేవి. ఇంటివెనక పెరడు బదులు పెద్ద గొయ్యి ఉండేది. ఇంటిదర్వాను చెప్పులు కుట్టుకుంటూ కుళాయిపక్కన బిచాణా పరుచుకుని కూర్చునే వాడు. అంతా రోతగా ఉండేది.

మేము వచ్చిన మర్నాటి సాయంత్రం మా అనీ వంటయింట్లో అన్నీ సర్దుకుంటోంది. ఉన్నట్టుండి "బొద్దింకల్రోయ్" అని గావుకేక పెట్టింది.

గభాలున అందరం ఆమె దగ్గిరికి పరుగెత్తాము. ఏమి మనోహరదృశ్యం అది? వంటింట్లో ఎక్కడ చూసినా బిలబిల పారిపోయే బొద్దింకలు! గోడలమీద,

భోజనాల బల్లమీాద, డ్రాయర్లలో, కిటికీల్లో, అలమార్లలో ఎక్కడ పడితే అక్కడ ఉన్నాయి. అడుగు వేస్తే చాలు, కాళ్లకింద చస్తున్నాయి. ఆనీ ఎన్నిటినో చంపింది. కాని ఆమె చంపినకొద్దీ, నేల యీనినట్లు బొద్దింకలు వస్తున్నాయి. ఒక తూమునుండి అవి బయల్దేరడం చూసి తూమును మూసి పెట్టాము. కాని మర్నాడు ఇంకే రహస్యబిలంనుండో అవి లోపలికి జొరబడ్డాయి. వాటిని చంపడంకోసం ఒకపిల్లిని నియమించాము. ప్రతిరాత్రి వంటింట్లో దారుణమైన హత్యాకాండ జరిగేది.

ఈ బొద్దింకలతో అయస్స్వపట్టణం నాకు మరింత వికృతాకారంలో కనిపించసాగింది. మర్నాడు ఇంకా బాధకలిగింది. మాపూర్వపు అలవాట్లు అన్నీ మార్చుకోవలసివచ్చింది. ఇక్కడి రొట్టెముక్కలుకూడా మాఇంట్లో ఉన్నట్లు ఉండేవి కావు. వాటిని "కిరీటా"లని అనేవారు. ఆహా! ఏంపేరు!

ఆదివారంనాడు మేము షికారుగా రేవు స్థలానికి వెళ్ళేవాళ్లం. కూడా గొడుగులు తెచ్చుకునేవాళ్లం. మాకు తెలియకుండానే మాకాళ్లు దక్షిణాభిముఖంగా తిరిగేవి.

"ఆ వేపు వెళ్ళినప్పుడల్లా మన వూరికి దగ్గరగా ఉన్నట్లుంటుంది," అనేది మాఅమ్మ. మావూరు వదిలి

అన్నా - చిన్నా

రావడం ఆమెకు నాకంటే ఎక్కువ బాధగా ఉన్నది.

ఈ పికార్లలో మానాన్నగారు ఎప్పుడూ ఏదో గొణుగుతూ ఉండడం, జాక్ కన్నీళ్ళలో స్నానం చేస్తూ ఉండడంతో మాకు మహా నిరుత్సాహంగా ఉండేది. వీధుల్లో నడవటానికి ఎందుకో సిగ్గువేసేది. బహుశా మా బీదతనంవల్ల కావచ్చు.

ఒకనెల గడిచింది. ఆనీ జబ్బు పడింది. ఐయన్స్‌లోని భోగమంచు ఆమెకు పడలేదు. అందుచేత ఆమెను తిరిగి దక్షిణానికి పంపివేయవలసివచ్చింది. పాపం ఆవృద్ధురాలికి మాఅమ్మంటే ఎక్కడలేని ప్రేమాభిమానాలు. ఒక పట్టాన మమ్మల్ని వదలలేక పోయింది. మాతోపాటే ఉంటానంది. జబ్బుతో చావనని వాగ్దానం చేసింది. బలవంతాన ఆమెను పంపవలసివచ్చింది. ఆమె దక్షిణానికి వెళ్లిపోయింది. మమ్మల్ని విడిచిపెట్టిన దుఃఖం భరించలేక అమాంతంగా పెళ్లాడేసి ఊరుకుంది.

ఆనీ వెళ్లాక మరో వంటలక్కను మేము పెట్టుకోలేదు. అందువల్ల మరీ ఇబ్బంది అయింది. దర్వాన్ పెళ్ళాం మాయింట్లో అంట్లుతోమడం వగైరా పనులు చేయడానికి పైకి వచ్చేది. మా అమ్మే స్వయంగా వంట చేసేది. సుకుమారమైన మా అమ్మ చేతులు పొయ్యిసెగకు తాళలేకపోయేవి. మా అన్న జాక్ మార్కెట్‌కి వెళ్ళి సరుకులు తీసుకువచ్చేవాడు. బుట్ట ఒకటి బుజాన తగిలించుకుని వెళ్ళేవాడు. చెప్పిన వన్నీ సరిగ్గానే తెచ్చేవాడు. కాని ఏడుస్తూనే వెళ్లి ఏడుస్తూనే వచ్చేవాడు.

జాక్ ఏడుపు చూస్తే మానాన్నగారికి చిర్రెత్తుకొచ్చేది. అప్పుడప్పుడు రెండు తగిలించేవారు.

"ఒరేజాక్! నువు గాడిదవి. ఒరే జాక్! నువ్వు వెధవ్వి," అని ఆయన అస్తమానం తిట్టేవారు వాణ్ణి.

మానాన్నగారి సన్నిధిలో జాక్ పిల్లికూనలా ముడుచుకుని ఉండేవాడు. కన్నీళ్ళాపుకోవాలని వాడు చేసే ప్రయత్నాలతో వాడిముఖం అసహ్యంగా తయారయేది. మానాన్నగారి మూలంగా వాడెప్పుడూ ఏదో ఒక అఘాయిత్యం చేస్తూనేఉండేవాడు. ఉదాహరణకి, కుండసంగతి తీసుకోండి.

ఆ రోజు రాత్రి మేము భోజనాలకు కూర్చుంటూండగా ఇంట్లో నీటిచుక్కఅన్నది లేదని కనిపెట్టాము.

"నేను వెళ్లి నీళ్లుతెస్తాను," అని మంచిపిల్లవాడైన జాక్ లేచాడు. పెద్దకుండ ఒకటి తీసుకొన్నాడు. మానాన్నగారది చూసి—

"జాక్ చేతిలో కుండ ఉందంటే, పగిలినట్లే లెక్క," అన్నారు.

"విన్నావా జాక్! కుండ జాగ్రత్త" అంది మా అమ్మ.

"ఎంత చెప్పినా అంతే. నాకు తెలుసు, అదెలాగూ పగిలి తీరుతుంది," అని మానాన్నగారు.

"అయితే నేను కుండ పగలగొట్టాలని మీరు కోరుకుంటున్నారన్నమాట," అని ఏడుపుగొంతుకతో జాక్ అన్నాడు.

"నేను కోరుకోవడంలేదు. నువ్వు పగలగొట్టి తీరుతావని మాత్రం అంటున్నాను," అని మానాన్నగారు గద్దించారు.

జాక్ మాట్లాడకుండా కుండతీసుకుని వెళ్లాడు. 'హు. పగలగొడతానేం? చూద్దాంగా' అనేభావం వాడి ముఖంలో కనిపించింది.

అయిదు నిమిషాలు...పది నిమిషాలు...జాక్ రాలేదు. మా అమ్మ ఆందోళన పడుతోంది.

"ఏమయ్యాడో ఏమిటో?"

"ఏమవుతాడు? నీభయమేకాని ఏమీ కాదు," అని మానాన్నగారు అన్నారు. "కుండ పగలగొట్టి, ఇంటికి రావడానికి మొహంచెల్లక ఎక్కడో కూర్చుని వుంటాడు."

అంటూ ఆయన లేచారు. ఆయనమాట ఎంత దురుసైనా మనసు వెన్నపూసే. తలుపు తెరిచి చూశారు. జాక్ మెట్లమీదే ప్రత్యక్షమయ్యాడు. నాన్నగారిని చూడగానే వణికిపోయి ఏడుస్తూ—

"పగలగొట్టాను..." అన్నాడు.

అవును, పగలగొట్టాడు. ఈ విషాదగాథ ఐసెట్టీ కుటుంబ చరిత్రలో "భగ్న కుంభ దృశ్యం" అనే శీర్షికకింద సువర్ణాక్షరాలతో లిఖింపదగినది.

మేము అయన్స్‌కు వచ్చి రెండు నెల లయింది. మా అమ్మా, నాన్నగారు మా చదువులగురించి ఆలోచించసాగారు. మానాన్నగారు మమ్మల్ని ఏదైనా స్కూలుకి పంపిద్దామనుకున్నారు, కాని డబ్బు చిక్కు వచ్చింది.

మా అమ్మకు ఒక మంచి ఉపాయం తట్టింది. మాయిద్దరినీలో చర్చి బాలగాయకుల పాఠశాలకు పంపించగూడదా అని మా నాన్నగారితో అన్నది. ఆమె సలహా మానాన్నగారికి బాగానచ్చింది. మాయింటికి దగ్గరగా సెయింట్ నిజీర్ చర్చి ఉన్నది. అందుచేత మమ్మల్ని ఆచర్చిలోని బాలగాయకుల పాఠశాలకు పంపించారు.

నాకూ, మా అన్న జాక్‌కూ సెయింట్ నిజీర్ చర్చి చాలా హాయిగా ఉంది. ఇతర పాఠశాలల్లో లాగ, లాటినూ, గ్రీకూ రుబ్బుతూ కూర్చోనక్కర్లేదు. చర్చిలో ప్రార్థనసమయంలో గీతాలు ఎలా పాడాలో ఇంకా ఎలా ఎలా నడుచుకోవాలో వగైరా తతంగమంతా నేర్పుతారు.

కనీసం వారానికొకసారైనా మా మత గురువు మికొగారు, ముక్కునిండా పొడుం దట్టించి ఇలా అనేవారు:

"అబ్బాయిలూ! రేపు షా శా అం ద వృ ఖలానా...గారు చనిపోయారుగనుక అంత్యక్రియలకు మనం వెళ్లవలిసి ఉంది."

అంత్యక్రియలకు హాజరు కావడమంటే మాకు బలే సర్దాగా ఉండేది. జన్మ సంస్కారాలు (బాప్టిజమ్), పెళ్ళిళ్లు జరిగేవి. బిషప్‌గా రెవ్వరైనా మా చర్చికి వచ్చేవారు. ఇవన్నీ ఎంతో హుషారిచ్చేవి.

మాపాఠశాలలో ప్రతిపిల్లడికీ ప్రార్థనసమయాల్లో ధరించ వలిసిన రంగు రంగుల, రకరకాల దుస్తులు ఉండేవి. ఈదుస్తుల్లో నేను చాలా అందంగా ఉండే వాణ్ణి. "డేనియల్ ఈదుస్తుల్లో ముద్దొస్తున్నాడు కదూ," అని మా అమ్మకూడా అనేది.

కాని నా కొక్కటే చింత. నేను పొట్టిగా, సన్నగా ఉండేవాణ్ణి. ఒకసారి నేను చర్చిలో బైబిల్ గ్రంథం మోసుకొని మా గురువు వెనక నడుస్తున్నాను. ఆగ్రంథం నాకు బరువైపోయి, మొయ్యలేక దభేలున బోర్లపడ్డాను. ఎంత అవమానం! అయితే, నేను పొట్టిగా ఉన్నాననే చింతతప్ప నాకు మరే చింతా లేదు. ఆమాటే నేనూ, మాజాక్ పడుకోబోయే టప్పుడు అనుకునేవాళ్లం: "ఈబడిలో బలేగా ఉంది కదురా" అని.

(ఇంకా వుంది.)

దివాన్గిరీ

మూలం:
వోల్టేర్

అనువాదం:
క్రొవ్విడి లక్ష్మన్న

అనగా అనగా నబ్బూస్సాన్ అని ఓ రాజు ఉండేవాడు. అతను సెరిండిబ్ ద్వీపాన్ని పాలిస్తూ ఉండేవాడు. రాజు యెంతో మంచివాడు, అభూయికుడున్నూ. అంచేత ప్రతీ వాళ్ళూ అతన్ని పొగిడినట్టే పొగిడి అతని సొమ్ము ఊఁతినేస్తూ ఉండేవాళ్లు. అందరికన్నా ముఖ్యంగా దివాను మరీ తినేసేవాడు. అతన్ని బట్టే మిగతా వాళ్లూ తింటూ ఉండే వాళ్ళు. ఖజానాలో రోజుకి రోజూ సొమ్ము తరుక్కు పోయేది. దేశం మీద యెంతసొమ్ము వసూలయినా ఖాక్కానంలో ఎప్పుడూ డబ్బు తక్కువే కనిపించేది. రాజుగారికి గొప్పవిచారం పట్టుకుంది. ఓ నాడు మరీ చికాకెత్తిపోయి బైరాగి జాడిగ్‌తో తన కడుపులో బాధ వెళ్లబుచ్చుకున్నాడు –

"మీకనేక గొప్ప గొప్ప విషయాలు తెలుస్తాయిగదా, నా యీ బాధ నివారణ కావడానికి ఏదైనా ఉపాయం సెలవిప్పించరూ?" అని ప్రాధేయపడ్డాడు రాజు.

"ఆదివాన్ని మార్చలేకపోయావూ?" జాడిగ్ అడిగేడు.

"మార్చకేం, స్వామీ, అయిదుసార్లు మార్చేను అప్పుడే. కాని, కూడించుకున్నట్టు అందరూ అదే పని."

"ఊఁ. సరే. నేనో చిన్న ఉపాయం చెబుతాను. అలా చెయ్యి."

"చిత్తం సెలవిప్పించండి."

"అల్బ్బే, మరేఁ పీలేదు. దివాన్గిరీకి మళ్లీ అంతమందినీ దరఖాస్తులు పెట్టుకోమను. అయితే ఆదరఖాస్తు పెట్టుకున్న వాళ్లందరిలోనూ, ఎవడు అతితేలిగ్గా గాలిపడగలాగ నృత్యం చేస్తాడో వాడు, నమ్మకం అయిన వాడు" అన్నాడు జాడిగ్. రాజుకి తలాతోకా తెలియలేదు. "ఏఁవిటి స్వామీ, ఏఁవని సెలవిచ్చారూ? దివానుఉద్యోగానికి లెక్కాడొక్కా తెలిసినవాడు కావాలి కాని, నాట్యం ఎందుకూ నాసత్తిమీదికి? మీరు పరిహాసం చేస్తున్నట్టుంది."

"నీతో నాకు పరిహాసం యేఁవిటీ? అయినా నే చెప్పినట్టూ తేలిగ్గా నృత్యంచేసేవాడు తెలివయినవాడని నేననలేదు. నామాట బాగా బోధపరుచుకో. వాడు మహామేధావి కాకపోవచ్చును కాని, మంచి నమ్మకస్థుడు మాత్రం అవుతాడు."

జాడిగ్ ఎంతో శాంతంగానూ, గంభీరంగానూ యీమాట అనేసరికి, అతనేదో దివ్యదృష్టితో చూసేడు గాబోలు ననుకున్నాడు రాజు. మరి మాట్లాడకుండా ఆవేళే జాడిగ్ చెప్పినట్టూ దండోరా వేయించేడు, దివానుఉద్యోగం కావలసిన వాళ్లంతా కార్తీక శుద్ధ పున్నమినాడు సాయంత్రం ఏడున్నరకల్లా కోటలో "నీస్ మహా" ల్లోకి వేంచెయ్యవలసింది అని.

అరవైనాలుగు దరఖాస్తులు వొచ్చేయి.

ఆనాటికి రాజు కావలసిన యేర్పాట్లన్నీ చేయించేడు. ఎడంవేపున ఆర్కెస్ట్రా అమిర్చేడు. కుడివైపుకి అద్దంలా తళతళలాడుతోంది చలవరాతినేల. దరఖాస్తు పెట్టుకున్న వాళ్లంతా అక్కడ నాట్యం చెయ్యాలి. కాని, వాళ్లీ హాలులోకి రావాలంటే ఓ చిన్న వసారాలోంచి వెళ్లాలి. ఆ వసారా అసలే సన్నంగా పొడుగ్గా ఉంది. దానికితోడు అటూ యిటూ చెరోబల్లా వేయించి వాటినిండా కోటలో జవాహిర అంతా పేరిపించమని ఆజ్ఞాపించేడు జాడిగ్. రాజు మొదట్లో ఆశ్చర్యపోయినా, యిందులో ఏదో కిటుకుందనుకుని, కిమ్మనకుండా, జాడిగ్ చెప్పినట్టు యేర్పాట్లన్నీ చేయించి, నృత్యం చేసే హాల్లో అర్ధరని కూచున్నాడు రత్నసింహాసనం మీద.

చూస్తూండగా ఏడు, ఏడుంపావూ, ఏడున్నరా అయింది. జాడిగ్ భృత్యుడొకడు దరఖాస్తు పెట్టుకున్న వాళ్లని ఒక్కొక్కరినే ఆవసారాలోంచి పంపిస్తున్నాడు, హాల్లోకి. ప్రతీవాడూ వసారాలో పదేసి నిమిషాలు జవాహిరి మెచ్చుకుంటూ తార్లాడి, నెమ్మదిగా

గుడ్డలకొట్లో ఒక పెద్దమనిషి:—

"జేబురుమాళ్లున్నాయా మీ కొట్లో?"

"ఉన్నాయండి. కొత్తగా చొక్కా-గుడ్డలొచ్చాయి, ఏమీ తీసుకోరూ?"

"అక్కర్లేదు, జేబురుమాళ్లే కావాలి."

"బుష్ కోట్లకి కొత్తరకం గుడ్డ తెప్పించాము, తీసుకోండి."

"వద్దు, జేబురుమాళ్లు చాలు"

"తువ్వాళ్లు మంచివి ఉన్నాయి, కావాలాండి?"

"వద్దు బాబూ, ముందు జేబురుమాళ్లు చూపించండి."

"ఇదుగో చూపిస్తాను. మంచి రకం పంచలు వచ్చాయి చూపించమంటారా?"

"మీకు వెయ్యి నమస్కారాలు. కొత్తరుమాళ్లు చూపిస్తే సాదారిన నేను పోతాను."

"గుర్రంమార్కు బనీన్లు ఇవ్వమంటారా? చాలరోజులు మన్నుతాయి."

"రుమాళ్లు చూపిస్తారా, నన్ను పొమ్మంటారా?"

"కోప్పడితే ఎలాగండీ? కొత్త చీరెలు మంచి రంగులివి మొన్నే తెప్పించాము, చూస్తారా?"

పెద్దమనిషి చివాలున వెళ్ళిపోయాడు.

హాల్లో ప్రవేశిస్తున్నారు. అయితే వసార్హాలో వస్తువులూ ఆభరణాలూ అవిచూసి, నృత్యశాల్లో ప్రవేశించిన ప్రతివాడూ కూడా' వడ్డివించుకునో, చేతులు జేబుల్లో' పెట్టుకునో, పొట్టమీద పెట్టుకునో, వచ్చేరు. ఎవణ్ణిచూసినా నడుం వొంగినవాడూ, పెడవొంచినవాడూను.

"వెధవలు! దొంగవెధవలు!!" అనుకున్నాడు మర్మం తెలిసిన రాజా. చిట్టచివరికి ఓ పాతికేళ్ళ చిన్నవాడు—సన్నగా పొడుగ్గా, గాలిలో తేల్తాన్నట్టు అడుగులు వేసుకుంటూ వొచ్చేడు. మిగతావాళ్లంతా గంగిరెద్దుల్లాగ తలలాడిస్తూ, బరువుగా అటూ యిటూ తిరుగుతూ ఉంటే, యితను ఒక్కడూ చేతులు బారచాపి, అంతలో పైకెత్తి చప్పట్లు కొడుతూ, కేరుతూ నవ్వుతూ, గాలిపడగలాగ ఎగురుతూ నృత్యం చేసేడు.

"వీడొక్కడూ, పాపం, దుర్బుద్ధి లేనివాడు" అనుకున్నాడు, రాజా. సంతోషించేడు. కౌగలించేసుకున్నాడు.

ఏమూల నున్నాడో జడిగ్. ఆర్కెస్ట్రా ఆపు చేయించేడు.

అంతలో ఓ వందమంది పోలీసు వాళ్లు వొచ్చేరు. నృత్యం చేస్తున్న వాళ్లందర్నీ ఖైదు చేసేరు.

"వెతకండి. అందర్నీ వెతకండి" అన్నాడు వైరాగి జడిగ్. ప్రతివాడి జోడ్లు కొంగుల్లోంచీ, తలపాగాల్లోంచీ, చొక్కా-జేబుల్లోంచీ కోటు కాలర్ల చాటునుంచీ రత్నాలూ, కెంపులూ, ఆభరణాలూ రాలేయి. అప్పుడందరికీ తెలిసిపోయింది, వీళ్లు గంగిరెద్దుల్లా బుర్ర లాడించడం తప్ప, తేలిగ్గా అడుగులు వేసుకుంటూ ఎందుకు నాట్యం చెయ్యలేక పోయినారోను! ఆఖరికి ఆపాతికేళ్ల కుర్రాణ్ణే వరించేరు. ప్రియురాలి ఫోటో తప్ప, అతనిదగ్గర యింకేమీ దొరకలేదు. రాజా పరమానందభరితుడై పోయేడు. వాణ్ణే దివాన్‌గా వేసుకున్నాడు.

"యీ దరఖాస్తులు పెట్టిన అరవైమంది గురిలోనూ అరవైముగ్గురు దగుల్బాజీలని బుజువై పోయింది. ఇకమీద యితని హయాంలోనైనా దగాకోరుతనం తగ్గుతుందని ఆశిస్తున్నాను" అన్నాడు రాజా.

కథకంచికి, మనం యింటికి. ★

పాండిత్యపరీక్ష

పూర్వకాలపు రాజులు సారస్వత ప్రియులు, కళాప్రియులే, పండితులు కూడ. కాన వారి ఆస్థానములో వివిధ రకముల ప్రజ్ఞా విశేషములుగల పండితులుండెడివారు. ఆకాలపు రాజులు సారస్వత సభలు జరిపించి సమస్యలను వేసి వాటిని పూరించిన కవి పండితులకు కనకాభిషేకములు సమ్మానములు జరిపెడివారు. శ్రీకృష్ణదేవరాయల ఆస్థానములో అట్టి కవులు ఉండెడివారు. పూర్వకాలమున సంస్కృత భాష ఎక్కువ వాడుకలో నుండెడిది.

ఆంధ్రదేశమును పూర్వము చంద్రవర్మ అను ఒకరాజు పరిపాలించుచుండెడివాడు. ఆయన పూర్వులు మేధావంతులు సామ దాన భేదోపాయముల నెరిగినవారు. కాని కాలము గడచిన కొద్ది వారివంతతి వారి మేధాశక్తి కూడ క్షీణింప సాగినది. వెనుకటి రాజులు పండితులకు అగ్రహారాలు, భూములు, మాన్యములు వారివారి కవితాశక్తిని మెచ్చి వారిలో పికముగా నిచ్చెడివారు. ఆవిధముగనే చంద్రవర్మ పూర్వులుకూడ అగ్రహారములు వారిలో పికముగా నొసంగిరి. చంద్రవర్మ వంశీయులచే భూదానము తీసికొన్న వారి వంశజుడు అప్పన్నశాస్త్రి. ఆయన చంద్రవర్మ పాలించు పట్టణమునకు దగ్గరగానున్న పల్లెలో నివసించుచుండెడివాడు. అప్పన్న పిత్రార్జితమైన భూమిని కష్టపడి సాగుచేసి వచ్చిన ఫలసాయముతో జీవయాత్ర సాగించుచుండెను. అప్పన్నకు కవిత్వము రాదు. పండితుడు కాడు. సంస్కృతమునకు ఆయనకు సగమెరిక. కొద్దిగా లోకవ్యవహారము తెలిసిన లౌకికుడు. వ్యవసాయమే అతని జీవనాధారము. అతనికి భార్య ముగ్గురుబిడ్డలు, కలరు. చంద్రవర్మయు అంత ధీశాలి కాడు. కాని రాజ్యభారమును మెలకువతో మోయుచుండెడివాడు.

~~~~~~~~*~~~~~*~~~~~~~~

వేముగంటి నరసింహారావు

~~~~~~~~*~~~~~~~~*~~~~

అప్పన్నయు వాని సొత్తు ననుభవించుచున్నందుకు రాజున కనుగుణముగా ప్రవర్తించుచుండెడివాడు.


పూర్వకాలమున కవులు సంస్థానములు తిరిగి ఆయాసంస్థాన కవుల నోడించి లోకకీర్తి గడించి రాజుల మన్ననలను పొందెడివారు. సామాన్యముగ కవులు రాజాదరణమున్న గాని రాణించరు. అందులో కవులు బీదకుటుంబీకులై యుండుట సహజము. ఇంకొక యూరిలో రామశాస్త్రి అను నొక గొప్ప సంస్కృత పండితు డుండెడివాడు. ఆయనయు బీదకుటుంబీకుడే. రామశాస్త్రి రాజువద్దకు పోయి తనసంగతి చెప్పికొని జీవనాధారము కల్పించు కొందమని తలంచి ఒకరోజున రాజుగారి వద్దకు పయనమయ్యెను. రాజ సభకుచేరి తన సంగతి రాజునకు విన్నవించుకొనెను. రాజు వెంటనే సేవకుని పిలిచి "అప్పన్న గారింటికిపోయి ఆతనితో తర్కించుటకు రామశాస్త్రి అను పండితుడు వచ్చియున్నాడు. వెంటనే రావలసినది" అని వానిచే కబురంపెను. రాజభటుడు అప్పన్న గారింటికిపోయి "అప్పన్న గారూ! తమతో వాదించుటకు పొరుగూరి పండితుడు వచ్చియున్నారు. త్వరగా రాజాస్థానమునకు బయల్దేరుడు. ఇది మా రాజుగారి యాజ్ఞ" అని నుడివెను. అప్పన్న గుండెలలో గాలము పడెను. అప్పన్న అప్పుడే స్నానము చేసి వంటినిండా రోజూకన్న ఎక్కువగ విభూతి రేఖలు ధరించినాడు. అప్పన్న భార్యతో "నాతో వాదించడానికి, పండితుడు వచ్చినాడట. పండితుడట! పండితుడు. ఉన్నభూమి కూడ పోవునేమో! నాకా ఏమియు రాదు."

భార్య:- విధిని దాట నెవరితరము? అయినను జాగ్రత్తగ మెలగుడు.

కొడుకు:- నేనుగూడా నీతో వస్తా నాన్నా! రాజుగారిని చూడాలి!

అప్పన్న:- పెళ్ళికిపోతూ పిల్లిని చంకబెట్టుకు పోయినట్లు నీవుగూడా ఎందుకు? వంట త్వరగా కానియ్యవే.

భార్య:- అయిందండి భోంచేసి వెళ్లండి.



వెంటనే అప్పన్నశాస్త్రి భోజనమును ముగించుకొనెను. ఇక ఆలోచించిన లాభము లేదని తలంచి [పోక తప్పదని తలచి] అటకమీద పెట్టిఉంచిన పాత పుస్తకములను తీసి బూజుదులిపి దస్త్రమును కట్టి పింజబోసి గోచిపెట్టి ధోవతికట్టి ఒకపాత శాలువ కప్పుకుని పాత దస్త్రమును చంకలోపెట్టి భార్యతో చెప్పి బయలుదేర బోతుండగా ఇంటిచూరులో జింకచర్మము ఒక ఎద్దుకొమ్ము కనపడెను. వెంటనే ఆబ్రాహ్మణుడు ఎందుకైనా మంచిదని జింకచర్మమును భుజాన తగిలించుకొని కొమ్మును ఒక చేత బట్టుకొని రాజాస్థానమునకు బయలుదేరెను. రాజసభ కిటకిటలాడుచుండెను. ఒక వేదికపై చాపలు పరువబడినవి. రాజుగారు సభలో ప్రవేశించ గానే జనమంతయు నిశ్శబ్దముగ నిలబడి రాజు సింహాసనారూఢుడయిన వెనుక తమస్థానముల నలంకరించిరి. మంత్రి సేనాధిపతి కోశాధ్యక్షుడు మొదలగు రాజోద్యోగులు యథోచిత స్థానముల నలంకరించిరి. అప్పన్న ఇంకను ఆస్థానమునకు రాలేదు. సభలో గుసగుసలు బయలుదేరజొచ్చెను. ఇంతలో అప్పన్న రాజసభాభవనమును ప్రవేశించెను. చంద్రవర్మ స్వయముగ స్వాగతమిచ్చి అప్పన్నను వేదికమీద కూర్చుండ నియమించి సింహాసనమలంకరించెను.

సభలోని వారందరు వాదనను వినుటకు కుతూహలు లగుచుండిరి. తమ ఆస్థానపండితుడు గెలుచునో? గెలవడో? యని ఆలోచించుచుండిరి. ఇంతలో వాదన ప్రారంభింపబడెను. రామశాస్త్రి అప్పన్న శాస్త్రి ఒకరి కొకరు ఎదురుగా ఆసీనులైరి. సభలోనివారు వారిరువురపై దృష్టిని కేంద్రీకరించిరి. రామశాస్త్రి "కిం" అనెను. అనగా దేనినిగురించి తర్కించుదము అని ప్రశ్న. అప్పన్నకు ఏమి జవాబు చెప్పవలెనో అర్థము కాలేదు. కొంచెముసేపు తటపటాయించి ఏదో గుర్తుకు వచ్చినటుల తల పంకించి మందహాసము చేసెను. సభాసదులు మరింత ఆత్రుత గల

ఎఱ్ఱ పెన్ను

పమిడిముక్కల లక్ష్మణరావు

మా ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలయి పోయాయి. నేను ఫలితాల కోసం జయాపజయాల టగ్ ఆఫ్ వార్ మధ్య ఆత్రుతతో ఎదురు చూస్తున్నాను. ప్యాసయితే ఎంత బాగుంటుంది! చక్కగా కాలేజీలో చదవవచ్చు. స్కూలులో లాగ ప్రొద్దున మూడు గంటలు, సాయంత్రము రెండు గంటలు చెవులు పట్టేదాకా కూర్చోకుండా చక్కగా మధ్య మధ్య లీజరువుంటుందిట. అటెండెన్సు వేసికొని మన యిష్టము వచ్చినప్పుడు వెళ్ళిపోవచ్చుట. ఎవరన్నా లెక్చరరు రాకపోతే ఆ గంట, స్కూలులో లాగ ఎక్స్‌ట్రా వర్క్ తీసుకోకుండా వదిలి పెట్టేస్తారుట. స్కూలులో వలె బెంచెక్కించటం, పేము బెత్తంతో కొట్టటం (నేనెప్పుడూ ఇలాంటి "గౌరవం" పొందలేదు లెండి) ఏమీ వుండవట. ఒక్కొక్కప్పుడు కుర్రాడే ఎదురు తిరిగి మాష్టర్ని కొడతాడట (అయితే వాడు కొన్ని సంవత్సరాలు చదువుకి తర్పణం వదిలే షరతు మీదనే లెండి!)...ఇంకా ఎన్నో.

మా రిజల్ట్సు ఒకరోజు ముందరగా మేము చదువుకున్న స్కూలుకి వస్తాయిగదా, అందుకని ఇంకో నాలుగయిదు రోజులలో రిజల్ట్సు పేపర్లో పడతాయనగా నేను రోజూ మా స్కూలుకి వెళ్ళి తిరిగి వస్తున్నాను.

ఒకరోజు నేను, మా మామయ్య (నాకన్నా చిన్నవాడే లెండి) మా స్కూలికి వెళ్లాము. పెన్నుంటే మంచిదని సమయానికి నా పెన్ను దొరకక పోతే మా నాన్నగారి ఎఱ్ఱ పెన్ను తీసికొని వెళ్లాను, మా నాన్నగారికి తెలియకుండా. మొదట పార్కరు పెన్ను తీసికెళ్దా మనుకొన్నాను. కాని ఆ పెన్నే బాగుందని దాన్నే తీసికొని వెళ్ళాను. అదీ ఒకందుకు మంచిదే అయింది!

మా హిందూ హైస్కూలికి వెళ్ళాలంటే మా [illegible]నుండి కాలేజీలో నుండి వెళ్ళాలి. ఎందుకంటే అది రెండూ [illegible]

★ పాండిత్య పరీక్ష ★

వారై అప్పన్నశాస్త్రి నోటినుండి ఏమిమాటవచ్చునో యని చెవులు రిక్కించుకొని వినుచుండిరి. వెంటనే అప్పన్న "కిం" "లేదు" "కిం" లేదు మాబాల్లెద్దు-కొమ్ము నీకొమ్ములో ధమ్" అని కూర్చొని యున్న రామశాస్త్రిని క్రింద పడవైచి వక్షస్థలముమీద కొమ్మును గ్రుచ్చినటుల హంగామా చేయడం మొదలెట్టెను. సభాసదులు వివాదమంటే ఏమిటో తెలియక పోవుటచే మాపండితుడే గెలిచాడని చప్పట్లు చరిచారు. రాజుగూడ "శెహబాస్" అప్పన్నా!" అని ధైర్యపరిచెను.

తరువాత రాజు సభను నిశ్శబ్దపరిచెను. క్రిందనున్న రామశాస్త్రి "బ్రతికుంటే బలుసాకు తినొచ్చు. నిజంగా వీడు దంచేటట్లు ఉన్నాడు" అని తలంచి మీపండితుడే గెలిచాడు అని అరిచెను. అప్పన్న విజయగర్వంతో లేచి రాజుగారొసంగిన పారితోషికములను గొని రాజువద్ద సెలవు గైకొని సంతోషాశ్చర్యసంభ్రమ మానసుడై త్వరత్వరగా రాజసభనుండి బయటికి వచ్చెను. రామశాస్త్రిని ఆవిధంగా అల్లరి చేశాడే గాని అప్పన్న "ఆ పెద్దబ్రాహ్మణ్ణి కష్ట పెట్టానే" అని విచారంతో, ఇంటికి పోతున్న రామశాస్త్రి వద్దకు పోయెను. "రామశాస్త్రిగారూ! మీరు నన్ను క్షమింపవలయును. నాకు సంస్కృతము రాదు. నేనీవిధముగా చేయక పోయినట్లయిన నా జీవనోపాధి కాస్తా పోయి యుండెడిది. కాన దానిని మనసునందుంచుకొనవద్దని నా ప్రార్థన. మీరు రాజుగారివద్దకు పోకుండ నేనుగా నావద్దకే వచ్చినట్లయిన నేను మిమ్ముల గురించి ప్రభువుకు విన్నవించి ఏదైనా ఇప్పించెడి వాడిని. గడచిన దానికి చింతించినను ఫలము లేదు. కాన దయయుంచి ఈ పారితోషికములను గొనిపోవుడు" అని అప్పన్న తనకు రాజొసంగిన పారితోషికములో సగము రామశాస్త్రికి కానుకగా సమర్పించుకొనెను. ఆ ఆపదను తప్పించుకొని అప్పన్నశాస్త్రి హాయిగా కాలము గడుపుచుండెను. ★

(హైస్కూలు. అది ముందుపుట్టింది కాబట్టి,) పడుచుపెళ్లాం లాగున కలిసే వున్నాయి. అందుకనే "హిందూ కాలేజీ హైస్కూలు" అని అన్యోన్యతను రూపించేదిగా పేరు పెట్టారు.

సెలవ రోజుల్లో కాలేజీగేటు మూసివుంటుంది. అందుకని నేను, నాతరువాత మా మామయ్య ఇనుప గేటు దూకి కాలేజి ఆవరణలో ప్రవేశించాము. పరీక్ష కూడ అలా దాటితేనే కాలేజీలో ప్రవేశించే అర్హత కలుగుతుందిగా మరి! స్కూలుకి వెళ్ళి అక్కడ కొంతసేపు కూర్చుని ఇవ్వాళ రిజల్ట్సు రావని నిర్ధారణ చేసికొని ఇంటికి తిరిగి వచ్చాము.

ఇంటికివచ్చి కాసేపు విశ్రాంతి తీసికొందామని కూర్చుంటే మా నాన్న గారు "వుత్తరం వ్రాయాలి పెన్ను తీసికొని రారా" అన్నారు. అప్పుడు గుర్తొచ్చింది నేను తీసికొని వెళ్లిన పెన్ను సంగతి. అనుమానంతో వెళ్ళి నా జేబులో చూసుకొన్నాను. పెన్ను లేదు! బేజారైపోయాను. బహుశ వస్తుంటే దోవలో పడుంటుందని ఊహించి, మానాన్నగారికి ఆయన జేబులో పార్కరు పెన్ను యిచ్చి, చొక్కా వేసికొని గబగబా పరుగెత్తాను. చప్పున వెత్తే దొరుకుతుందన్న ఆశకొద్దీ దోవ వెంబడితే వెతుక్కుంటూ వెళ్లాను. అందులో కాలేజీ మాయింటికి దగ్గఱ అవటం వల్ల వెతకటం అంత ప్రయాస కాక పోయింది.

నేను నడచిన దోవంతా జాగ్రత్తగా చూసుకుంటూ వెళ్తున్నాను. ఈ "జాగ్రత్త" అనేది ముందే వుంటే ఇంత శ్రమ పడాల్సిన అవసరంవుండేది కాదుగా. కాని, చేతులు కాలిం తర్వాత ఆకులు ముట్టుకుంటే ఏం లాభం! అందులో మధ్యాహ్నం నిద్దర పోవటం అలవాటు మూలాన నాకు నిద్దర కూరుకు వస్తోంది. కాని దానికి కొంచెముసేపు అడ్డు కట్ట వేశాను. మా మామయ్యన్నా వుంటే వెతకటంలో కొంచెము సాయం చేసేవాడు. కాని ఆతొందరలో వాడిని పిలవకుండా వచ్చేశాను. ఒకవేళ పిలిస్తే, మానాన్న గారు "ఎండవేళ మళ్ళీ యిప్పుడెక్కడికిరా" అంటే గుట్టు బయట పడ్డదంటే తర్వాత పడే అతింతలు యిప్పుడే వస్తాయి. ఒకవేళ పెన్ను మళ్లీ దొరికితే! అందువల్ల నేనొక్కణ్ణే బయలు దేరాను. ఎండ ఎక్కువవటం వల్ల కాలేజీ ఆవరణలో మానవ సంచారం అంతగా లేదు. అదీగాక, గేటు వేసి వుండటంచేత ఎవ్వరూ అటునుండి రావటం లేదు.

నే నడుగిడిన స్థలాలు, నే సందర్శించిన క్షేత్రాలు, అన్నీ మళ్లీ ఒక్కసారి రివిజిట్ చేశాను. క్షేత్రాలేవిటంటే, కాలేజీలోవున్న రెండు నేరేడు చెట్లు. మేమిద్దరం చల్లగా వుందని ఎక్కువసేపు అక్కడే కూర్చున్నాము. ఆ! కూర్చున్నామా...అబ్బే...ఎగిరి రాళ్లతో నేరేడుపండ్లు కొట్టుకున్నాము. అదొక్కటేనా ...కాదు...నేరేడు పండ్లు మా మామయ్య కొడ్తుంటే వాడికి దొరకకుండా నేనే తీసికొని పరుగెత్తాను. అప్పుడు వాడు నావెంట పడ్డాడు. నేను వాడ్ని బాడ్మింటన్, వాలీబాల్ మొదలైన కోర్టులన్నీ తిప్పాను. (చివరకు వాడిపండ్లు వాడికిచ్చేశాను లెండి.) బహుశ ఆ పరుగెత్తటంలో నే ఎక్కడో జారిపోయి వుంటుంది. ఒక్క టొక్కటే అన్నిచోట్లు వెతికాను. కాని, ఎక్కడా కనిపించ లేదు. అక్కడెవరో ఇద్దరు, ముగ్గురు బుడ్డాళ్లుంటే వాళ్ళిద్దరినీ తంతానని భయపెట్టాను. వాళ్లు "మాకు తెలవదు బాబో మేమిప్పుడే వచ్చాము" అంటూ గోలపెట్టారు. ఇవన్నీ దొంగఎత్తు లనుకొని "చెప్తారా చెప్పండి. లేకపోతే, మిమ్మల్ని పోలీసుల కప్పగిస్తా" అని భయపెట్టాను. వాళ్లప్పటికీ "మాకు తెలియద"న్నారు. విసుగెత్తి వాళ్లను వదిలేశాను. వదిలిందే తడవుగా జారిపోయిన లాగూలు పైకెగలాక్కుంటూ మళ్లీ వెనక్కి చూడకుండా అదే పరుగు పెట్టారు. తరువాత తాపీగా అన్నీ వెతికాను. ...లాభంలేక పోయింది. ఇక దానికి సీళ్ళొదులుకొని పోయినందుకు సానుభూతి పూర్వకంగా అక్కడ వరండాలో కూర్చొని విచారించటం మొదలెట్టాను.

పెన్ను పోయింది. నాదిపోయినా నాకింత చింతవుండదు. ఆ పెన్ను మానాన్న గారు మద్రాసునుండి తెప్పించుకొన్నారు. అది లేత గులాబీ రంగు పెన్ను. చూడ ముచ్చటగా, చక్కగా మానాన్న గారికి వ్రాయటానికి అదేనచ్చింది. నాకు కూడా అదే చాలా బాగుండటంచేత అరడజను సార్లు

ఎర్ర పెన్ను

మాత్రం నేను స్కూలికి తీసికొని వెళ్లాను. మా క్లాసు పిల్లలందరూ దానిని ఆత్రుతతో చూస్తుంటే నేను గర్వంతో మామూలుకంటె అయిదంగుళాలు ఎక్కువ ఎదిగినట్టుగా వుండేది. దానిని ఎప్పుడూ క్లాసుకి తీసికొని వెళ్దామని ప్రయత్నించే వాణ్ణి. కాని, మా నాన్నగారు దాన్ని వదిలిపెట్టి ఒక్కక్షణం వుండేవారు కాదు. నన్నుతప్ప కడమ వాళ్ళనెవర్నీ ముట్టనిచ్చే వారు కాదు. నన్నైనా ఎక్కువ సార్లు తీసికోనిచ్చేవారు కాదు. దానిమీద ఆయనపేరు చెక్కించుకొని, దానిని మా జాగిలాయి "జయంతి" తో తుల్యంగా చూచేవారు. దానిగొప్పతనం ఇంతకంటె ఎక్కువగా చెప్పలేను. మిగతాదంతా మీరే ఊహించుకోండి! నేను దాన్ని చాల తక్కువసార్లు తీసికొని వెళ్ళినా దిష్టి తగిలి పోయింది.

అందుకనే నేను ఎస్. ఎస్. ఎల్. సి. దాకా మంచి పెన్ను (నాలుగురూపాయల పైది) కొనలేదు. పెన్సిళ్ళే ఎక్కువ వాడే వాణ్ణి. సంవత్సరానికి హాఫుడజను పెన్నులు, వేళ్ళమీద లెక్కదాటి పోయినన్ని (అరిగి పోయినవి గాక) పెన్సిళ్ళు పోయేవి. అందులో నాపెన్నులు గాక ఇతరుల పెన్ను తీసికొని వెళ్లినపుడే అది పోవటం ఒక గొప్ప విశేషం. ఎక్కువగా ఆటల్లో, ఒక్కొక్కప్పుడు పోస్టాఫీసులో ఎవరికోయిచ్చి మరచి పోవటం, ఇలా ఎన్నో పోతుండేవి. అందువల్ల మా నాన్నగారు స్కూలు ఫైనలుకు వచ్చేదాకా మంచిపెన్ను కొనలేదు. నేనూ కొనమని అనలేదు. అలా యింకెంతో కాలం జరగదు లెండి. ఎందుకంటే నేను ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసయితే మా నాన్న గారు పార్కరు (పెద్దసైజు) కొనిపెడ్తానన్నారు. మరి అదికూడా పోదా అంటే, కాలేజీలో చేరిన తర్వాత ఇప్పటి చిన్నతనపు చేష్టలు మాని "పెద్దమనుష్యుల" తరహాగా వర్తించాలిగా మరి. పంట్లాము మడతలు నలగకుండా, క్రాఫింగు చెదరకుండా, ముఖం వాడకుండా, గంతులు వేయకుండా వున్నప్పుడు జేబులోవి పోవడానికి ఆస్కారమెక్కడిది?

మనం ఏదన్నా వస్తువు పోగొట్టుకున్నప్పుడు దాని డబ్బువిలువ నంతగా లెక్కచెయ్యము. ఒక బంధువు పోతే ఆ వియోగంవల్ల ఎలా దుఃఖిస్తామో, మనసులోని భావాలను తెలిసికొని వానిని ఆచరణలో పెట్టే మంచి భార్యలా వుండే పెన్ను పోయినా, కంటికి మరో రెప్పలాంటి కళ్ళజోడు పోయినా, అలాగే విచారిస్తాము. ఇప్పుడు నావిషయం (నేను దానిని కొద్దిసార్లు మాత్రమే వాడినా) అలాగే వుంది. మరి మా నాన్న గారికిది తెలిస్తే ఆయన కింకా మోత "ఇది" గావుంటుందో! ఇప్పుడేమిటి చెయ్యటం? ఇంటికి వెళ్ళిన తర్వాత ఏమిటి చెప్పటం? పోనీ, చెప్పకుండా ఈ రాత్రికి మాత్రం దాచగలం. మరి మర్నాడైనా చెప్పాల్సిందేగా. ఎలా చెప్పటం! చెప్తే, "సిగ్గులేక యింకా చెప్పొస్తున్నావా" అని తిడితే ఎలా పడటం? ఇంతవఱకు నాన్నగారు నాకు బుద్ధి తెలిసిన తర్వాత నన్నెప్పుడూ తిట్టలేదు. కొట్టటం అంతకన్నా లేదు. పోనీ ఇంత వఱకు పోయిన పెన్నులలో ఇదొకటి అని అనుకోందామంటే ఎలా అనుకోవడం. వాటికీ దీనికి సాపత్య మేమిటి! దీని ఖరీదులో అవి ఆరోవంతయినా వుండవు. అందంలో వందో వంతయినా వుండవు. మరేం చెయ్యాలి! చెప్పడమా, చెప్పక పోవడమా! చెప్పేస్తాను. నిజం చెప్తే ఆయన సాధారణంగా ఎవర్నీ ఏమనరు. ఒకవేళ తిడ్తే సహించడం ఎలా... ఆ!...ఒక ఆలోచన తట్టుతోంది. ముందర అమ్మతో చెప్తే, మా నాన్న గారితో చూడని తిట్టవద్దు అని చెప్తుంది. పోనీ తిడితే నేను వినకుండా తిడ్తారు.

అయిదయింది కదా నాన్నగారు క్లబ్బుకి వెళ్లి వుంటారు, అనుకొని ఇంటికి వెళ్ళాను. నాఅదృష్టంకొద్దీ మా నాన్నగారు క్లబ్బుకి వెళ్ళారు. త్వరగా స్నానంచేసి, మా అమ్మని అన్నం వడ్డించమని భోజనం దగ్గఱ కూర్చున్నాను.

"అమ్మా పెన్ను పోయిందే" అని మెల్లిగా అన్నా, కూర మారు వడ్డిస్తున్న మా అమ్మతో.

"నిజంగానా! ఏ పెన్ను" అంది.

"నాన్నగారి ఎఱ్ఱపెన్నే"

"నాన్నగారిదా! ఎలా పోయిందిరా" అంది.

జరిగిందంతా చెప్పాను.

"అంత అజాగ్రత్తగా ఎలా వున్నావురా. మరి మీనాన్నతో ఎలా చెప్తావు" అంది.

"నేను చెప్పనే. నువ్వు చెప్పు, నేను దగ్గఱ లేనప్పుడు" మా అమ్మ నవ్వి వూరుకుంది. ఈసందు చూసుకొని మా చెల్లెలు "వీడెప్పుడూ యింతేనే. ఎప్పుడూ పెన్ను, ఏదో ఒకటి పారేస్తూనే వుంటాడు. మొన్న నిక్షేపంలాంటి ఏభైరూపాయల వుంగరం పారేశాడు. మళ్లీ ఇప్పుడు పాతిక రూపాయల పెన్ను." అంది.

"నువ్వు నోరు ముయ్యవే. నీకెందుకు నాసంగతి" అన్నాను.

"మరి అలా పారేస్తే ఎలాగురా. నువ్విలా పారేస్తూ వుంటే ఎన్నని కొంటారు. ఎంతకాలమని వూరుకుంటారు." అంది కొంచం మందలింపుగా.

"మరి నన్నేం చెయ్యమంటావే నేనేం పారెయ్యాలని పారేశానా. నాకు మటుకు పోయిందని చింత లేదూ" అన్నా కొంచం విచారంతో, ఎప్పుడైనా ఏదైనా పోతే అన్న ధోరణిలోనే. మళ్లీ ఎవ్వరూ మాట్లాడలేదు. నేను భోజనం ముగించుకొని ఆరున్నరకే దోమ తెరలో దూరి ముసుగు పెట్టాను. మానాన్నగారు వేసేచివాట్లు వినకుండా వుండటానికి ఆయన వచ్చేముందే నిద్రపోవటాని కుపక్రమించాను. నిద్రవస్తుంది మళ్లీ మెలకువ వస్తుంది. మళ్లీ కునుకు పట్టుంది. మళ్లీ మెలకువ వస్తుంది. ఎందుకు? మళ్లీ నిద్రపోవడానికే. ఎలాగయితే నేం చివరికి, మానాన్నగారు వచ్చేలోపుగా, మధ్యాహ్నం నిద్రపోక పోవటం వల్ల నిద్రాదేవే గెలిచింది.

ప్రొద్దున్నే మామూలుకంటె ఒకగంట ముందుగా నిద్రలేచాను. మాఅమ్మ "రాత్రి ఏగుణాన వున్నారో గాని ఏం తిట్టలేదు" అంది. నాకు ఆశ్చర్యం వేసింది. పోనీ నామ మాత్రంగానైనా చివాట్లు వేయకూడదా! కాని వేయలేదు.

ఆ మర్నాడు మా రిజల్ట్సు వచ్చాయి. నేను ప్యాసయ్యాను. ఆరోజల్లా మిత్రులకు టీపార్టీ, సినిమాకి వెళ్లటం, ఓడిపోయిన వాళ్లని ఓదార్చటంతోనే సరిపోయింది. ఆరోజు, భోజనాల సమయంలో తప్ప మిగతా సమయమంతా మిత్రులతో గడిపాను. ఆ సందట్లో నాకూ పెన్ను పోయిందన్న చింతే లేక పోయింది. నావుత్సాహం చెడగొట్టటమెందుకులే అనుకొని ఆవిషయం ఎవ్వరూ ప్రస్తావించలేదు. ఆఒక్కరోజే అంత ఉత్సాహం. మర్నాడు నుండి మళ్లీ మామూలే.

నాకు బయట ఎంతసంతోషంగా వుందో మాఇంట్లో కూడ అంత సంతోషంగా వుంది. నేను ప్యాసయినందు కొక్కదానికే కాదు మానాన్నగారికి తహసీల్ దారు నుండి ఎ. ఎఫ్. సి. ఎమ్. (అసిస్టెంట్ ఫస్ట్‌క్లాస్ మాజిస్ట్రేట్)కు ప్రమోషన్ అయింది.

మర్నాడు నేను నాఫ్రెండ్సుకి వుత్తరాలు వ్రాస్తుంటే మానాన్నగారు బజారునుంచి అప్పుడేవచ్చారు "పాపా! ఒకసారి ఇటురా" అని లోపలినుండి పిలుపు వచ్చింది. (మాఇంట్లో వాళ్లందరూ చిన్నప్పట్నుండి నన్ను "పాప" అని పిలుస్తారు.) బహుశ పెన్ను పోయినందుకు ఏమన్నా తిడతారేమో ననుకొని భయపడుతూ వెళ్లాను.

"రా! భయపడతావేం: కోప్పడ్లే పెన్ను పారేసినందుకు" అంది మా అమ్మ.

"ఇదిగో నువ్వు ప్యాసయినందుకు ఈ వుంగరం, కాలేజీలో చేరిన తర్వాత వ్రాసికొనేందుకు ఈపెన్ను" అని నాఉక్కిరి బిక్కిరి మధ్య ఒక ఎఱ్ఱరాయి వుంగరం, పార్కరు పెన్ను నా చేతిలో పెట్టారు మానాన్నగారు. "కాని ఇవి గనక పారేసు కొంటే మళ్లీ ఇంటర్మీడియేటు ప్యాసయ్యేదాకా కొనేది లేదు" అంది వుక్రోషం పట్టలేక మా చెల్లి.

రాత్రి మా అమ్మ భోజనాల దగ్గర చెప్పింది, నాన్నగారు నన్ను కేకవేయ పోవడానికి కారణం.

"నాన్నగారు రోజూ వాడుకునే వస్తువు లేవయినా పోయినప్పుడు ఆయనకేదో మంచి జరుగుతుంది. ఒకసారి మద్రాసు వెళ్తుంటే రైలులో ఎవడో కళ్లజోడు కొట్టేశాడు. అప్పుడాయనకు డిప్యూటీ తహశిల్ దారు నుండి తహశిల్దారుకు ప్రమోషనయ్యింది. మరోసారి మనీపర్సు కొట్టేస్తే ఎక్కడో దూరపు వూరునుండి మనమున్న వూరికి ట్రాన్సఫరు చేశారు. మళ్లీ ఇప్పుడిది." అంది.

(53-వ పేజీచూడండి)



ప్రతిభా వారి "రేచుక్క"లో చిన్నప్పటి యువరాజుగా మాస్టర్ నాగేశ్వర రావు.



విక్రమ్ ప్రొడక్షన్స్‌వారి "మా గోపి"లో రేలంగి సంగీతసాధన చేస్తున్నట్లున్నాడు!

సినిమాలపై కంట్రోలు

సినిమాలపై తీవ్రమయిన నిబంధనలు విధించాలని 18000 మంది ఢిల్లీ స్త్రీలు భారత ప్రధాని శ్రీ నెహ్రూకు పిటిషన్ పెట్టారు. ఈ పిటిషన్ పై వీరందరూ సంతకాలు పెట్టారు. సంతకాలు పెట్టదలచుకుని, వ్రాయడం చేతకానందున మానివేసిన వారి సంఖ్య లెక్కగా మరొక 18000 ఉంటుందని ఆ పిటిషన్‌లో తెలుపబడింది.

ఈనాటి చిత్రాలు బాలబాలికల మానసిక ఆరోగ్యానికి భంగకారులుగా ఉంటున్నాయనీ, వారిని వయస్సుకు తగని శృంగారకావ్యాలలోకి దింపడమే కాక, నేరాలకు కూడా ప్రోత్సహిస్తున్నాయని పిటిషన్‌దారులన్నారు. పెద్ద పెద్ద పట్టణాలలో సినిమా ప్రేక్షకులలో పిల్లలే ప్రధానంగా ఉంటున్నారనీ, స్కూలుకి వెళ్ళవలసిన పిల్లలు ఇంట్లోంచి డబ్బు దొంగిలించి సినిమాలకు వెడుతున్నారనీ కూడా పిటిషన్‌లో ఆరోపించబడింది. సంఘాభ్యుదయానికి తోడ్పడవలసిన సినిమాలు సంఘ విచ్ఛేదానికి దారితీస్తున్నప్పుడు వాటిని నిషేధించాలని, విదేశీ చిత్రాలు, ముఖ్యంగా అమెరికన్ చిత్రాలు నేరాలను ప్రోత్సహిస్తున్నాయనీ, వీటిని అరికట్టవలసిందని వారు కోరారు.

ప్రధాని నెహ్రూ ఈ విషయం ఆలోచిస్తామని వాగ్దానం చేశారని తెలుస్తోంది.

ప్రొడ్యూసరుగా మారిన డిస్ట్రిబ్యూటరు

రాజశ్రీ పిక్చర్స్ డిస్ట్రిబ్యూటింగ్ సంస్థ అధిపతి శ్రీ తారాచంద్ బార్జాత్యా త్వరలో చిత్రనిర్మాణంలోకి దిగుతున్నారు. మొదటి చిత్రాన్ని మద్రాసులో నిర్మిస్తారట. ప్రస్తుతం కథ తయారులో ఉన్నదనీ, బార్జాత్యాగారు డైరెక్టరు కోసం, నటీనటుల కోసం ఆలోచనలు జరుపుతున్నారనీ, నటీనటులను బొంబాయి, మద్రాసు సినిమారంగాలు రెంటినుండీ సెలెక్టు చేస్తారని తెలుస్తోంది. ఇటీవల అధిక విజయం పొందిన "మనోహర" హిందీ వర్షన్ డిస్ట్రిబ్యూషన్ వీరిదే.

"యుద్ధమా శాంతి"

"గాన్ విత్ ది విండ్" కంటె ప్రఖ్యాతమైన చిత్రం తీయడానికి [illegible]

★ "యుద్ధమూ శాంతీ" ★

నిర్మాత డేవిడ్ ఓ. సెల్జ్నిక్ సంకల్పించి, ఇతివృత్తానికి టాల్‌స్టాయ్ వ్రాసిన "వార్ ఎండ్ పీస్" నవలను ఎన్నుకున్నాడు. టాల్‌స్టాయ్ నవల లన్నిటిలోకీ పెద్దదీ, ఉత్తమమైనదీ అయిన ఈ నవలను చిత్రీకరించాలని సెల్జ్నిక్ 20 ఏళ్లనుంచీ ఆలోచిస్తున్నాడట. స్క్రిప్ట్ పేరు ముందు జరగవలసిన పేపరు వర్కు పూర్తి చేశాననీ షూటింగ్ ప్రారంభించడానికి మరో ఏడాది పడుతుందనీ ఆయన అన్నాడు. నటీనటులను ఇంకా నిర్ణయించలేదట.

"వార్ ఎండ్ పీస్" ప్రపంచంలోని గొప్ప నవలల్లో ఒకటి. 1812 నాటి నెపోలియన్ దండయాత్రలను, ఆనాడు యూరప్ అంతటా, ముఖ్యంగా రష్యాలో జరుగుతున్న చారిత్రిక పరిణామాలను టాల్‌స్టాయ్ కళ్లకు కట్టినట్టు ఆ నవలలో వర్ణించాడు. చరిత్రలోకి నవలను, నవలలోకి చరిత్రను ఇమిడ్చి, చరిత్ర అంటే ప్రజల జీవితమేననీ, ఆ ప్రజల జీవితాన్ని ఉన్నదున్నట్లుగా చిత్రించేదే నవల అనీ టాల్‌స్టాయ్ నిరూపించాడు.

హాలీవుడ్ చేతుల్లో పడికూడా ఈ నవల నుండి మంచి చిత్రం రాగలిగితే సంతోషించవలసిన విషయమే.

దక్షిణ భారతస్టూడియో అధిపతుల సంఘం

పై సంఘం జూన్ 27 న జెమినీ స్టూడియోలో సమావేశమై 1954 సం॥ పు అధ్యక్షుడుగా ఎస్. ఎస్. వాసన్ గార్ని, ఉపాధ్యక్షుడుగా హెచ్. ఎమ్. రెడ్డిగార్ని ఎన్నుకున్నది. ఏ. వి. మెయప్పన్ (ఏ. వి. ఎమ్.) బి. నాగిరెడ్డి (వాహినీ) ఎమ్. సోమసుందరం, (జెప్‌ట్యూనీ) శ్రీరాములు నాయుడు (పక్షిరాజా) వి. ఎల్. నరసూ (నరసూ) గార్లు కార్యవర్గ సభ్యులు.

సినిమా గోష్ఠి

సంగీత నాటక అకాడమీవారు వచ్చే ఫిబ్రవరిలో న్యూఢిల్లీలో సినిమాగోష్ఠి ఒకటి ఏర్పాటు చేయనున్నారు. సినిమాల భవిష్యత్తు అనే విషయంమీద బొంబాయిలోని ప్రముఖ సినిమా వ్యక్తులు చర్చలు జరుపుతారు. చిత్రాలకు సంబంధించిన కళా, సాంస్కృతిక, సాంకేతిక సమస్యలపై జరుగనున్న ఈ గోష్ఠిలో శాంతారాం, బిమల్‌రాయ్, కిశోర్ సాహూ, రాజ్ కపూర్, దుర్గాఖోటే, నర్గీస్, డేవిడ్, దిలీప్‌కుమార్, బల్రాజ్ సానీ, అనిల్ బిశ్వాస్, అబ్బాస్, దివాన్ శరార్ మున్నగువారు పాల్గొంటారట.

ఈ గోష్ఠి మాజీ సినిమాతార దేవికారాణి, పృథ్వీ రాజ్ కపూర్ గార్ల ఆధ్వర్యాన జరుగుతుంది. బి. ఎన్. సర్కార్ అధ్యక్షత వహిస్తారు.

కమలా కల్యాణం

ప్రముఖ నర్తకి కుమారి కమలకు జూన్ 25 వ తేదీ ఉదయం వివాహం జరిగింది. వరుడు ఆర్. కె. లక్ష్మణ్. ఈయన చిత్రకారుడు. ఈయన సినిమా తారలపై వేసే కార్టూన్లు, రాజకీయ వ్యక్తులపై వేసే కార్టూన్లు ఫిల్మ్‌ఫేర్, ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా పత్రికల పాఠకులకు పరిచితాలే. వివాహానికి పురప్రముఖులు, సినిమాప్రముఖులు అసంఖ్యాకంగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సాయంత్రం పెద్ద విందు జరిగింది. డి. కె. పట్టమ్మాళ్ పాటకచ్చేరీ, వధువు సోదరియైన బేబీరాధ నృత్యంకూడా ఈ సందర్భంలో జరిగాయి. ★

"చదువుకోవడంవల్ల భారతీయ యువతులు పాడైపోరు. బాగుపడతారు కూడాను. చదువువల్ల భారతీయ యువతుల అలవాట్లు, సంస్కృతి మారవు. పైగా వారు మంచి భార్యలుగా, తల్లులుగా, కుమార్తెలుగా తయారవుతారు. ఈనాటి భారతీయ యువకుడు విద్యలేని బాలికను పెళ్లి చేసుకున్నప్పటికంటే విద్యావతియైన బాలికను పెళ్లి చేసుకుంటేనే సుఖపడతాడు. భార్యాభర్తలిద్దరూ చదువుకున్నవారైతే వారి ఆశయాలు ఒకటిగా ఉంటాయి. చదువులేని భార్య భర్తకు అవరోధంగా ఉంటుంది,"

అనే "మహత్తర" సందేశాన్ని నిరూపించడానికిగాను సిల్వర్ ఫిలిమ్స్ అనే సంస్థవారు "ధూన్" చిత్రం తీశారు. ఈ సందేశంలోని సత్యాసత్యాల మాట అలా ఉంచి, చిత్రం నిర్మించినవారికి తామివ్వబోయే సందేశంమీద కంటే బాక్సాఫీస్ మీదనే భక్తి ఎక్కువ ఉన్నట్టు మొదటి సీక్వెన్సులోనే తెలిసిపోతుంది. "ఉత్తమా ఇల్లాలుగా" తయారుకావలసిన భారతీయ యువతి, చదువువల్ల ఆమె అలవాట్లు, సంస్కృతి ఏమీ మారవని నిర్మాతలచే గ్యారంటీ ఇవ్వబడిన ఆధునికయువతి పక్కా పాశ్చాత్యవేషంలో ముస్తాబై తెరమీద ప్రత్యక్షమవుతుంది. "బోయ్‌ఫ్రెండ్"తో కలిసి, కాలిఫోర్నియా సముద్రతీరాలను జ్ఞాపకంచేసే బొంబాయి బీచిలో విహారాలు చేస్తుంది. ఆమె జుట్టు, కట్టు, బొట్టు ఎక్కడా భారతీయ సంస్కృతి పొలిమేరల్లోకి రావు. పెళ్ళికాకముందే బోయ్

ఫ్రెండ్ తో కలిసివీ కొంత విహారాలు చేస్తుంది. కనుక నిర్మాతల సందేశం మొదట్లోనే జయప్రదంగా ఖూనీ చేయబడుతుంది.

ఇక దాన్ని బ్రతికించుకు రావడానికి దర్శకుడు చేసే ప్రయత్నాలే కథాశరీరంగా ఏర్పడి రెండు గంటలసేపు ప్రేక్షకులకు "వినోదం" కల్పిస్తాయి. అంతవరకూ ఆంగ్లో ఇండియన్ నాగరికతను ప్రదర్శించిన భారతీయ యువతి కథానాయకుడితో పెళ్లి కాగానే ఎక్కడలేని సిగ్గు నభినయిస్తూ, ఉన్నట్లుండి "ఉత్తమా ఇల్లాలు"గా మారిపోతుంది.

నాయిక పేరు కామిని (నర్గిస్.) నాయకుని పేరు రాజ్ (అంటే, రాజ్ కపూర్ అని వేరే చెప్పనవసరం లేదు!) వీరిద్దరూ అదివరకే ప్రేయసీప్రియులు. తల్లిదండ్రులు వీరికి పెళ్ళి చేస్తారు. రాజ్ మిత్రు డొకడు చదువుకున్న యువతితో సంసారం సుఖంగా నడవడం కష్టమని రాజ్ తో వాదిస్తాడు. రాజ్ అది అబద్ధమంటాడు. తన మాట రుజువు చేయడంకోసం గాను, రాజ్ పెళ్లయిన వెంటనే పిచ్చివాడుగా నటించడం మొదలెడతాడు. రాజ్ తండ్రి పిచ్చివాణ్ణి ఇంట్లో ఉంచడం ఇష్టంలేక అతణ్ణి పిచ్చాసుపత్రికి పంపించేస్తాడు. అతడు పిచ్చాసుపత్రిలో ఉన్న కాలంలో రాజ్ తండ్రి తప్ప మిగతా వారంతా కామినిని నిరాదరణతో చూస్తూ, చివరికి ఆమె శీలం మంచిది కాదని ఇంట్లోనుంచి వెళ్లగొడతారు. ఆమె అసహాయస్థితిని ఆసరా చేసుకుని మొదట రాజ్ తో వాదించిన మిత్రుడు ఆమెను చెరచబోయి పరాభూతుడవుతాడు. తన భార్య సత్ప్రవర్తన తెలిసి రాజ్ పిచ్చాసుపత్రినుండి తిరిగివచ్చి ఆమెను స్వీకరిస్తాడు. రాజ్ ఇంట్లోవాళ్లు కూడా కామినిని బాధించినందుకు పశ్చాత్తాపపడతారు.

పిచ్చాసుపత్రి దృశ్యాలు విస్తారంగా చూపబడ్డాయి. ఇవన్నీ ప్రేక్షకులకు వినోదదాయకాలుగా ఉంటాయని నిర్మాతల భావన. కపట ఉన్మాదుడుగా నటించిన రాజ్ కపూర్ తనకు అర్హమైనపాత్రనే ధరించాడు.

సినిమాల్లోకి కొత్తరకం ప్రేమను దిగుమతి చేసిన పేరు రాజ్ కపూర్ చాలకాలం క్రితమే సంపాదించుకున్నాడు. ఈ పేరు పోగొట్టుకోకుండా ఉండేందుకు రాజ్ కపూర్ యథాప్రకారంగా నర్గీస్ జాటు పట్టుకు లాగడం వగైరా "ప్రేమ" చేష్టలు అభినయం చేశాడు.

నాగయ్యగారి "రామదాసు"

చిత్తూరు వి. నాగయ్యగారు భద్రాచల రామదాసు జీవిత కథను చలనచిత్రంగా నిర్మించబోతున్నారని తెలుస్తోంది. భక్తుల పాత్రలు నటించడంలో సిద్ధహస్తులైన నాగయ్యగారు రామదాసుగా నటిస్తారు. ఆయనే డైరక్టు చేస్తారు. తతిమా పాత్రధారులవిషయం ఇంకా తేలలేదు. సముద్రాలవారు రచన చేస్తారని తెలుస్తోంది.

రామదాసుకథ 1933 లో రెండు పేర్వేరు చిత్రాలుగా తెలుగు తెరమీదికి ఎక్కినది. ఒకటి ఇంపీరియల్ వారిది, మరొకటి ఈస్టిండియా వారిది. నాగయ్యగారి చిత్రం మూడవదవుతుంది.

* * *

అమ్మ కొడితే నాన్న వద్దకూ, నాన్న కొడితే అమ్మవద్దకూ పిల్లవాడు తిరిగినట్టు, మన తెలుగు నిర్మాతలు సాంఘికాలలో అపజయం పొందితే సాంఘికేతర చిత్రాలకూ, సాంఘికేతర చిత్రాలు అపజయం పొందితే సాంఘికాలకూ మొగ్గుతున్నారు. గడచిన రెండేళ్లలో కంటె ఎక్కువ సాంఘికేతర చిత్రాలు ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి. వీటిలో కొన్ని ఇదివరలో తీయబడినవే కూడాను.

భరణీవారి "విప్రనారాయణ," రాజరాజేశ్వరీవారి "సక్కుబాయి," నాగయ్యగారు తీయబోయే "రామదాసు" ప్రతిభావారి "శచుక్క" సాహిణీవారి "సందేశం" అంజలీవారి "అనార్కలీ," ఇవి తయారుకానున్న సాంఘికేతర చిత్రాల్లో కొన్ని మాత్రమే. ★

గ్రంథస్వీకారము

అభాగ్యోదయం:—రచన: శ్రీ శారద & కోకిలకుమార్. వెల 0-8-0; ప్రతులకు - జి. వి. ఎస్. కళామందిర్, బరుకు బజారు, తెనాలి.

ఈ చిన్న పుస్తకంలో రెండు నాటికలున్నాయి. అభాగ్యుడు వ్రాసినవారు "శారద." (అవును, మీ ఊహ నిజమే. "మంచీ-చెడు" వ్రాస్తున్న "శారదే.") ఇందులో ఇతివృత్తం బాగా బీదస్థితిలో ఉన్న సంసారానికి సంబంధించినది. చావుకీ బతుక్కీ తేడాలేకుండా చేస్తున్న నేటి దారిద్ర్యసమస్య చుట్టూరా అనేకులు రచయితలు కథలూ, కావ్యాలూ, నాటికలు అల్లుతున్నారు. వాటిలో ఈ నాటిక ఒకటి.

రెండో నాటిక "సుందరి." దీని రచయిత కె. కోకిలకుమార్. ముగ్గురు స్నేహితులు ఒక అమ్మాయిని, ఆ అమ్మాయికి పెళ్లయిందని తెలియక "లౌ" చేస్తారు. ఆ అమ్మాయి భర్త కనబడగానే పిక్కబలం చూపిస్తారు.

ఈ నాటికలలో పాత్రల మనస్తత్వంకంటె, వాటిని సృష్టించిన రచయిత మనస్తత్వం ఎక్కువ బయటపడుతున్నది.

విశ్వశాంతి:—రచయిత శ్రీ పురాణ కండు; వెల 0-8-0; ప్రతులకు - తరుణసాహితి, ఆలమూరు, తూ. గో. జిల్లా.

శివునికీ, దక్షప్రజాపతికీ వైరం, దక్షాధ్వరవిధ్వంసం, పార్వతీ పరమేశ్వరుల వివాహం, కుమారసంభవం మొదలైనపురాణ కథలు కొన్ని ప్రకరణాలలో సంగ్రహంగా రచింపబడినవి. రచనశైలి బాగున్నది.

రాధ:—ఖండకావ్యము; కవి పోడూరి భోగరాజు; వెల 1-8-0; ప్రతులకు—వి. ఆర్. కె. పబ్లికేషన్సు, ఏలూరు.

ఉద్ధవుని ఆహ్వానం అంగీకరించి, సాయంత్రానికి తిరిగివస్తానని రాధకు మాటఇచ్చి, కృష్ణుడు వెళ్ళిపోతాడు. తనను కేవలం ప్రియుడుగా భావిస్తున్న రాధకు విరహం ద్వారా భక్తిభావం కలిగించే ఉద్దేశ్యంతో కృష్ణుడు కొన్ని నెలలపాటు రాధకు దూరంగా ఉంటాడు. రాధ విరహంలో కుమిలిపోతూ, చివరకు ధ్యానమార్గంద్వారా కృష్ణుణ్ణి తిరిగి సందర్శించగలుగుతుంది. ఈ ఇతివృత్తాన్ని అడ్డం పెట్టుకొని, కవి రాధా విరహవేదనను వర్ణించారు. శైలి సరళమై, హృద్యమై ఉన్నది.

12 టిస్యూ ఔషధములు:—డా|| ష్యూస్లర్ మహాశయునిచే కనిపెట్టబడిన టిస్యూ ఔషధపద్ధతిపై డా|| బోరిక్, డా|| డివే రచించిన పుస్తకమునకు తెలుగు అనువాదం; అనువాదకర్త వేమవరపు వెంకటరమణశర్మ; వెల 5-0-0; దొరకుచోటు: కొత్తపేట, తూర్పుగోదావరి జిల్లా. ★

ఎర్రపెన్ను

(49-వ పేజీ తరువాయి)

నాకు చాలా ఆశ్చర్యం వేసింది.

"ఒరే అన్నాయ్! మళ్లీ ఇది కూడ అలాగే పారెయ్యారా, మళ్లీ ఏదన్నా ప్రమాదమనువస్తుందేమో" అంది నవ్వుతూ మాచెల్లి.

"అదేలాగ అవి వాడివిగా. అవి గనక పోగొట్టుకొంటే గిట్టినా యింక కొని పెట్టేది లేదు" అంది అమ్మ. ★



'పరిశోధన'లో రమణారెడ్డి తల గట్టిదో కాదో పరీక్షిస్తున్న నాగేశ్వరరావు.

భర్త: (భోజనం చేస్తూ) ఈ కూర ఏమీ బాగాలేదు నాకేం నచ్చలేదు.

భార్య: అలా అయితే రేపట్నుంచి మీరే చేసుకోండి! మీరేమీ వంటకత్తెను పెండ్లి చేసుకరాలేదు!!

భార్య: (రాత్రి) కొంచెం లేవండి! ఏమో దొంగలొచ్చి పడినట్టుంది.

భర్త: నువ్వే లేచి చూడు. నేనేమీ పోలీసువాణ్ణి పెండ్లి చేసుకరాలేదు!

* * *

హోటల్ యజమాని: ఏమయ్యా! నీ జీతానికంటే (సర్వర్‌తో) ఎక్కువగానే గ్లాసులూ ప్లేట్లూ పగలగొట్టేశావు! దీనికి ఏమి చేయమంటావు?

సర్వర్: స్వామీ నాకేం తెలియటం లేదు! కావలిస్తే కొంచెం జీతమే హెచ్చించండి.

— కె. బి. కృష్ణవేణి - సైదాపురం.

ఆసియా మహాయుగం (3-వ పేజీ తరువాయి)

జనస్థానముల వల్ల యూరప్ రెండో ప్రపంచ యుద్ధంలో నలిగిపోయింది. పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థలోని బలహీనతలన్నీ బైటికి అమెరికాలో కూడా ప్రతిబింబించ సాగాయి. ప్రపంచ రాజకీయ ప్రాబల్యానికి అమెరికా వారసురాలయింది.

పరమాణుయుగంలో మనుష్యుల మధ్య పోటీలు గాని మహా కొరతలు గాని పనుల జననం అతిగా విమర్శించరాదు. వ్యక్తులమధ్య, దేశాలమధ్య పరా కొరత కాని వాటి కొరకు ఆర్థికవ్యవస్థలు అనుగుణంగా సమన్వయించబడాలి. ఎన్ని కలతలు వచ్చినా ఎంతటి వైమనస్యాలు చెలరేగినా సామరస్యము ద్వారా పరిష్కారమార్గం అసాధ్యం కాదు. ఎంతపెద్ద సమస్యకైనా పరిష్కారం ఉండకపోదు. యుద్ధం, జాతి వినాశం తప్ప మార్గాంతరం లేని సమస్యలంటూ ఉండవు. ఈ విశ్వాసం పాశ్చాత్య రాజనీతిజ్ఞులకు లోపించినదంటే కారణం ఆ సంస్కృతిలోని దోషమేనని చెప్పాలి. ఈ విశ్వాసబలమే నెహ్రూగారి రాజకీయ విధానానికి ప్రపంచ రాజకీయాలలో గౌరవాదరాలను ఆర్జించిపెట్టినది. నెహ్రూ—చౌ ఎన్ లే ప్రకటనలోని సారాంశం ఈ గాఢవిశ్వాసమే. మానవజాతి భవిష్యత్తుపట్ల ఇట్టి ప్రగాఢ విశ్వాసానికి ప్రాతిపదిక ప్రాచ్యసంస్కృతిలోనే ఉంది.

ఆసియాలోనే కాక ప్రపంచంలో ఎక్కడైనాసరే, ఏ రెండు రాజ్యాల మధ్యనైనా ప్రవర్తిలవలసిన విధానాన్ని భారత చీనా ప్రధానమంత్రులు నిర్దేశించారు. 1. పరస్పరం దేశైక్యతను పరిపాలనాధికారాన్ని పాటించాలి. 2. మరొక్రమణోద్దేశం ఉండకూడదు. 3. ఒకరి అంతరంగిక వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకోరాదు. 4. ఉభయరాజ్యాలూ సమాన ప్రతిపత్తితో ఉభయులకూ ప్రయోజనకరమైన సహకారం ధర్మం పెంపొందాలి. 5. శాంతితో పరస్పరసద్భావంతో ఉభయదేశాలు సహజీవనవ్యవహారాలను నిర్వహించుకోవాలి.

ఈ అయిదంశాల ప్రాతిపదికపైనే టిబెట్ గురించి భారత చీనా దేశాలు ఒడంబడిక చేసుకున్నాయి. ఇదే ప్రాతిపదికపైన ఆసియా దేశాలమధ్య శాంతి నెలకొల్పబడాలని నెహ్రూ - చౌ ఎన్ లే తమ అభిప్రాయం ప్రకటించారు. ఈ సూత్రాల ఆధారంతోనే ఇండో చీనా వివాదాన్ని

ఒకరు: మన కోటీశ్వర్రావు చీరెల వ్యాపారం దివాలా తీసింది- తెలుసా?

మరొకరు: నేను అప్పుడే అనుకున్నాను, "నల్గురు కూతుళ్లూ, ఐదుగురు కోడళ్లూ వుండగా ఇతడు చీరెల వ్యాపారంలోకి దిగుతున్నాడేవిట్రా" అని.

—నాకోటి పాండురంగారావు-
మద్రాసు.

పరిష్కరించి రెండుపక్షాలుగా చీలిన ఆదేశాన్ని తిరిగి ఏకం చేయవచ్చునని తమ విశ్వాసం ప్రకటించారు.

పాశ్చాత్యదేశాలు, ముఖ్యంగా ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికాలు ఈ అయిదంశాలను పాటించ గలిగితే ఆసియాలోనే కాదు ప్రపంచమంతటా యుద్ధభీతి తొలగి శాంతి నెలకొనడం తథ్యం. అయితే ఈసూత్రాలను పాటించాలంటే ఆ పాశ్చాత్య దేశాలు తమ రాజనీతినే మార్చుకోవలసి ఉంటుంది. ఇందుకు మిగిలిన దేశాలమాట ఎలా ఉన్నా అమెరికా సిద్ధంగా లేదు. ఆగ్నేయాసియాలో సింగ్మన్‌రీ, చియాంగ్ వంటి వారిని అడ్డుపెట్టుకొని కూటతంత్రాంగం నెరపుతున్నది. భారతదేశం, ఇండొనీషియా, బర్మా మొదలైన దేశాల పరిపాలకులతో నిమిత్తంలేకుండా ఆసియావాసులను ఉద్ధరించడానికిగాను ఒక "రక్షణ" వ్యవస్థను స్థాపించడానికి తలపెట్టింది.

ఆసియా దేశాలను తమ గుప్పిట పెట్టుకుని వారి అంతఃకలహాలే తమ బలంగా పరిపాలించిన పాశ్చాత్య దేశాలు ఇప్పుడు కొత్త రాజనీతిని ఎదుర్కొంటున్నాయి. అగ్రరాజ్యాలు అల్పరాజ్యాలు అనే వ్యత్యాసాలు, ప్రపంచ భవిష్యత్తునంతటినీ అగ్రరాజ్యాలు తీర్చిదిద్దేపద్ధతులు క్రమక్రమంగా సమసిపోక తప్పదు. చీనాతో యుద్ధాన్ని రెచ్చగొట్టి తిరిగి ఆసియా అంతటా పాశ్చాత్యుల ఆర్థిక నియంతృత్వాన్ని నెలకొల్పడంకోసం, పాశ్చాత్య రాజనీతిజ్ఞతను తుణ్ణంగా అనుసరిస్తున్న అమెరికాయత్నాలను ఆసియా దేశాలే భగ్నపరచగలవు. యుద్ధాలు చెలరేగకుండా ఆసియాలో శాంతిని కాపాడవలసిన భారం ఇప్పుడు ఆసియా రాజ్యాలపైనే ఉంది. ఈ శాంతికి ఢిల్లీ సమావేశం పునాది. ★

న్యూస్ రీల్

(4-వ పేజీ తరువాయి)

టన్‌లో చర్చిల్, ఐసెన్‌హోవర్ ప్రకటించారు.

—చీనాప్రధానిచౌ రంగూన్ చేరారు. వెంటనే అక్కడ బర్మాప్రధానితో సంప్రదింపు లారంభమైనాయి.

—గ్వాటిమాలా ప్రధాని ఆర్బెంజ్ రాజీనామానిచ్చి, ప్రభుత్వాధికారాన్ని సైనికాధికారి కల్నల్ డయజ్‌కు ఒప్పగించాడు.

—ఆంధ్రహైకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో (కె. సుబ్బారావు, పి. చంద్రారెడ్డి, కె. ఉమామహేశంగార్లతో) ప్రారంభమౌతుందని ఢిల్లీలో అధికారరీత్యా ప్రకటించబడింది. హైకోర్టు గుంటూరులో నెలకొల్పబడుతుందని ఆంధ్ర గవర్నర్ ఉత్తరువుద్వారా ప్రకటించారు.

తిరుపతి విశ్వవిద్యాలయాన్ని జూలైలో స్థాపించడానికి అవసరమైనచర్యలు తీసుకోవలసిందని ఆంధ్రప్రభుత్వం కె. రంగధామరావుగారికి ఉత్తరువిచ్చింది.

మంగళవారం, జూన్ 29:

—ప్రపంచ శాంతికోసం ఐక్యరాజ్యసమితి సూత్రాల ననుసరించి సమష్టిగా కృషిచెయ్యడానికి అంగీకారం కుదిరినట్లు వాషింగ్‌టన్‌లో చర్చిల్, ఐసెన్‌హోవర్ సంయుక్త ప్రకటనచేశారు.

—రష్యాతో రాయబారాల అవసరం ఉన్నదని ఇంకా భావిస్తున్నట్లు చర్చిల్ వాషింగ్‌టన్ పత్రికా సమావేశంలో చెప్పారు.

—వాషింగ్‌టన్ సమాలోచనల అనంతరం చర్చిల్, ఈడెన్ కెనడా వెళ్ళారు.

—బర్మా, చీనాదేశాలు ప్రధానమైన అయిదు సూత్రాల ఆధారంపై మైత్రీభావంతో వ్యవహారాలు నెరపుకోగలవని ఉభయదేశాల ప్రధానులు రంగూన్ చర్చల అనంతరం సంయుక్త ప్రకటన చేశారు.

—ఇండోచీనాలో ఫ్రెంచి, వియత్మిన్ సైనికాధికారుల మధ్య ప్రారంభం కావలసిన సమాలోచనలు వాయిదాపడ్డాయి. ఫ్రెంచి ప్రతినిధివర్గంగురించి వియత్మిన్ ప్రతినిధులు ఆక్షేపణ తెలిపారు.

—గ్వాటిమాలాలో కొత్త సైనికాధికార కూటమి రాజ్యాధికారాన్ని వహించి కల్నల్ డయజ్‌ను అరెస్టు చేసినట్లు వాషింటగ్ వార్త.

—ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తులు ముగ్గురూ గుంటూరు చేరారు.

—ఆంధ్ర హైకోర్టు స్థాపన సందర్భంలో ఆంధ్రదేశంలోని కోర్టులన్నిటికీ జూలై 5వ తేదీని సెలవు ఇస్తూ ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

—ఆంధ్ర, మైసూరు, కేంద్రప్రభుత్వ ప్రతినిధులు నందాగారి అధ్యక్షతకింద బెంగుళూరులో సమావేశమై తుంగభద్ర బోర్డును పునర్నిర్మించడానికి నిర్ణయించారు.

—విజయవాడ మొదలైన పట్టణాలలో నీటి సప్లై, ఆరోగ్యాభివృద్ధిప్రణాళికలకు గాను రు. 8 కోట్లు సహాయం ఇవ్వవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ★



గౌతలోకాంతి రత్నహారం పోయింద
కనుకవలసిందని మంత్రి ఆజ్ఞాపిస్తున్నాడు.
“క్షేమక్షు”లో జోగారావు,
రామారావు, సదాశివరావు.



☆

“సంఘం”లో వైజయంతిమాల.

☆

Edited, Printed & Published by
S. Sambhu Prasad at the
Andhra Patrika Press,
9, Thambu Chetty St, Madras.



పంచతంత్రం:
లబ్ధనాశము
చిత్రరచన, నిర్వహణ: నరసింహశాస్త్రి
"భలేవాడివే నయ్యావ్! - నేనెక్కడికెడతాను? - నాపుట్టను ఈపాటికి - శత్రురాజు కొల్లగొట్టి - పారిపోయి వుంటాడు - ఇక నుంచీ ఈ చోటే - నా శాశ్వత స్థావరము - నీ మాటలు నమ్మికదా - నేనిక్కడికొచ్చింది? - కనుక నీవే తప్పులు పడి - రోజు కొక కప్ప చొప్పున - కప్పంగా పట్టి తెమ్ము!"
గంగదత్తుడు తనలో: "పెద్ద తిప్పలే వచ్చిపడిందే; దీన్నిప్పుడు నే కాదంటే కనికరించిన మండూకాన్నైనా కరుణలేక చంపేస్తుందే!"
చివరికి మార్గం లేక కప్ప ఆ పాము పెట్టినా షరతు కొప్పుకొని - కప్ప చూపినవే కాకుండా మరి ఎన్నో కప్పల దొంగతనంగా పాము చంపి తినివేసింది!
దొంగతనంగా కప్పల తింటూ - పాము ఒక రోజున గంగదత్తు కుమారుని కూడా తెలియకుండ చంపేసింది!
ఈ దృశ్యం కంటబడిన - గంగదత్తుడేడ్వాడు - ఆతని భార్య మాత్రం తన - దుఃఖం దిగమింగుకుని - ఎప్పటికైనా మనమూ - తప్పించుకు పోక పోతే - పోని తప్పదని చెప్పెను. - ఇనా తను పారిపోవు యత్నాన్నే యోచించక - గంగదత్తు దూరకొనెను
కొద్ది రోజులయే సరికి - గంగదత్తు డొకడు తప్ప - మిగిలిన కప్పలు అన్నీ - పాము నోటి కెరవైనవి.
"ఏమయ్యా! ఏమిటీ ఇది? - నూతిలోని కప్పలన్నీ - హారతి కర్పూరంలా - హరియించి పోయాయే! - విపరీతంగా నాకూ - ఆకలేమో వేస్తోంది - నన్నిచటికి రమ్మన్నది - నువ్వే నన్నది మరవకు!"
"ఎందర పడకొనెను. ఇవి పోయాయి ఇక్కడివి. పక్క బావిలోన వున్న కప్పల పిల్చుకు వస్తా!"
"అల్లాగే చెయ్యవయ్యా! నిన్నే తిందామంటే... పాపమ్మని తోస్తోందే!! పొరుగునున్న కప్పల్ని చప్పున ఇటు పిల్చుకురా!"
బ్రతుకు జీవుడా అనుకొని బయటపడెను కప్పరాజు.
గంగదత్తు డొస్తాడని - కనిపెట్టుకు నున్న పాము - ఎదురు చూసి విసిగిపోయి - ఒక బల్లిని కేకేసి - 'గంగదత్తు డెక్కడున్నా - వెంటనే రమ్మన్నా'నని - చెప్పమని పంపింది.
బల్లి వెళ్ళి వెదికి వెదికి - తిరిగివచ్చి చెప్పెను: - "సర్పరాజా! ఇక మీదట - ఈ బావికి కప్పగాడు - ఛస్తే రానన్నాడు"
"నేనూ ఆ కప్పవలెనే - మృత్యుముఖము నుండి ఎట్లో - తప్పించుకొని బయటపడితి. - ఈ జన్మలో మీ యింటికి - ఛస్తే ఇక మీదరాను"
"రాకపోతే నిరాహార దీక్ష పట్టి చస్తాను!"
"నువ్వు చస్తే నాకేమి? వెనుకటి కొక గాడిదవలె తెలిసి తెలిసి ప్రాణానికి ముప్పు తెచ్చుకొంటానా?"
"ఎవరా గాడిద? ఏమా కథ?"